తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

# జనంసాక్షి

www.janamsakshi.org

సోమవారం 21.07.2025 | సంపుటి :12 సంచిక : 02 | పేజీలు :12 వెల : రూ. 4/-

RNI NO.TELTEL / 2013 /50370

తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్



ప్రకటనల కోసం సంప్రదించండి 98483 28698

సామాన్యుని స్వరం
JANAMSAKSHI TV




మాట నిలబెట్టుకున్న సీఎం రేవంత్

# స్వయంకృషికి రూ.కోటి నజరానా..

ఆస్కార్‌కు సర్కార్ సంస్కార్..

ఇచ్చిన హామీ మేరకు గాయకుడు రాహుల్ సిప్లిగంజ్‌కు ప్రభుత్వం రూ.కోటి నజరానా

**హైదరాబాద్(జనంసాక్షి):** గాయకుడు రాహుల్ సిప్లిగంజ్‌కు తెలంగాణ ప్రభుత్వం రూ.కోటి నజరానా ప్రకటించింది. ఎన్నికల ముందు రా హుల్ సిప్లిగంజ్‌కు రూ.10లక్షల ఆర్థిక సాయం ప్రకటించిన రేవం త్‌రెడ్డి...కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రూ.కోటి ప్రోత్సాహకం అందిస్తామని చె ప్పారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు పాతబస్తీ బో నాల సంద ర్భంగా తాజాగా.. రూ.కోటి నజరానా

మిగతా 2లో..

### వరంగల్‌కు క్రికెట్ స్టేడియం మంజూరు చేయండి

సీఎం రేవంత్‌రెడ్డికి ఎమ్మెల్యేల వినతి

2లో





జైపూర్‌లో నిర్వహించిన జర్నలిజం టాక్ షోలో మాట్లాడుతున్న కేటీఆర్

డీలిమిటేషన్‌లో దక్షిణాదికి

# అన్యాయం జరగొద్దు

మోదీ బిగ్‌బాస్‌లా కాదు.. బిగ్ బ్రదర్‌లా ఉండాలి

- చిన్న ,దక్షిణాది రాష్ట్రాలపై ఆధిపత్యం చెలాయించకూడదు
- సమాఖ్య స్ఫూర్తికి ప్రధాని గండికొట్టారు
- బీజేపీ ఏదైనా లాభం ఉంటేనే పనిచేస్తుంది
- దక్షిణాదిపై హిందీని బలవంతంగా ఎందుకు రుద్దుతున్నారు?
- వలస కార్మికులను కేసీఆర్ సొంత బిడ్డల్లా చూసుకున్నారు
- జైపూర్‌లో నిర్వహించిన జర్నలిజం టాక్ షోలో కేటీఆర్

**జైపూర్(జనంసాక్షి):** నియోజకవర్గాల పునర్విభజనలో దక్షిణాదికి నష్టం జరగొద్దని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నా రు. జైపూర్‌లో నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడా రు.జనాభా నియంత్రణను అద్భుతంగా పాటించిన దక్షిణాదికి నష్టం జరగ కూడదన్నారు. " బిహార్‌లో ఓటర్ల జాబితా సవరణపై విమర్శలు వస్తున్నా యి. రాజకీయలబ్ధి కోసం విద్వేషాలు సృష్టించడం చాలా సులభం. ప్రజలు రోడ్ల మీద ధర్నాలు చేయనంత మాత్రాన అంతా బాగుందని అనుకోవద్దు. ప్రజలు రాజకీయ పార్టీలు, వ్యవస్థ మీద చాలా అసంతృప్తిగా ఉన్నారు" అని చెప్పారు. హిందీ భాష గురించి మాట్లాడుతూ.. భాష అనేది మాట్లా డానికే కాదని, సంస్కృతికి ఒక గుర్తింపు లాంటిదన్నారు. భారత్‌లో 22 అధికార భాషలు, 300 అనాధికార భాషలు


మిగతా 2లో..

పోరుకు విపక్షాలు రెడీ..

పహల్గాం దాడి, ఆపరేషన్ సిందూర్, భారత్- పాక్ కాల్పుల విరమణపై ట్రంప్ వాదనలు,బిహార్‌లో ఓటరు జాబితా సవరణ తదితర అంశాలపై పట్టుబట్టే అవకాశం

అన్ని అంశాలపై చర్చకు సిద్ధమన్న సర్కారు

# నేటి నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు





పార్లమెంట్‌లో ఎంపీలతో అఖిలపక్ష సమావేశ దృశ్యం..


**న్యూఢిల్లీ(జనంసాక్షి):** నేటి నుంచి పార్లమెంటు వర్షాకాల స మావేశాల నేపథ్యంలో కేంద్రం ఆదివారం అఖిలపక్ష సమావేశం నిర్వహించింది. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ఉభయ సభల్లోని నేతలతో సమావేశమయ్యారు. ఈ భేటీకి కేం ద్ర మంత్రి, రాజ్యసభాపక్షనేత జేపీ నడ్డా అధ్యక్షత వహించా రు. పహల్గాం ఉగ్రదాడి, బిహార్‌లో ఓటర్ల జాబితా సవరణ, ట్రంప్ కాల్పుల విరమణ వాదనలు వంటి అంశాలను ప్రతిపక్షాలు లేవ నెత్తాయి. పార్లమెంటు నియమాలు, సంప్రదాయాలకు అనుగు ణంగా సమావేశాల్లో అన్ని అంశాలను చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు మీడియాతో తెలి పారు. 'ఆపరేషన్ సిందూర్', భారత్- పాక్ కాల్పుల విరమణ విషయంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేస్తున్న వాదనలపై ప్రతిపక్షాల లేవనెత్తే అంశాలపై తగిన విధంగా స్పందిస్తామన్నా రు. పార్లమెంటు సమావేశాలు సజావుగా సాగడంలో ప్రభుత్వం, ప్రతిపక్షాల సమన్వయం అవసరమని పేర్కొన్నారు. కేంద్ర మం త్రులు అర్జున్‌రామ్ మేఘ్‌వాల్, రాందాస్ ఆఠవలే, కాంగ్రెస్ నేత లు జైరాం రమేశ్, గౌరవ్ గొగొయ్, ఎన్సీపీ-ఎస్పీ నాయకురాలు సుప్రియా సులె, డీఎంకే నేత టీఆర్ బాలు తదితరులు సమావే శానికి హాజరైనవారిలో ఉన్నారు. భారత్- పాక్ కాల్పుల విరమ ణపై ట్రంప్ ప్రకటనలు, పహల్గాం దాడికి దారితీసిన లోపాలు, బిహార్‌లో ఓటరు జాబితా సవరణ తదితర అంశాలపై ప్రధాని మోదీ పార్లమెంటులో సమాధానం చెప్పాలని కాంగ్రెస్ నేత గౌర వ్ గొగొయ్ డిమాండ్ చేశారు.

మిగతా 2లో..

## ఐదురోజుల పాటు భారీ వర్షాలు

పలుజిల్లాల్లో అతిభారీ వానలకు అవకాశం

ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసిన వాతావరణశాఖ



**హైదరాబాద్(జనంసాక్షి):** తెలంగాణలో రాగల ఐదురోజులు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. నైరుతి రుతుపవనాలు మళ్లీ చురుగ్గా మారడంతో పాటు బం గాళాఖాతంలో ఏర్పడిన ద్రోణి ప్రభావంతో వర్షాలు కురుస్తున్నాయి. తెలంగాణలో రాగల ఐదురోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. నైరుతి రుతుపవనాలు మళ్లీ చురుగ్గా మారడంతో పాటు బంగాళాఖాతంలో ఏర్పడిన ద్రోణి ప్రభావంతో వర్షాలు కురుస్తున్నాయి. ఆదివారం పెద్దపల్లి, భూపాల పల్లి, ములుగు, కొత్తగూడెం, మహబూబాబాద్,


మిగతా 2లో..

## ఘనంగా లాల్‌దర్వాజా బోనాలు

- పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రులు
- బోనాలు అంటేనే తెలంగాణ సంస్కృతి
- దేవాలయాల అభివృద్ధికి 1,290 కోట్లు
- ఉత్సవంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**హైదరాబాద్(జనంసాక్షి):** బోనాలు అంటే తెలంగాణ సంస్కృతి. ఈ సంస్కృతిని అనాదిగా ఆచరిస్తూ వస్తున్న భక్తులందరికీ శుభాకాంక్షలు. బోనాల ఉత్సవాలను పెద్ద ఎత్తున జరుపుకుంటున్న సంగతి మనకంద రికీ తెలిసిందే. గోల్కొండలో మొదలయ్యే ఈ బోనాలు ఉత్సవాలు సికిం ద్రాబాద్ నుంచి లాల్ దర్వాజాలో వెలసియున్న

మిగతా 2లో..





## హెచ్1బీ వీసాలపై లాటరీ పద్ధతికి స్వస్తి

జీతం,పొజిషన్ ఆధారంగా జారీ

**వాషింగ్టన్(జనంసాక్షి):** ట్రంప్ కార్యవర్గం తాజా గా హెచ్-1బి వీసాల జారీ ప్రక్రియలో కీలక మార్పులకు శ్రీకారం చుట్టేందుకు యత్నాలు మొదలుపెట్టింది. ఈ మేరకు డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ ఓ ప్రతిపాదనను శ్వేతసౌధంలోని ఇన్ఫర్మేషన్ అండ్ రెగ్యూలేటరీ అఫైర్స్ ఫర్ రివ్యూ కార్యాలయానికి పంపింది. వాస్తవానికి ఎన్ని హెచ్-1బి వీసాలు జారీ చేయాలనే చట్టపరమైన పరిమితిని ఏటా కాంగ్రె స్ నిర్ణయిస్తుంది. ప్రస్తుతం అది 85,000గా ఉంది. వీటిల్లో 20,000 వీసాలు మాస్టర్స్ డిగ్రీ ఉన్న వర్కర్ల కోసం రిజర్వు చేశారు. ఇక ఎటు వంటి పరిమితి లేని వీసాలను విశ్వవిద్యాలయా ల్లోని పరిశోధన విభాగాల కోసం జారీ చేస్తారు. 2026 కోసం వార్షిక పరిమితికి తగినన్ని దరఖాస్తులు రావడంతో ప్రాసెస్‌ను నిలిపివేసిన ట్లు శుక్రవారం యూఎస్ సిటిజన్‌షిప్ అండ్ ఇమిగ్రేషన్ సర్వీసెస్ ప్రకటించింది. దీంతో 20 26 సంవత్సరానికి లాటరీ విధానం ఉండక పోవచ్చు. ప్రస్తుతం పరిమితి ఆధారంగా లాటరీ విధానంలో వీసా దారులను ఎంపిక చేస్తారు. ఈ ప్రక్రియ తర్వాత ఆయా కంపెనీలు తమకు వచ్చిన వీసాల్లో అక్టోబర్ నాటికి విధుల్లో చేరాల్సి న కార్మికుల దరఖాస్తులను సమర్పిస్తాయి.ట్రంప్ తొలివిడత అధికారంలోకి వచ్చాక.. లాటరీ విధానంలో కాకుండా.. సదరు పోస్టుకు ఆఫర్ చేస్తున్న వేతనం ఆధారంగా వీసాలు జారీ చేశా రు. కంపెనీలు మరింత మంది ఉన్నత స్థాయి నిపుణులను నియమించుకొనేలా ప్రోత్స హించేం దుకు ఈ విధానం అమలు చేసినట్లు తెలుస్తోం ది. దీంతోపాటు తక్కువ శ్రేణి జీతాలున్న పొజి షన్లలో విదేశీయుల నియామకాలను నియంత్రి చేందుకు ఉపయోగపడింది.

మిగతా 2లో..

కల్తీ కల్లు ఘటనపై

## ఏం చర్యలు తీసుకున్నారు?



అందుకు సంబంధించిన అన్ని వివరాలు ఇవ్వండి

రెవిన్యూ శాఖ ముఖ్య కార్యదర్శికి రాష్ట్ర మానవ హక్కుల సంఘం ఆదేశాలు

**హైదరాబాద్(జనంసాక్షి):** కల్తీ కల్లు ఘటన కేసులో ప్రముఖ మానవ హక్కుల న్యాయవాది రామా రావు ఇమ్మానేని ఇచ్చిన ఫిర్యాదుతో చేసిన రాష్ట్ర మానవ హక్కుల సంఘం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ విషయమై రెవిన్యూ (మధ్య నిషేధం, ఆబ్కారీ) శాఖ ముఖ్య కార్యదర్శి ని వివిధ అంశాలపై నివేదిక కోరింది - కల్తీ కల్లు కు ఎంతమంది బలయ్యారు ? ఎంతమంది కల్తీ కల్లు మత్తుకు బానిసలయ్యారు? ప్రభుత్వం ఆబ్కారీ శాఖ తీసుకొన్న చెర్యలు ఏమిటి? బాధ్యతారాహిత్యం పై ఎటువంటి చర్యలు తీసుకొ న్నారు? ఎన్ని కేసులు నమోదు అయ్యాయి? బాధ్యు లైన అధికారులపై ఎటువంటి శాఖా పరమైన చెర్యలు చేపట్టారు? ఎన్ని కల్లు కంపౌండ్లు సీజ్ చేసారు? నష్టపరిహారం చెల్లించారా? కల్తీ కల్లు విషయంలో ఇక ముందు ఎటువంటి చెర్యలు చేపట్టబోతున్నారు అని ప్రభుత్వానికి ప్రశ్నలు - పైన పేర్కొన్న అంశాలతో సమగ్ర నివేదిక సమర్పించాలని ప్రభుత్వాన్ని ఆదేశిం చిన రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ ఆదేశిం చిం ది.హైదరాబాద్‌లో కొద్ది రోజుల క్రితం జరిగిన కల్తీ కల్లు ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృషించిన విషయం తెలిసిందే..తొలుత మామూలుగానే అను కున్నా రోజులు గడిచేకొద్దీ మృతుల సంఖ్య పెరగ డంతో ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది.

## మళ్లీ భగ్గుమన్న పోడు రగడ



మొక్కలు నాటేందుకు వెళ్లిన అటవీ, పోలీసుసిబ్బందిని అడ్డుకున్న పోడు రైతులు

- ఇరువర్గాల మధ్య ఘర్షణలో 11 మందికి గాయాలు
- ఆదిలాబాద్ జిల్లా కేశవపట్నంలో చోటు చేసుకున్న ఘర్షణ
- కవ్వాల్ టైగర్ జోన్ పరిధిలో మళ్లీ ఉద్రిక్త వాతావరణం

**ఇచ్చోడ(జనంసాక్షి):** కవ్వాల్ టైగర్ జోన్ పరిధిలో మళ్లీ పోడు రగడ భగ్గుమంది. ఆదిలాబాద్ జిల్లా కేశవపట్నంలో అటవిశాఖపై పోడు రైతులు తిరగబడ్డారు. పోడు వ్యవసాయం చేస్తున్న భూముల్లో అటవిశాఖ అది కారులు మొక్కలు నాటేందుకు ప్రయత్నించడంతో ముల్తానీ పోడు రైతులు దాడులకు దిగారు. ఈ దాడుల్లో సుమారు 11 మంది

మిగతా 2లో..



## నడిసంద్రంలో ఫెర్రీలో మంటలు

భయంతో సముద్రంలో దూకిన ప్రయాణికులు

ఘటనలో ఐదుగురు మృతి..

2లో

రంగంలోకి దిగిన రెస్క్యూ బృందాలు..





మలేరియాపై పోరుకు

## ఐసీఎంఆర్ కొత్త వ్యాక్సిన్

వార్త 9 లో

## మరో విమానికి తృటిలో తప్పిన పెనుప్రమాదం

గాల్లో ఉండగానే ఇంజిన్‌లో మంటలు

టేకాఫ్ అయిన కొద్దిసేపటికే అత్యవసరంగా లాండింగ్

**వాషింగ్టన్(జనంసాక్షి):** విమానం గాల్లో ఉండ గానే ఇంజిన్‌లో మంటలు చెలరేగిన ఘటన అమెరికాలో చోటుచేసుకుంది. లాస్‌ఏంజె లెస్ నుంచి అట్లాంటాకు వెళ్తున్న డెల్టా ఎయి ర్‌లైన్స్ విమానంలో ఈ ఘటన చోటుచేసు కుంది.పైలట్లు అప్రమత్తమవడంతో విమా నం వెనక్కి మళ్లించి సురక్షితంగా ల్యాండ్ చేశారు. డెల్టా ఎయిర్‌లైన్‌కు చెందిన

మిగతా 2లో..



# హెచ్ 1బీ వీసాలపై లాటరీపద్ధతికి స్వస్తి

నాడు 'బై అమెరిక న్, హైర్ అమెరికన్' అనే కార్యక్రమం కింద దీనిని నిర్వహించారు. 2021లో బైడెన్ అధికారంలోకి వచ్చాక దీనిని పక్కనపెట్టారు. ఇక తాజాగా డీహెచ్ఎస్ పంపిన ప్రతిపాదనపై దాదాపు 1,000 వరకు పబ్లిక్ కామెంట్లు వచ్చినట్లు బ్లూమ్‌బెర్గ్ రిపోర్ట్ చేసింది. దీని వల్ల హెచ్-1బి ఉద్యోగులు తక్కువగా అందుబాటులో ఉంటారని పేర్కొంది.వాస్తవానికి ఏ కంపెనీకి అనుకూలంగా నిర్ణయాలు తీసుకోకుండా లాటరీ విధానాన్ని తీసుకొచ్చారు. కానీ, చాలా పెద్ద కంపెనీలు అధిక దరఖాస్తులు చేసి.. ఎక్కువ వీసాలను దక్కించుకొంటున్నాయి. ఈ ఏడాది జనవరిలో ఇన్‌స్టిట్యూట్ ఫర్ ప్రొగ్రెస్ అనే మేధోమథన సంస్థ ఈ లాటరీ విధానాన్ని తొలగించాలని సూచించింది. సీనియార్టీ, జీతం ఆధారంగా వీసాలు జారీ చేస్తే వాటి ఆర్థిక విలువ 88 శాతం పెరుగుతుందని పేర్కొంది.

# నడిసంద్రంలో ఫెర్రీలో మంటలు

**సముద్రంలో దూకిన ప్రయాణికులు.. ఐదుగురు మృతి రంగంలోకి దిగిన రెస్క్యూ బృందాలు..**

**జకార్తా(జనంసాక్షి):** ఇండోనేసియాలో వందల మంది ప్రయాణికులతో వెళు_న్న ఓ ఫెర్రీలో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. సులవేసి ద్వీపం వద్ద జరిగిన ఈ ప్రమాదంలో ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. ఇందులో ఓ గర్భిణీ ఉన్నట్లు గుర్తించారు. ప్రమాద విషయం తెలుసుకున్న వెంటనే రంగంలోకి దిగిన రెస్క్యూ బృందాలు.. ఇప్పటివరకు 280 మందిని రక్షించినట్లు సమాచారం.తలౌడ్ నుంచి ఉత్తర సులవేసి ప్రావిన్సు రాజధాని మనాడోకు 'కేఎం బార్సిలోనా 5' ఫెర్రీ బయలుదేరింది. తలిసే ప్రాంతానికి చేరుకున్న సమయంలో ఫెర్రీలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. హాహాకారాలు చేస్తూ నీటిలో దూకారు. నౌకలో భారీ స్థాయిలో మంటలు రావడంతో అక్కడ దట్టమైన పొగ వ్యాపించింది. ఇందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

# మరో విమానికి తృటిలో తప్పిన పెనుప్రమాదం

బో యింగ్ 767-400 విమానం లాస్‌ఏంజెలెస్ నుంచి అట్లాంటాకు బయ లుదేరింది. విమా నం టేకాఫ్ అయిన కొద్ది సేపటికే సమస్య ఎదురైంది. ఎడమవైపు ఇంజిన్‌లో మంటలు చెలరేగాయి. దీంతో ప్రయాణికులు భ యాందోళనకు గురయ్యారు. వెంటనే అప్రమత్తమైన పైలట్లు ఎయిర్‌పోర్టు సిబ్బందికి సమాచారం ఇచ్చి.. విమానాన్ని వెనక్కి మళ్లించారు. లాస్‌ఏంజెలస్ ఎయిర్‌పోర్టులో సురక్షితంగా దిగింది. అగ్నిమాపక సిబ్బంది వెంటనే రన్‌వేపైకి వచ్చి మంటలను అదుపు చేశారు.ప్రమాద సమయంలో విమానంలో ఎంతమంది ఉన్నారనేది అధికారులు వెల్లడించలేదు. ప్రమాదానికి గల కారణాలు కూడా తెలియరాలేదు. ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ ఘటనపై దర్యాప్తు ప్రారంభించింది. డెల్టా ఎయిర్‌లైన్స్ ప్రతినిధి కూడా ఈ ప్రమాదాన్ని ధ్రువీకరించారు.ఇక, ఏప్రిల్‌లోనూ డెల్టా ఎయిర్‌లైన్స్‌కు చెందిన విమానానికి ఇలాంటి ప్రమాదమే జరిగింది. ఓర్లాండో అంతర్జాతీయ విమానాశ్రయంలో అట్లాంటాకు బయలుదేరేందుకు సిద్ధమవుతుండగా విమానంలో మంటలు చెలరేగాయి. వెంటనే స్పందించిన ఎయిర్‌పోర్టు సిబ్బంది మంటలను అదుపు చేశారు. దీంతో పెద్ద ప్రమాదం తప్పింది.

# రష్యాలో భూకంపం

**7.4 తీవ్రతతో ప్రకంపనలు.. సునామీ హెచ్చరికలు జారీ**



**మాస్కో(జనంసాక్షి):** రష్యా తీరంలో భారీ భూకంపం సంభవించింది. దీని తీవ్రత రిక్టర్ స్కేల్‌పై 7.4గా నమోదైంది. దీంతో రష్యాలోని కమ్చట్కా ద్వీపకల్పానికి, హవాయిలోని కొన్ని ప్రాంతాలకు పసిఫిక్ సునామీ హెచ్చరికల కేంద్రం సునామీ హెచ్చరికలు జారీ చేసింది. అయితే ఇప్పటివరకు ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టానికి సంబంధించిన వివరాలు వెల్లడి కాలేదు. ముందు జాగ్రత్తగా పౌరులు సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని అధికారులు సూచనలు జారీ చేశారు.భూకంప కేంద్రం పెట్రోపావ్లోవ్స్క్-కామ్చాట్కా నగరానికి తూర్పున 144 కిలోమీటర్ల దూరంలో పసిఫిక్ మహా సముద్రంలో ఉన్నట్లు అధికారులు గుర్తించారు. దీనికి ముందు దాదాపు గంట సమయంలోనే ఈ ప్రాంతంలో ఐదు భూకంపాలు నమోదైనట్లు యూఎస్‌జీఎస్ తెలిపింది. వీటిల్లో 7.4 తీవ్రతతో కూడిన భూకంపం వల్ల సునామీ వచ్చే అవకాశం ఉన్నట్లు హెచ్చరించింది.

## నకిలీ కాల్ సెంటర్
# ముఠా గుట్టురట్టు..

**9 మంది అరెస్టు**

**హైదరాబాద్(జనంసాక్షి):** నగరంలో నకిలీ కాల్ సెంటర్ నిర్వహిస్తున్న ముఠాను సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ నకిలీ కాల్ సెంటర్ ద్వారా సామన్య ప్రజలను మోసం చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు.పశ్చిమ బెంగాల్‌కు చెందిన 9 మంది నిందితులను సైబర్ క్రైమ్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నగరంలోని బాచుపల్లిలో ఓ విల్లా అద్దెకు తీసుకొని కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. వివిధ క్రెడిట్ కార్డుల కంపెనీలకు అనుబంధంగా ఉండే ప్రముఖ చెల్లింపు ప్లాట్‌ఫారమ్‌లు, ఆర్థిక సంస్థల ప్రతినిధులుగా నటిస్తూ నిందితులు మోసాలకు పాల్పడుతున్నట్లు దర్యాప్తులో తెల్చారు. నిందితులు డానిష్ ఆలం, ఎండీ సాహెబ్ అలీ అలియాస్ సోను, ఎండీ ఫహాద్ పర్వేజ్, ఎండీ అమన్ ఆలం, ఎండీ ఇష్టియాక్ అహ్మద్, మహ్మద్ మోహసిన్, ఫరీద్ హుస్సేన్, ఎండీ షాదాబ్ ఆలం, ఎండీ సోనుగా పోలీసులు గుర్తించారు. మరికొంత మంది నిందితులు పరారీలో ఉన్నారని, వారి కోసం గాలిస్తున్నామని తెలిపారు. నిందితుల నుంచి 22 మొబైల్ ఫోన్లు, 10 ల్యాప్‌టాప్‌లు, హెడ్‌సెట్‌లు, కాల్ సెటప్ పరికరాలను స్వాధీనం చేసుకున్నారు




# స్వయం కృషికి రూ.కోటి నజరానా..

ప్రకటించారు. స్వయం కృషితో ఎదిగిన రాహుల్ సిప్లిగంజ్ యువతకు ఆదర్శమని ఈ సందర్భంగా సీఎం అన్నారు.ఓల్డ్ సిటీ నుంచి 'ఆస్కార్' వరకూ వెళ్లిన కుర్రాడంటూ రాహుల్‌ను 'గద్దర్' అవార్డుల ప్రదానోత్సవ వేడుకలో సీఎం రేవంత్ కొనియాడిన విషయం తెలిసిందే. ప్రస్తుతానికి అతడికి 'గద్దర్' పురస్కారం దక్కలేదని, అతడి ప్రతిభకు తగ్గ అవార్డుగానీ, మరో ప్రోత్సాహకంగానీ ఇవ్వాలని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్కకు సూచించారు.'కాలేజ్ బుల్లోడా', 'వాస్తు బాగుందే', 'రంగా రంగా రంగస్థలానా', 'బొమ్మోలే ఉన్నదిరా పోరి', 'నాటు నాటు' వంటి సినిమా పాటలు, 'ఓ నా రాహులా', బోనాలు, వినాయక చవితి తదితర స్పెషల్ సాంగ్స్‌తో రాహుల్ శ్రోతలను అలరించారు. 'రంగమార్తాండ'తో నటుడిగానూ ఆకట్టుకున్నారు.



## సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన నటుడు దుల్కర్ సల్మాన్

**హైదరాబాద్(జనంసాక్షి):** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హీరో దుల్కర్ సల్మాన్ నిర్మాతలు స్వప్న దత్ చెరుకూరి సుధాకర్ తదితరులు మర్యాద పూర్వకంగా కలిశారు. జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో ఆయన్ను కలిసి.. కాసేపు ముచ్చటించారు. గాయకుడు రాహుల్ సిప్లిగంజ్‌కు రూ.కోటి నజరానా మలయాళ నటుడు దుల్కర్ టాలీవుడ్‌లోనూ మంచి క్రేజ్ సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. నేరుగా తెలుగులో ఆయన నటించిన 'మహానటి', 'సీతారామం', 'లక్కీ భాస్కర్' మంచి విజయం అందుకున్నాయి. ప్రస్తుతం 'కాంత', 'ఆకాశంలో ఒక తార' తదితర సినిమాల్లో నటిస్తున్నారు.



## వరంగల్‌కు క్రికెట్ స్టేడియం మంజూరు చేయండి

**సీఎం రేవంత్‌రెడ్డికి ఎమ్మెల్యేల వినతి**

**హైదరాబాద్(జనంసాక్షి):** సీఎం రేవంత్‌రెడ్డిని వరంగల్ జిల్లా ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాశ్‌రెడ్డి, నాయిని రాజేందర్‌రెడ్డి, యశస్విని రెడ్డి, కేఆర్ నాగరాజు కలిశారు.ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధిపై సీఎంతో చర్చించారు. వరంగల్ జిల్లాకు క్రీడా పాఠశాల, క్రికెట్ స్టేడియం మంజూరు చేయాలని కోరారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ జిల్లాలో క్రీడా మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు.

# ఘనంగా లాల్‌దర్వాజా బోనాలు

సింహవాహిని మహంకాళి అమ్మవారి దగ్గర వరకు జరుగుతున్న ఈ ఉత్సవాలను జరుగుతున్నాయి. అత్యంత ప్రశాంతంగా భక్తి ప్రపత్తులతో నగరంలో ఈ ఉత్సవాలు కొనసాగడం ఆనందదాయకం. ఈ రాష్ట్రంలోని దేవాలయాల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం 1,290 కోట్ల నిధులను కామన్ గుడ్ ఫండ్ నుంచి విడుదల చేయడం జరిగింది.హైదరాబాద్ మహానగరంలో జరిగేటువంటి బోనాల ఉత్సవాల కోసం 20 కోట్ల రూపాయల నిధులను ప్రత్యేకంగా విడుదల చేయడం జరిగింది.ఎవరికి ఎటువంటి ఇబ్బందులు రాకుండా ఉద్యోగులు, సిబ్బంది, అత్యంత జాగరూకతతో వ్యవహరిస్తున్నారు.ఈ బోనాల ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీగా నిర్వహిస్తోంది నిర్వహిస్తోంది. ఉత్సవాలు అత్యంత ప్రశాంత వాతావరణంలో జరగడానికి సహకరిస్తున్న భక్తులకు సిబ్బందికి ఉద్యోగులకు అభినందనలు.రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఈరోజు అమ్మవారికి పట్టు వస్త్రములు సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలని క్షేమంగా సుభిక్షంగా చూడాలని, ఈ సమాజాన్ని, మీ భక్తులని, విశ్వ మానవాళిని నీ చల్లని చూపులతో చల్లగా చూడాలని రాష్ట్ర ప్రభుత్వం తరఫున అమ్మవారిని ప్రత్యేకంగా వేడుకోవడం జరిగింది. లాల్ దర్వాజాలో వెలసిన సింహ వాహిని మహంకాళి అమ్మవారి చల్లని చూపులతో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి సాధించాలని రాష్ట్ర ప్రజలందరికీ తరఫున అమ్మవారిని కోరుకోవడం జరిగింది.



# మళ్లీ భగ్గుమన్న పోడు రగడ

గాయపడ్డారు.కవ్వాల్ టైగర్ జోన్ పరిధిలో మళ్లీ పోడు రగడ భగ్గుమంది. ఆదిలాబాద్ జిల్లా కేశవపట్నంలో అటవిశాఖపై పోడు రైతులు తిరగబడ్డారు. పోడు వ్యవసాయం చేస్తున్న భూముల్లో అటవిశాఖ అధికారులు మొక్కలు నాటేందుకు ప్రయత్నించడంతో ముల్తానీ పోడు రైతులు దాడులకు దిగారు. మా భూములను లాక్కొని మొక్కలు నాటుతామంటే ఊరుకునేది లేదంటూ ముల్తానీ పోడు రైతులు రాళ్లు, కర్రలతో అటవిశాఖ అదికారులు, సిబ్బందిపై దాడికి దిగారు. అడ్డొచ్చిన పోలీస్ సిబ్బంది పై సైతం దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో 11 మందికి గాయాలవగా.. అటవిశాఖ, పోలీస్ శాఖకు చెందిన ప్రభుత్వ వాహనాలు ధ్వంసం అయ్యాయి. గాయాలపాలైన సిబ్బందిని ఇచ్చోడ, ఆదిలాబాద్ రిమ్స్ ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనతో అలర్ట్ అయిన పోలీసులు పెద్ద ఎత్తున భారీ బలగాలతో కేశవపట్నం చేరుకుంటున్నారు.ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం కేశవపట్నం, సిరిచేల్మా అటవీ ప్రాంతంలో పోడు రగడ రెండు దశాబ్దాలుగా



నివురుగప్పిన నిప్పు లా కొనసాగు తోంది. తాజాగా ఈ నెల 5న సిరిచెల్మ, బాబ్జిపేట్ బీట్ పరిధిలోని 172, 174 కంపర్ట్మెంట్ లలోని పోడుభూములలో మొక్కలు నాటేందుకు వెళ్తున్న అటవీ అధికారులను కేశవపట్నం గ్రామస్థులు పోడు రైతులు చెల్కగూడ వద్ద అడ్డుకున్నారు. మూడు దశాబ్దాలుగా సాగు చేస్తున్న ఈ భూములు తామవేని కేశవపట్నం గ్రామాస్థులు పట్టుబట్టగా, అవి అటవీ భూములని ఎట్టి పరిస్థితుల్లోను మొక్కలు నాటి తీరుతామని అటవీ అధికారులు స్పష్టం చేశారు. దీంతో రగడ రాజుకుంది. మధ్యాహ్నం వరకు ఇటు అధికారులు, అటు గ్రామస్థులు ఎవరు వెనక్కు తగ్గకపోవడంతో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. విషయం తెలుసుకున్న బోథ్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ ఉన్నతధికారులతో మాట్లాడి అటవీ అధికారులను వెనక్కి పంపించడంతో పరిస్థితి సద్దుమణిగింది.అయితే అటవీఅధికారులు వనమహోత్సవంలో భాగంగా ఈనెల 18 , 19 న మరొసారి మొక్కలు నాటేందుకు ప్రయత్నించారు. ఈ సారి కవ్వాల్ టైగర్ జోన్ పరిధిలోని కేశవపట్నం పంచాయితీ బాబ్జిపేట బీట్ 71, 72 కంఫార్ట్మెంట్ లోని 60 ఎకరాల అటవి భూముల్లో మొక్కలు నాటేందుకు ప్రయత్నించారు. దీంతో ఎదురు తిరిగిన పోడు రైతులు పోడు భూములను కాపాడుకునేందుకు రాళ్లు , కర్రలతో అటవిశాఖ, పోలీసు శాఖ సిబ్బంది పై దాడికి యత్నించారు. ఈ దాడిలో 11 మందికి పైగా గాయాలయ్యాయి. పోలీస్ సిబ్బంది తలలు పగిలాయి. అటవిశాఖ , పోలీస్ శాఖ వాహనాల అద్దాలు ధ్వంసమయ్యాయి. రాళ్ల దాడితో ఒక్కసారిగా భయాందోళనలకు గురైన అటవిశాఖ సిబ్బంది పోలీసుల రక్షణ వలయంలో ఇచ్చోడ చేరుకున్నారు. ఈ ఘటనపై సీరియస్ అయిన పోలీసు శాఖ ఆందోళనకారులను గుర్తించేందుకు పెద్ద ఎత్తున రంగంలోకి దిగింది. ఉట్నూర్ ఏఎస్పీ కాజల్ సమక్షంలో ఘటన స్థలానికి చేరుకున్నారు పోలీసులు. రాళ్ల దాడితో కేశవపట్నం నివురుగప్పిన నిప్పులా మారింది.

# ఐదురోజుల పాటు భారీ వర్షాలు

వరంగల్, హన్మకొండ, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని చెప్పింది. సోమవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, మెదక్, కామారెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు పడే సూచనలున్నాయని చెప్పింది. నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, ములుగు, కొత్తగూడెం, జనగాం, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, వనపర్తి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. ఆయా జిల్లాలకు ఆరెంజ్, ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. మంగళవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో అతిభారీ వానలు పడే అవకాశాలున్నాయని హెచ్చరించింది. ఆయా జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది వాతావరణ విభాగం. నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, నల్గొండ, సూర్యాపేట, జనగాం, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వానలు పడే సూచనలున్నాయని చెప్పింది. బుధవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాలర రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేటలో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలు పడే అవకాశాలున్నాయని వాతావరణశాఖ వివరించింది

# నేటి నుంచి వర్షాకాల సమావేశాలు

పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లోనే జస్టిస్ యశ్వంత్ వర్మ అభిశంసన కోసం తీర్మానం ప్రవేశపెట్టేందుకు వీలుగా ఎంపీల సంతకాల సేకరణ ప్రక్రియ ఇటీవల ప్రారంభమైన విషయం తెలిసిందే. సంబంధిత నోటీసుపై సంతకాలు చేసిన ఎంపీల సంఖ్య ఇప్పటికే 100 దాటిందని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. దిల్లీలోని అధికారిక నివాసంలో పెద్దమొత్తంలో కాలిపోయిన కరెన్సీ కట్టలు బయటపడిన వ్యవహారంలో జస్టిస్ యశ్వంత్ వర్మ చిక్కుకున్న విషయం తెలిసిందే. దీనిపై యశ్వంత్ వర్మ శుక్రవారం సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఝూరండ్ ముక్తి మోర్చా (జేఎంఎం) ఎంపీ మహువా ఆమె మీడియాతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఝూర్ఖండ్ పట్ల కేంద్ర ప్రభుత్వం చూపుతున్న వివక్ష పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. ఖనిజాలు సమృద్ధిగా ఉన్నప్పటికీ, దేశంలోని అత్యంత పేద రాష్ట్రాల్లో ఝూర?ండ్ ఒకటిగా ఉందని ఆమె విమర్శించారు. "ఝూర?ండ్ చాలా ధనిక రాష్ట్రం. ఇక్కడ ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. కానీ దేశంలోని మూడు పేద రాష్ట్రాలలో ఒకటిగా నిలిచింది. దురదృష్టవశాత్తు, ఝూర?ండ్ పట్ల కేంద్ర ప్రభుత్వం సవతి తల్లి ప్రేమను చూపుతోంది. రైతులు, మహిళల కోసం తాము ప్రారంభించిన పథకాల అమలుకు కేంద్రం అండగా ఉండాలి." అని మహువా మాజీ తెలిపారు. పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ తర్వాత తొలిసారి పార్లమెంటు సమావేశాలు (వర్షకాల సమావేశాలు) జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో సర్వత్రా ఆసక్తి నెలకొంది. కేంద్ర సర్కార్?ను విపక్షాలు పలు అంశాలపై ప్రశ్నించే అవకాశం ఉంది. ఆఖరిగా ఈ ఏడాది జనవరి 31న మొదలైన పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు, ఏప్రిల్ 4న ముగిశాయి. ఆ సెషన్ లో వక్ఫ్ సవరణ బిల్లుతో సహా అనేక బిల్లులు ఆమోదం పొందాయి.రాబోయే వర్షాకాల సమావేశాల్లో, మణిపూర్ జీఎస్టీ (సవరణ) బిల్లు 2025, జన్ విశ్వాస్ (నిబంధనల సవరణ) బిల్లు 2025, ఐఐఎం (సవరణ) బిల్లు 2025, పన్ను చట్టాలు (సవరణ) బిల్లు, 2025, జియో హెరిటేజ్ సైట్స్ అండ్ జియో రెలిక్స్ (సంరక్షణ, నిర్వహణ) బిల్లు 2025, గనులు, ఖనిజాలు (అభివృద్ధి, నియంత్రణ) సవరణ బిల్లు 2025, జాతీయ క్రీడా పాలన బిల్లు 2025, జాతీయ డోపింగ్ నిరోధక (సవరణ) బిల్లు సహా పలు బిల్లులను సభలో ప్రవేశపెట్టాలని అధికార పక్షం యోచిస్తోంది.

**'శాంతి భద్రతలను కాపాడడంలో బీజేపీ విఫలం'**


ఒడిశాలో శాంతిభద్రతలను కాపాడడంలో బీజేపీ సర్కార్ పూర్తిగా విఫలమైందని బీజేడీ ఎంపీ సస్మిత్ పాత్రా వ్యాఖ్యానించారు. శాంతి భద్రతలను పరిరక్షణలో ఒడిశా సర్కార్ నిస్సహాయంగా ఉండిపోయిందన్నారు. "ఒడిశాలో బీజేపీ సర్కార్ శాంతిభద్రతలను పూర్తిగా దెబ్బతీస్తున్నట్లు కనిపిస్తోంది. రాష్ట్రంలో మహిళలు, బాలికలపై నేరాలు రోజురోజుకూ పెరుగిపోతున్నాయి. బాలేశ్వర్ జిల్లాలో ఇటీవల విద్యార్థిని ఆత్మాహుతి చేసుకున్న సంఘటన యావత్ దేశాన్ని కదిలించింది. బాధితురాలు బీజేపీని ఎంపీ, స్థానిక అధికారులను సంప్రదించింది. ఒడిశా ముఖ్యమంత్రి, ఉన్నత విద్యా మంత్రికి ట్వీట్ చేసింది. అందరూ ఆమెకు వెన్నుపోటు పొడిచారు. ఆమె ఒక స్టూడెంట్, ఏబీవీపీలో చురుకైన సభ్యురాలు. అలాగే పూరీ జిల్లాలో 15 ఏళ్ల బాలికకు దుండగులు నిప్పంటించారు. దాదాపు 20 రోజుల క్రితం భువనేశ్వర్ మున్సిపల్ కార్పొరేషన్ అదనపు కమిషనర్ ను ఐదుగురు కొట్టారు. ఈ ఘటనలను చూస్తే ఒడిశాలో బీజేపీ ఆరాచక, చట్టవిరుద్ధ పాలన నడుస్తుందో తెలుస్తుంది. పూరి రథయాత్ర సమయంలో జరిగిన తొక్కిసలాట, అనేక అంశాలను పార్లమెంట్?లో లేవనెత్తుతాం" అని సస్మిత్ పాత్రా తెలిపారు.

**'అందుకే భారత్ కు ఏ దేశం మద్దతు లేదు'**

భారత విదేశాంగ విధానం విఫలమైందన్నారు ఎస్పీ నాయకుడు రామ్ గోపాల్ యాదవ్. అందుకే ఆపరేషన్ సిందూర్ విషయంలో భారత్?కు ఏ దేశం మద్దతు ఇవ్వలేదని ఆరోపించారు. "నేను నాలుగు ముఖ్యమైన అంశాలను అఖిలపక్ష సమావేశంలో లేవనెత్తాను. మొదటిది- పహల్గాం ఉగ్ర దాడి, నిఘా వైఫల్యం. రెండోది- ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత్- పాక్ యుద్ధాన్ని తానే ఆపినట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చెప్పారు. దానిపై వివరణ. మూడోది- భారతదేశ విదేశాంగ విధానం పూర్తిగా విఫలమైంది. మన స్నేహపూర్వక దేశాల సంఖ్య పెరిగి, శత్రు దేశాల సంఖ్య తగ్గినప్పుడు విదేశాంగ విధానం విజయవంతమవుతుంది. ఆపరేషన్ సిందూర్?కు ప్రపంచంలో ఏ దేశం భారత్?కు మద్దతు ఇవ్వలేదు. 1965లో పాక్?తో యుద్ధం జరిగింది. కానీ ఏ ముస్లిం దేశం ఇండియాకు వ్యతిరేకంగా లేదు. 1971లో జరిగిన ఇండో-పాక్ యుద్ధం, కార్గిల్ వార్ సమయంలోనూ ఏ ముస్లిం దేశం భారత్?కు వ్యతిరేకంగా లేదు. కానీ ఇప్పుడు ఎవరూ మనతో లేరు. ఇప్పుడా పరిస్థితి లేదు. అన్నింటికంటే ప్రమాదకరమైన విషయం ఏమిటంటే ఇప్పుడు భారత్ లో ప్రజాస్వామ్యం పూర్తిగా అంతం కానుంది. బిహార్?లో ఎస్ఐఆర్ జరుగుతోంది. దీంతో బిహార్ లో కోట్లాది మంది ప్రజల ఓట్లను తొలగిస్తున్నారు." అని రామ్ గోపాల్ యాదవ్ తెలిపారు.

# డీ లిమిటేషన్‌లో దక్షిణాదికి అన్యాయం జరగొద్దు

ఉన్నాయని చెప్పారు. తాము ఎవరిపైనా తెలుగు భాషను రుద్దనప్పుడు.. వాళ్లు (కేంద్రం) ఎందుకు హిందీని ఇతరులపై రుద్దే ప్రయత్నం చేస్తున్నారని ప్రశ్నించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బిగ్‌బాస్‌లా కాకుండా బిగ్ బ్రదర్‌లా వ్యవహరించాలని కోరారు. బిగ్‌బాస్‌లాగా చిన్న రాష్ట్రాలను, దక్షిణాది రాష్ట్రాలపై ఆధిపత్యం చెలాయించకూడదని సూచించారు. .వలస కార్మికులను కేసీఆర్ సొంత బిడ్డల్లా చూసుకున్నారని కేటీఆర్ గుర్తుచేశారు. 2020-21 కొవిడ్ కాలంలో యూపీ, రాజస్థాన్‌తోటు ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన కార్మికులకు ప్రత్యేక రైళ్లు ఏర్పాటుచేసి స్వస్థలాలకు పంపించారని చెప్పారు. దేశంలో ఇలా పంపించిన తొలి ముఖ్యంత్రి కేసీఆర్ అని పేర్కొన్నారు. పార్లమెంట్ నియోజకవర్గాల డీలిమిటేషన్ జనాభా పరంగా కావద్దని కేటీఆర్ అన్నారు. కేంద్రం ఆదేశాల మేరకు నాడు దక్షిణాది రాష్ట్రాలు జనాభా నియంత్రణ పాటించాయని.. జనాభా నియంత్రణ పాటించని ఉత్తరాది రాష్ట్రాలు ఇప్పుడు జనాభా పరంగా బాగా ఉన్నాయన్నారు.



జనాభా పరంగా పార్లమెంట్ నియోజకవర్గాల డీలిమిటేషన్ జరిగితే ఉత్తరాది రాష్ట్రాల అజమాయిషి పెరుగుతుందని తెలిపారు. ఇది భారతదేశానికి ఎంతో ప్రమా దకర మని.. దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. దేశాన్ని మొత్తం హిందీ బెల్ట్ లీడ్ చేసే పరిస్థితి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీకి లాభం ఉంటేనే ఏదైనా పనిచేస్తుంది. పార్టీపరంగా తనకు ఏమి లాభం లేదని ఏమీ చేయదు. కశ్మీర్‌ను రెండు రాష్ట్రాలుగా ఎవరైనా మార్చాలని అడిగారా? ఎందుకు మార్చారు. రాజకీయ ప్రయోజనం కోసం కాదా? మోదీ సర్కారు భారత దేశ సమాఖ్య స్ఫూర్తికి గండికొడుతున్నారు. ప్రధాని మోదీ బిగ్ బ్రదర్‌గా ఉండాలి. బిగ్‌బాస్‌లాగా చిన్న రాష్ట్రాలను, దక్షిణాది రాష్ట్రాలపై ఆధిపత్యం చెలాయించకూడదు. 2014-23 వరకు మోదీకి పూర్తిగా ఎప్పుడూ మద్దతు ఇవ్వలేదు. అంశాలవారీగా మద్దతు ఇచ్చాము. సమాఖ్య దేశంలో రాష్ట్రాలు, దేశం కలిసి వెళ్లాలన్నదే తమ అభిమతం. ఎంఎస్ఎంఈ కంపెనీలు హైదరాబాద్‌లో పెట్టండి. అక్కడ మంచి వనరులు ఉన్నాయి.' కేటీఆర్ తెలిపారు. హిందీని బలవంతంగా దక్షిణాదిపై ఎందుకు రుద్దుతున్నారు. భారతదేశం అంటేనే భిన్నత్వంలో ఏకత్వం అలాంటి దేశంలో హిందీ భాష అందరూ నేర్చుకోవాల్సిందేనని చెప్పడం తగదు. హిందీ ప్రమోషన్ కోసం కేంద్రం రూ. కోట్లు కేటాయిస్తున్నది. తెలుగు కోసం ఎందుకు నిధులు ఇస్తలేరు? దేశంలో 22 అధికార భాషలు ఉన్నాయి. సంస్కృతి, స్థానిక ఉనికికి ప్రతీకలుగా భాషలు ఉంటాయి. తమిళనాడు, మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ హిందీని బలవంతంగా రుద్దడాన్ని వ్యతిరేకిస్తున్నాయి. రాజ్‌ఠాక్రే కూడా మరాఠీని బలవంతంగా రుద్దవద్దు. తెలుగు, తమిళనాడు.. ఎక్కడా బలవంతంగా రద్దుతున్నారు? దేశానికి రాజ్య భాష ఎందుకు? స్వాతంత్ర్యం ఇచ్చి ఇన్నేండ్లయింది. ఇప్పటికీ అందరూ బాగానే ఉన్నారు. ఇప్పుడు కొత్త హిందీ అనేది అందరిపై ఎందుకు బలవంతంగా రుద్దాలి?' అని కేటీఆర్ ప్రశ్నించారు.బీహార్‌లో జరుగుతున్న ఎన్నికల ఓటర్ల సవరణ ఇది మొదటిసారి కాదు. అయితే ఈసారి మాత్రం తీవ్రమైన విమర్శలు వినిపిస్తున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. భారత ఎన్నికల కమిషన్ ఏం చేస్తుంది? అని ప్రశ్నించారు. బీహార్‌లో జరుగుతున్న పరిణామాల పట్ల మాకు చాలా అభ్యంతరాలు ఉన్నాయి. దేశంలోని మిగతా రాష్ట్రాలపై దీని ప్రభావం ఉంటుందని కేటీఆర్ పేర్కొన్నారు. జైపూర్‌లో జరుగుతున్న టాక్ జర్నలిజం చర్చా కార్యక్రమంలో కేటీఆర్ పాల్గొని మాట్లాడారు. భారతదేశంలో రాజకీయ లబ్ధి కోసం ఎన్నికల్లో గెలవడం కోసం ప్రజల మధ్య విభేదాలు, విద్వేషాలు సృష్టించడం చాలా సులభం. వారు, మనము అని ప్రజలను విడగొట్టే రాజకీయ కుట్రలకు అనుగుణంగా బీహార్ పరిణామాలు ఉన్నాయన్న అనుమానం కలుగుతుంది. ప్రజలు రోడ్ల మీదకు వచ్చి ఆందోళన, నిరసన తెలపనంత మాత్రాన అంతా బాగుందని అనుకోవద్దు. ఈ దేశంలోని ఓటర్లు రాజకీయ పార్టీలు, వ్యవస్థ మీద చాలా అసంతృప్తిగా ఉన్నారు. నగరాల్లో ఓటింగ్ పర్సంటేజ్ చాలా తక్కువగా ఉండడం కూడా ఇందుకు ఒక కారణం అని కేటీఆర్ అన్నారు.ఎన్నికల తరువాత ఫలితాల మీద మాట్లాడటం కంటే ఎన్నికలకు ముందే ఇలాంటి విషయాల మీద దృష్టి పెట్టాలి. ఇండియా లాంటి అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంలో ఒక్క వ్యక్తి ఓటు కోల్పోయిన కూడా దానిమీద చర్యలు తీసుకోవాలి. బీహార్‌లో ఐదు లక్షల మంది ఓట్లు గల్లంతయ్యాయని అంటున్నారు. ఇది చాలా ఆందోళన కలిగించే విషయం. ఎందుకంటే గత ఎన్నికల్లో కేవలం 12,500 ఓట్ల తేడాతోనే అక్కడ ఆర్జేడీ అధికారాన్ని కోల్పోయింది. భారతీయత మాత్రమే దేశంలోని కోట్లాది మందిని కలిపి ఉంచగలుగుతుంది. ముందు దేశం.. ఆ తర్వాతే ప్రాంతం, మతం, కులం అని కేటీఆర్ పేర్కొన్నారు.

# మెదక్‌లో పొలిటికల్ హీట్

- స్థానిక సమరం ముందట వ్యూహాలను పదునుపెట్టుతున్న అధికార, ప్రతిపక్ష పార్టీలు
- వలసలు, ఫిరాయింపులతో బలం ప్రదర్శిస్తున్న కాంగ్రెస్, బీఆర్ఎస్
- తెలంగాణ భవన్ వేదికగా కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్‌లోకి చేరికలు
- మెదక్ పట్టణంలో పీసీసీ చీఫ్ సమక్షంలో కాంగ్రెస్‌లోకి చేరికలు
- టికెట్ హామీ ఉంటేనే పార్టీలో ..లేకుంటే పార్టీ జంపింగే అన్నట్లు స్థానిక నాయకుల వైఖరి

చాడ వేణు గోపాల్ రెడ్డి (జనంసాక్షి, ప్రత్యేక ప్రతినిధి)





మెదక్‌లో రాజకీయాలు వేడెక్కుతున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికల వార్తల నేపథ్యంలో అధికార, ప్రతిపక్ష రాజకీయాల పార్టీలు క్షేత్రస్థాయిలో రాజకీయాలు మొదలుపెట్టాయి. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు విజయమే లక్ష్యంగా ముందుస్తుగా వలసలు, ఫిరాయింపులతో రాజకీయాలు ఊపందుకున్నాయి. స్థానిక సమరంలో తమ రాజకీయ భవిష్యత్తు దృష్ట్యా నాయకులు జెండాలు, అజెండాలను పక్కన పెట్టి గోడలు దూకుతున్నారు. మెదక్ అసెంబ్లీ నియోజకవర్గంలో తమ పట్టునిలుపుకోవడానికి కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు వ్యూహాలను అమలుచేస్తుండటంతో రాజుకుంటున్న రాజకీయ వేడిపై జనంసాక్షి ప్రత్యేక కథనం..

మెతుకుసీమ మెదక్‌లో రాజకీయాలు రసవత్తరంగా మారుతున్నాయి. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి మైనంపల్లి రోహిత్, బీఆర్ఎస్ మహిళ నేత, మాజీ డిప్యూటి స్పీకర్ పద్మాదేవేందర్ రెడ్డిపై విజయం సాధించి ఎమ్మెల్యేగా కొనసాగుతున్నాడు. అసెంబ్లీ ఎన్నికల సమయంలోనే బిఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ పార్టీలోకి, కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలోకి ఫిరాయింపులు జరిగాయి. మళ్లీ స్థానిక ఎన్నికలు సందడి నేపథ్యంలో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీలు స్థానిక సంస్థల ఎన్నికల్లో పైచేయి సాధించడానికి క్షేత్రస్థాయిలో వలసలను ప్రోత్సహిస్తూ పావులు కదువుతున్నారు. బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ భవన్ వేదికగా చేరికల కార్యక్రమం చేస్తే.. దానికి కౌంటర్‌గా కాంగ్రెస్ పార్టీ పీసీసీ అధ్యక్షుడితో మెదక్ పట్టణానికి తీసుకువచ్చి జాయినింగ్స్ ప్రోగ్రాం చేశారు. తెలంగాణ భవన్‌లో జరిగిన చేరికల కార్యక్రమంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటీఆర్, జిల్లాకు చెందిన ముఖ్యనేత హరీష్ రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలోకి చేరికల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కెటీఆర్, హరీష్ రావు కాంగ్రెస్ ప్రభుత్వంపైన, స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ పైన విమర్శలు చేశారు. పార్టీ మారుతున్న నేతలు సైతం ఎమ్మెల్యే రోహిత్‌ను టార్గెట్ చేసి మాట్లాడారు. దీనికి కౌంటర్‌గా ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్, ఆయన తండ్రి సీనియార్ లీడర్ మైనంపల్లి హన్మంతరావు బీఆర్ఎస్ పార్టీ పరిపాలన పైన, కెటీఆర్, హరీష్ రావుపైన విమర్శల దాడి చేశారు. కేవలం విమర్శలకు మాత్రమే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో తమ బలాన్ని పెంచుకోవాలని చేరికలు కార్యక్రమం మెదక్ పట్టణంలో నిర్వహించారు. అందులో భాగంగా స్వచ్ఛంధ కార్యక్రమాలు చేస్తున్న శ్రీలీల హాస్పిటల్స్ అధిపతి డాక్టర్ మోహన్ నాయక్, కొందరు బీఆర్ఎస్ పార్టీ సర్పంచులను, నాయకులను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోనే కార్యక్రమాన్ని పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌ను, ఇంచార్జి మంత్రి వివేక్ వెంకటస్వామిని పిలిచి ఘనంగా నిర్వహించారు. 2023 ఎన్నికల్లో బిజెపీ పార్టీ నుండి మెదక్ శాసన సభకు పోటిచేసినా నిజాంపేట మాజీ జెడ్పీటీసీ పంజా విజయ్ కుమార్ కుడా రేపో, మాపో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుంచుకోనున్నట్లు తెలుస్తుంది. ఇలా ఒక్కరిపై ఒకరు పై చేయి సాధించడం కోసం చేరికలను అస్త్రాలుగా మార్చుకుంటున్నారు.

## అవకాశల కోసం నాయకుల జంపింగ్...

కాంగ్రెస్ పార్టీలో చేరేవారు.. అభివృద్ధి నినాదంతో చేరుతుంటే... కాంగ్రెస్ పార్టీని వదిలిపెట్టే వారు మాత్రం ఎమ్మెల్యే రోహిత్ వ్యవహార శైలిని కారణంగా చూపుతున్నారు. ఎమ్మెల్యే రోహిత్ పార్టీ కోసం, అయన గెలుపు కోసం పనిచేసిన కార్యకర్తలను, నాయకులను పట్టించుకోకుండా ఒంటెద్దు పోకడలు పోతున్నాడని, అయన వ్యవహార శైలి సరిగా లేదని, ఆయన చుట్టూ చేరిన కొందరు కోటరిగా మారి తమకు ప్రాధాన్యం ఇవ్వడం లేదని విమర్శలు చేస్తున్నారు. ఇదే అవకాశంగా భావించిన మాజీ ఎమ్మెల్యే పద్మాదేవందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలోని అసంతృప్తులను బిఆర్ఎస్ పార్టీలోకి వచ్చేలా ప్రయత్నాలు చేస్తున్నారు. మరోవైపు అధికార పార్టీ తరపున స్థానిక సంస్థల ఎన్నికల్లో బరిలో ఉంటే విజయావకాశలు ఎక్కువగా ఉంటాయని, అభివృద్ధి జరుగుతుందనే కారణంతో బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్నారు. ఇదే అదునుగా బిఆర్ఎస్ పార్టీలోని బలమైన నాయకులను లోకల్ బాడీ ఎన్నికల ముందు తమ పార్టీలో చేర్చుకోనేలా ఎమ్మెల్యే రోహిత్, ఆయన తండ్రి హన్మంతరావు ప్రత్యేక దృష్టి పెట్టారు. ఇలా స్థానిక ఎన్నికల సమీపిస్తున్న వేళ ఎమ్మెల్యే ,మాజీ ఎమ్మెల్యే మధ్య పోలిటికల్ వార్ నడుస్తోంది.

ఖచ్చితంగా టికెట్ వస్తుందనే నమ్మకం ఉంటేనే పార్టీలో ఉంటున్నారు. టికెట్ హామీ లేని పక్షంలో తమ రాజకీయ భవిష్యత్తు ద్రష్ట్యా నాయకులు సిద్ధాంతాలు, అజెండాలతో సంబంధం లేకుండా పార్టీలు మారే ప్రయత్నం చేస్తున్నారు. రానున్న రోజుల్లో మెదక్ నియోజకవర్గంలో నాయకుల పార్టీ మారే అవకాశం ఎక్కువగా కన్పిస్తుంది. ఎక్కడా తమకు టికెట్ హామీ ఉంటే అక్కడ ఉంటాం.. లేదంటే పార్టీ జంపు అవుతున్నాము అన్నట్టు స్థానిక నాయకులు ఉన్నారు. ఇంకా ఎన్నికల నోటిఫికేషన్ రాకముందే మెదక్ నియోజకవర్గంలో రాజకీయాలు జోరందుకోని కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీ నాయకుల తమ వ్యూహాలకు పదును పెడుతున్నారు.

# అస్సాంలో బుల్డోజర్ చర్యలను తక్షణమే ఆపాలి

- టీఎస్ఎంహెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు అబ్దుల్ వాహాబ్

**హైదరాబాద్ (జనంసాక్షి) :** అస్సాంలో పేద, మైనారిటీ వర్గాలపై ప్రభుత్వం చేస్తున్న అక్రమ బుల్లోజర్ చర్యలను తెలంగాణ రాష్ట్ర మైనారిటీ హక్కుల పోరాట సమితి (టీఎస్ఎంహెచ్‌పీఎస్) తీవ్రంగా ఖండిస్తోంది. సరైన ఆధారాలు లేకుండా పేదల ఇళ్లను కూల్చడం రాజ్యాంగ విరుద్ధం అని, ఇది మానవ హక్కుల ఉల్లంఘనగా పేర్కొంది. టీఎస్ఎంహెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మొహమ్మద్ వసీమ్ పాత్రికేయుల సమావేశంలో 'బీజేపీ ప్రభుత్వం అస్సాంలో రాక్షస ధోరణితో వ్యవహరిస్తోంది. పేదలు, అణగారిన వర్గాల ఇళ్లను బుల్లోజర్లతో కూల్చడం అన్యాయమూ, అమానవీయమూ. ఇటువంటి చర్యలను తక్షణమే నిలిపివేయాలి' అని డిమాండ్ చేశారు. 2014 తర్వాత బీజేపీ ప్రభుత్వ పాలన మైనారిటీలను లక్ష్యంగా చేసుకున్న మత రాజకీయాలతో నిండిపోయిందని ఆయన విమర్శించారు. అస్సాంలో 1080 మందికి పైగా పేద, మైనారిటీ కుటుంబాల ఇళ్లను రాత్రికి రాత్రే కూల్చారని, నిరసన తెలిపిన ప్రజలపై లాఠీచార్జ్, కాల్పులకు పాల్పడటం హేయమైన చర్య అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ఇటువంటి మతోన్మాద చర్యలను భారత దేశ ప్రజలు ఏకతాటిపై వచ్చి ఖండించాలి' అని పిలుపునిచ్చారు. 'దేశంలోని మైనారిటీలపై, రైతులపై, కార్మికులపై, వామపక్ష కార్యకర్తలపై కేంద్ర ప్రభుత్వం నిరంతరం దాడులు కొనసాగిస్తోంది. ఈ దుష్ట పాలనను అంతమొందించే వరకు మా పోరాటం ఆగదు' అన్నారు. టీఎస్ఎంహెచ్‌పీఎస్ కేంద్ర ప్రభుత్వాన్ని, రాష్ట్ర ప్రభుత్వాన్ని బాధితులకు తక్షణమే మద్దతుగా నిలవాలని, కూల్చిన ఇళ్లను తిరిగి నిర్మించాలని, ప్రతి కుటుంబానికి న్యాయమైన నష్ట పరిహారం అందించాలని గట్టిగా డిమాండ్ చేస్తోంది.

# ఎయిర్ హోస్టెస్‌పై పైలట్ అత్యాచారం

## బాధితురాలి ఫిర్యాదుతో కేసు నమోదు

**ముంబై (జనంసాక్షి) :** పైలట్ ఒక ఎయిర్ హోస్టెస్‌పై అత్యాచారానికి పాల్పడ్డాడు. బాధితురాలి ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు. పరారీలో ఉన్న ఆ పైలట్‌ను అరెస్ట్ చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. మహారాష్ట్రలోని థానే జిల్లాలో ఈ సంఘటన జరిగింది. పైలట్, 23 ఏళ్ల ఎయిర్ హోస్టెస్ ఒక ప్రైవేట్ ఎయిర్‌లైన్స్‌లో పని చేస్తున్నారు. ముంబై సమీపంలోని మీరా రోడ్‌లో వేర్వేరుగా వారిద్దరూ నివసిస్తున్నారు. ముంబై నుంచి లండన్ వెళ్లిన విమానంలో వారిద్దరూ విధులు నిర్వహించారు.

# ఆత్మహత్యలు వద్దు





- కేటీ దొడ్డిలో కేజీవీపీ హాస్టల్లో చైతన్య సంఘం అవగాహన

**గద్వాల (జనంసాక్షి) :** తెలంగాణలో కస్తూరిబారెసిడెన్షియల్ హాస్టల్లో వనసగా జరుగుతున్న ఆత్మహత్యలపై అవగాహన కల్పించడం కొరకు చైతన్య మహిళా సంఘం గద్వాల కమిటీ ఆధ్వర్యంలో కేటి దొడ్డి కేజీవీపీ హాస్టల్లు సందర్శించారు. గద్వాల్ జిల్లా కార్యదర్శి రేవతి అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. హాస్టల్లో ఈ మధ్యనే ఆత్మహత్య ప్రయత్నం చేసిన అమ్మాయి గురించి మాట్లాడుతూ ఇంకెవరు ఆ ప్రయత్నాలు చేయకూడదని ఏ సమస్య ఉన్న టీచర్స్ దృష్టికి తేవాలని చెప్పారు. ఇప్పుడు వస్తున్న సినిమాల ప్రభావంతో ప్రేమలో పడవద్దని, ఈ వయసులో ప్రేమ అనే ఆకర్షణకు లోను కాకుండా చదువుకొని ఒక ఉన్నత స్థాయికి ఎదిగే ప్రయత్నంలోనే ఉండాలని చెప్పడం జరిగింది.. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి కూలి పనులు చేస్తూ చదివిస్తున్నారని చదువుకొని ఉపాధి సంపాదించుకొని వారికి అండగా ఉండాలని సూచించారు. హాస్టల్లో ఏ సమస్యలున్నా టీచర్స్ కి చెప్పలేకపోతే వాళ్లలో పేస్ లీటర్లు ఎన్నుకొని అందరూ కలిసి ఆ సమస్యలను వినతిపత్రం గా రాసి ఇవ్వాలని సిఎంఎస్ సూచించింది. చదివే లక్ష్యంగా ఉండాలని ఇతర పుస్తకాలు కూడా చదువుతూ సామాజిక అవగాహనను కలిగి ఉండి సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో గద్వాల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శిలు జయమ్మ రేవతి సభ్యురాలు రాణి, వనపర్తి జిల్లా కన్వీనర్ అనిత, రాష్ట్ర కన్వీనర్ జ్యోతి కో కన్వీనర్ శ్రీదేవి పాల్గొన్నారు. చివరిగా హాస్టల్ స్పెషల్ ఆఫీసర్ పద్మావతి సిఎంఎస్ కు అభినందనలు తెలుపుతూ ముగించింది.

# ముస్లింల వార్డుల అభివృద్ధి పట్టని జీవన్ రెడ్డి, సంజయ్ కుమార్

- ముస్లింల ఓట్లతో గెలిచి ముస్లింల సమస్యలను పెడచెవిన పెడతారా?
- ముస్లింల సమస్యలు పరిష్కరించే ఎంఐఎంను స్థానిక సంస్థల, మున్సిపల్ ఎన్నికల్లో గెలిపించాలి
- జగిత్యాల జిల్లా వ్యాప్తంగా బలమైన శక్తిగా అవతరించిన ఎంఐఎం సత్తా చాటాలి
- ఎంఐఎం కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఇంచార్జి గులాం అహ్మద్ హుస్సేన్
- మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ యూసుఫ్ ఆజాద్ సహా 300మంది యువకులు.. సీనియర్ సిటీజన్స్ ఎంఐఎంలో చేరిక



**జగిత్యాల, జూలై 20 (జనంసాక్షి) :** జగిత్యాల పట్టణంలో ముస్లింల ఓట్లతో గెలిచి, ముస్లిం వార్డుల అభివృద్ధిని, గత 30 సంవత్సరాలుగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు పట్టించుకున్న పాపాన పోలేదని, మాజీ మంత్రి జీవన్‌రెడ్డితోపాటు ప్రస్తుత జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ కె.సంజయ్ కుమార్‌లు, అభివృద్ధి నిరోధకులని ముస్లింల సమస్యలను పరిష్కరించడంలో ఘోరంగా విఫలమయ్యారని ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ఆరోపించారు. ఆదివారం ఎంఐఎం అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు, జగిత్యాల పట్టణంలో ఎంఐఎంలో చేరికల కార్యక్రమానికి హాజరైన గులాం అహ్మద్ హుస్సేన్, ఓఫంక్షన్ హాల్ లో ఎంఐఎం జగిత్యాల అధ్యక్షుడు యూనుస్ నదీమ్, మాజీ కౌన్సిలర్ రజీవుద్దీన్, యూత్ నాయకుడు సుమేరుద్దీన్ ఆజాద్ ఆధ్వర్యంలో 300మంది యువకులు, సీనియర్ సిటిజన్స్, ప్రజలు స్వచ్ఛందంగా ఎంఐఎం పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి, గులాం అహ్మద్ హుస్సేన్ ఆకుపచ్చ కండువా వేసి సాధారంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా గులాం అహ్మద్ మాట్లాడుతూ జగిత్యాల ముస్లిం వార్డులు అభివృద్ధి జరగాలంటే, ముస్లింల సమస్యలు పరిష్కారం కావాలంటే ఎంఐఎం పార్టీ కౌన్సిలర్లను అత్యధికంగా గెలిపించి మున్సిపల్ కౌన్సిల్ కు పంపిస్తేనే, ముస్లింల సమస్యలన్నీ పరిష్కారం అవుతాయన్నారు. మాజీ మంత్రి జీవన్ రెడ్డి, ఎమ్మెల్యే కె.సంజయ్ కుమార్ లాంటి స్లో కాల్ లీడర్లను నమ్ముకుంటే, దళిత, బిసి, ఎస్టీ, ముస్లింల సమస్యలు పరిష్కారం కావని చెప్పారు. జగిత్యాల పట్టణంలో ముస్లిం సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారిందని, వీటి పరిష్కారం కోసం ఎంఐఎం పార్టీ చొరవ తీసుకోవాలని మైనారిటీ కమ్యూనిటీ జగిత్యాల అధ్యక్షుడు ఎంఏ బారీ, గులాం అహ్మద్ కు విన్నవించారు. ఈద్గా కోసం పది ఎకరాల స్థలం ఎప్పుడు ఇస్తారని, ఉర్దూ లైబ్రరీ నిర్మాణం ఎలా పూర్తి చేస్తారని, చారిత్రక జగిత్యాల ఖిలాను ఎప్పుడు అభివృద్ధి చేస్తారని, జగిత్యాల జిల్లా కేంద్రంలో మినీ హజ్ హౌస్ నిర్మాణం ఎప్పుడు జరుగుతుందని, అమీనాబాద్ లో ముస్లిం షాది ఖానా నిర్మాణం ఎప్పుడు పూర్తి చేస్తారని ప్రశ్నించారు. త్వరలో జగిత్యాల మైనారిటీ కమ్యూనిటీ అధ్యక్షుడు ఎంఏ బారీ తో పాటూ పలువురు పెద్దలు, త్వరలో బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీని కలిసి, జగిత్యాల పట్టణంలో ముస్లిం మైనారిటీలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేసే దిశగా కృషి చేస్తామన్నారు. ఎంఐఎం ముస్లింల పార్టీ కాదని, దళిత, అణగారిన, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడే పార్టీ అన్నారు. అన్ని వర్గాలను కలుపుకొని సామాజిక న్యాయమే లక్ష్యంగా రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రజల్లోకి వెళతామన్నారు. మాజీ కాంగ్రెస్ నేత, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ యూసఫ్ ఆజాద్, హామీదియా మస్జిద్ మాజీ ప్రెసిడెంట్ మన్సూర్ అలీ, కాంగ్రెస్ నాయకుడు మహమ్మద్ షహిబాజ్, తబలిగ్ జమాత్ ప్రతినిధి సలీంతో పాటు, 300మంది యువకులు ఎంఐఎంలో చేరారు. ఈకార్యక్రమంలో..ఎంఐఎం జగిత్యాల పార్టీ అధ్యక్షుడు యునూస్ నదీమ్, మైనార్టీ కమిటీ అధ్యక్షుడు ఎంఏ బారీ, ఖాజీ మహమ్మద్ మతీన్, మౌలాన నఖీబ్ అర్షి, కోరుట్ల అధ్యక్షుడు అబ్దుల్ రఫీ, మాజీ కౌన్సిలర్ రజియుద్దీన్, సుమీరొద్దీన్ ఆజాద్, నాయకులు హాఫీజ్ ఖురేషీ, రహీం, సురేష్, పెద్దపల్లి ఇమ్రాన్ అడ్వకేట్ ఉమేర్ తదితరులు పాల్గొన్నారు.

# సామూహిక ఐక్యతకు వేదికే బోనాల జాతర

- బోనాల వేడుకతో ప్రజలలో ఆధ్యాత్మిక భావన పెరుగుతుంది
- ఆదిపరాశక్తి మాత దేవాలయంలో బోనం ఎత్తుకున్న మంత్రి వివేక్



**మంచిర్యాల ప్రతినిధి, జూలై 20 (జనంసాక్షి) :** ఆషాఢమాస సామూహిక బోనాల ఉత్సవాలు ప్రజల మానసిక శాంతికి, సామూహిక ఐక్యతకు వేదికగా నిలుస్తాయని , శక్తి స్వరూపమైన గ్రామ దేవతలైన అమ్మవారి చల్లని చూపుతో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో నిలుస్తుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన, భూగర్భ జనుల శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. ఆదివారం మంచిర్యాల జిల్లాలోని నస్పూర్ మండలం సిసిసి కార్నర్ సమీపంలోని శ్రీ ఆదిపరాశక్తి భువనేశ్వరి మాత దేవాలయంలో ఆషాడ మాస బోనాల జాతర, మందమర్రి మండలం బొక్కలగుట్ట ప్రాంతంలోని గాంధారి మైసమ్మ తల్లి ఆలయంలో, మందమర్రి మండలం వెంకటాపూర్ గ్రామంలోని పోచమ్మ బోనాల పండుగలో పాల్గొనగా వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించగా రాష్ట్ర మంత్రి బోనం సమర్పించి మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ప్రజల సంక్షేమం, శాంతి, ఐక్యత, రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని అన్నారు. ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధిపై అమ్మవారి చల్లని చూపు ఉండాలని, రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేసి ప్రజలకు అవసరమైన సదుపాయాలను పూర్తి స్థాయిలో అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. తెలంగాణ భూమి పరంపరగా శక్తి స్వరూపమైన గ్రామదేవతల ఆరాధనలో ముందుంటుందని తెలిపారు. ఇలాంటి జాతరలు ప్రజల మానసిక శాంతికి, సామూహిక ఐక్యతకు వేదికగా నిలుస్తాయని తెలిపారు. సంప్రదాయాలను గౌరవిస్తూ ప్రజల నమ్మకానికి విలువ ఇస్తామని, ఇలాంటి వేడుకల ద్వారా ప్రజలలో ఆధ్యాత్మిక భావన పెంపొందుతుందని తెలిపారు. దేవతామూర్తుల ఆరాధనతో రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. అనంతరం బొక్కలగుట్టలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి డిసిపి ఎ.భాస్కర్‌తో కలిసి హాజరయ్యారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రజలు గ్రామంలో నెలకొన్న వివిధ సమస్యల వివరాలను రాష్ట్ర మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్రమంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజా సంక్షేమం దిశగా నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. రాష్ట్రంలోని ప్రజలందరి అభిప్రాయాలను గౌరవిస్తూ ఆధ్యాత్మిక అభివృద్ధికి చర్యలు తీసుకుంటుందని తెలిపారు. బొక్కలగుట్ట గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించే దిశగా అధికారుల సమస్యలతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. చెన్నూరు నియోజకవర్గ పరిధిలో ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు దాదాపు 5 కోట్ల రూపాయల వ్యయంతో సబ్ స్టేషన్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇప్పటి వరకు 2 సబ్ స్టేషన్లను ప్రారంభించడం జరిగిందని, మిగతా 3 సబ్ స్టేషన్ల కొరకు స్థలాలను గుర్తించి ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రేషన్ కార్డుదారులకు జూన్, జులై, ఆగస్టు 3 సంబంధించి ప్రజా పంపిణీ వ్యవస్థలో చౌక ధరల దుకాణాల ద్వారా సన్నబియ్యంను ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. రేషన్ కార్డుల కొరకు దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హత గల వారికి కార్డులు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. మహిళల ఆర్థిక అభివృద్ధికి అవకాశం కల్పిస్తూ ఇందిరమ్మ మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా స్వయం సహాయక సంఘాల మహిళలను ప్రోత్సహిస్తూ అనేక వ్యాపారాలలో అవదర్శం కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఆరోగ్యశ్రీ పథకం పరిమితిని 10 లక్షల రూపాయలకు పెంచి నిరుపేదలకు కార్పొరేట్ వైద్యాన్ని అందించేందుకు ఈ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పేద ప్రజల కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి అందించేందుకు సమన్వయంతో కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# 2వ ఓపెన్ నేషనల్ ఛాంపియన్షిప్‌లో అథ్లెట్ల ప్రతిభ







**న్యూఢిల్లీ (జనంసాక్షి) :** మన తెలంగాణకు సంబంధించిన 6 అథ్లెట్ పార్టిసిపేట్ చేశారు. ఇందులో ఎం. సర్వేష్ (400 మీటర్లు గోల్డ్), (200 మీటర్లు సిల్వర్ మెడల్ అండర్ - 16), సిహెచ్. గణేష్ (100 మీటర్లు గోల్డ్, 200 మీటర్లు బ్రాంజ్) మెడల్ అండర్ - 16, జి.అభినయశ్రీ (200 మీటర్లు గోల్డ్, 100 మీటర్లు గోల్డ్ మెడల్ అండర్ -14) బి.సాత్విక్ 1500 మీటర్లు బ్రాంజ్ మెడల్ అండర్-20), వి.శ్రీహన్ (60 మీటర్లు బ్రాంజ్ మెడల్ అండర్-10), బి. దేవేందర్ 400 మీటర్లు బ్రాంజ్ మెడల్ అండర్-14) సాధించారు. ఈ ఛాంపియన్షిప్ 15 జూలై 2025 మంగళవారం న్యూఢిల్లీలో జరగగా మేడ్చల్ కలెక్టర్ ఆఫీసులో డిస్ట్రిక్ట్ యూత్ స్పోర్ట్స్ ఆఫీసర్ గోపాల్ రావు వీరికి కోచ్ అండ్ మేనేజర్ బురాడి తిరుమల రావు కి అభినందించారు. ఈ ఛాంపియన్షిప్‌లో పార్టిసిపేట్ చేయడానికి ప్రోత్సహించిన నాగారం మున్సిపల్ కమిషనర్ భాస్కర్ రెడ్డి, భాస్కర్ చౌదరి మాట్లాడుతూ రాష్ట్రానికి దేశానికి మరింత పేరు తీసుకురావాలని అభినందిస్తూ పిల్లలు జాతీయ స్థాయిలో మెడల్స్ సాధించడం గర్వకారణమని తల్లిదండ్రుల సంతోషం అథ్లెట్ కోచ్ తిరుమల ను అభినందించారు.

# పొంగులేటిని కలిసిన ఉప్పల శ్రీనివాస్ గుప్తా

**హైదరాబాద్ (జనంసాక్షి) :** రాష్ట్ర సమాచార, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిను డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్త మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన తర్వాత మొదటిసారి ఉప్పల శ్రీనివాస్ గుప్త మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు.





# ఆరోగ్యం,ఆయుష్షుకు ఔషధం మనసే!

ఆరోగ్యమే మహాభాగ్యం..ఇది చేజారితే కీర్తి, ధనము, గౌరవం, ప్రతిష్టలు ఇవేవీ మనిషికి ఆనందాన్ని ఇవ్వలేవు. మనిషి లోకంలో ఏ కార్య సాధనకైనా ముందుగా కావాల్సింది మంచి మనసు,ఆరోగ్యం.

సంపూర్ణ ఆరోగ్యం అంటే ఒంట్లో రోగాలు లేకపోవడం ఒక్కటే కాదు.. శారీరక,మానసిక స్థితుల్లో రెండింటి చురుగ్గా ఉండటం. దీర్ఘాయువు రహస్యం మనుషుల్లోనే,"మనసే మూలం" అంటూ తెలుస్తోంది. ప్రశాంత జీవనంలో ఆత్మగౌరవం ధ్వనిస్తు ఒదనటం గమనార్హం. భావోద్వేగాల అదుపుతూనే ఇది సాధ్యం. దీనికి దీర్ఘాయుష్షుకూ సంబంధం ఉంటుండడం మరో శేషం.వాస్తవంగా ఆధునిక జీవన సరళిలో ఆయుర్దాయానికి తీవ్ర హాని చేస్తోంది.దురదృష్టవశాత్తు ఆరోగ్యం పోగొట్టుకున్న తర్వాతే దాని విలువ గ్రహిస్తాడు మనిషి. మనిషిని మనసు ఒక ఆట ఆడిస్తుంది. మనిషికి బలం అదే, బలహీనత అదే. మనసు సహకరిస్తే స్వర్గం,లేదంటే అదే నరకం చూపిస్తూ కల్లోల పరుస్తుంది. అందుకే "మనస్సు విరిగినేని మరికూర్చలేమయా" అని వేమన అన్నాడు. ఇంతకూ అది ఎక్కడుంటుందో ఎలా ఉంటుందో మాత్రం మనిషికి నేటికీ తెలియ రాలేదు. "మనసనేది-దేహం" కన్నా భిన్నమైనది, అపూర్వమైనది. అందుకే సృష్టికర్త దాన్ని మనుషుల్లో నిక్షిప్తం చేశాడు. మనసంటే? ప్రజ్వలించే ఒక మహాజ్వాల.. అందుకే మనిషి మనసును జయించాలి లేదా అనుకూలంగా మార్చుకోవాలిని, నిజ జీవితం చెబుతోందితుంది. పంచేంద్రి యాలకు భావోద్వేగాలతో నిమిత్తం లేదు. వాటికి నొప్పి (స్పర్శ) ఒకటే తెలుసు. కానీ మనస్సు వేరు. దానికి రెండు వైపులా బలమైన రెక్కలున్నాయి. ప్రేమ, ఆప్యాయత, దయ ,సంతోషం ఒకవైపు. దిగులు, గుబులు, కోపం, దుఃఖం మరోవైపు. ఈ రెండు రెక్కల సాయంతో మనస్సు యథేచ్ఛగా సంచరిస్తుంది. అంతే కాదండోయ్! అయిన దానికి కాని దానికీ కూడా విలపించడం దాని మరో లక్షణం. మనసును విచక్షణతో సరి చేసుకుంటూ లేనిది వదిలేసి ఉన్నదాంతో సంతృప్తి పడితే మనసు తేటపడుతుంది. ఆ మాటకొస్తే తేటపడిన మనసు దీర్ఘాయుకు మూలమని అంటున్నారు.115 ఏళ్ల వయసుతో చరిత్ర సృష్టించిన ఎథైల్ కేటర్ హ్యామ్ ఆరోగ్యానికి మనసే మూలమంటున్న మాటలనే నార్వే జియాన్ పరిశోధకులు సమర్థిస్తున్నారు. మనిషికి రోజు ఎన్నో భావాలు కలుగుతుంటాయి. అవి అంతటితోనే ఆగిపోవు ఉద్వేగాలను కలిగిస్తాయి. అన్నిసార్లూ అవి సానుకూలంగానే ఉండకపోవచ్చు .ప్రతికూల భావోద్వేగాలు మనసును అతలాకుతలం చేస్తుండొచ్చు. అలా పరీక్షల్లో ఫెయిల్ అయ్యారనో లేదా కోరుకున్న ఉద్యోగం రాలేదనో...ఇలా మనసంతా విచారంతో నిండిపోతుంది.కొందరు దీన్ని తేలికగా తీసుకోవచ్చు అంతటితోనే ముగింపు పలకవచ్చు. ఇంకొందరు విపరీతంగా స్పందించవచ్చు, నిరాశ నిస్పృహలకు లోను కావచ్చు. ఇలాంటి ప్రతికూల భావాలకు మనసు స్పందించే తీరును సమన్వయం చేసుకోవటమే భావోద్వేగా నైపుణ్యం.అంటే భావాలను అర్థం చేసుకొని వాటిని సమర్థంగా అదుపులో ఉంచుకోవడం. స్వీయ చైతన్యం కలిగి ఉండటం, జీవితంలో ఎదురయ్యే ఆటుపోట్లను ఎదుర్కొనే సామర్థ్యము దీనిలోని భాగమే. ఇది మానసిక ఆరోగ్యం మీదే కాదు శారీరక ఆరోగ్యం మీద ప్రభావం చూపుతుంది. మనం ఆయుష్షును చాలా వరకు శారీరక ఆరోగ్యంతోనే ముడిపెట్టి చూస్తుంటాం. కానీ మానసిక ఆరోగ్యం కూడా గణనీయమైన పాత్ర పోషిస్తుంది. మానసికంగా బాగున్నవారు మరింత ఎక్కువ కాలం హాయిగా జీవించే అవకాశం ఉన్నట్టు పరిశోధనలు తెలియజేస్తున్నాయి. ఇందులో భావోద్వేగాలను అదుపులో పెట్టుకునే నైపుణ్యం అడుగడుగునా సాయం చేస్తుంది. ఇంతకీ ఇది ఎలా ఆయుష్షను పెంచుతుందంటే.. **"ఒత్తిడికి దూరం"** భావోద్వేగాల అదుపుతో కార్టీ జోల్ వంటి ఒత్తిడి హార్మోన్ల మోతాదులు ప్రభావాలు తగ్గుతాయి. ఫలితంగా కొంగుబాటు, ఆందోళన, భయాల వంటివి తగ్గుముఖం పడతాయి. ఇది గుండె, మెదడు వంటి కీలక అవయవాలకు మేలు చేస్తుంది. వాటికి గురయ్యేవారికి గుండెపోటు, పక్షవాతం ముప్పులు ఆరు రెట్లు ఎక్కువ. భావోద్వేగాల అదుపుతో వీటి ముప్పు తగ్గుతుంది. ఇలా ఆయుర్దాయము పెరుగుతుంది!. లి"రోగనిరోధక బలం"లి .. మానసిక దృఢత్వంతో రోగనిరోధక వ్యవస్థ కూడా మెరుగవుతుంది. వీరిలో యాంటీ బాడీలను తయారు చేసే టీ కణాల వంటివి చురుకుగా పనిచేస్తాయి. అందువల్ల బ్యాక్టీరియా, వైరల్ ఇన్ఫెక్షన్ల ముప్పు తక్కువ. ఇన్ఫెక్షన్లు దాడి చేసిన సమర్థంగా ఎదుర్కొన గలుగుతారు. శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉన్నవారు జబ్బుల నుంచి 1.14 రెట్లు ఎక్కువ వేగంగా కోరుకు న్నట్టు అధ్యయనాలు చెప్తున్నాయి. సర్దుబాటు సామర్థ్యం భావోద్వేగా నైపుణ్యం మూలంగా ఇతరులతో సర్దుకుపోయే స్వభావం మెరుగవుతుంది. దీంతో ఇంటా, బయటా కలివిడితనం ఇనుమడుస్తుంది .కుటుంబ స్నేహ, సంబంధా లు పెరుగుతాయి. ఉద్యోగ, వృత్తి, వ్యాపారాల్లో రాణించడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయి. ఆర్థికంగానూ వృద్ధి సాధిస్తారు. ఇవి మరింత మానసిక దృత్వానికి తోడ్పడతాయి. ఇలా ఇదొక సానుకూల వలయంగా ఏర్పడి ప్రయోజనం కలిగిస్తుంది. మనిషి జీవనశైలిలో జాగ్రత్తలతో మానసికంగా బాగున్నవారు, వ్యాయామం ఆరోగ్య కరమైన ఆహారం తినటం వంటి మంచి జీవనశైలిని పాటిస్తుంటారు. ఇది మొత్తంగా ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. అందుకే "ఆయుషుకు మూల రహస్యం మన మనసులోనే ఉందని" అనేక అధ్యయనాలు వెల్లడిస్తు న్నాయి. కాబట్టి మనసు ఒక ఆయుధం అనేది పాత మాట, మనిషికి ఔషధం అనేది కొత్త బాటగా మార్చుకుందాం.. ప్రశాంత మనసుతో సంపూర్ణంగా జీవిద్దాం.



మేకిరి దామోదర్
సామాజిక విశ్లేషకులు
వరంగల్ 9573666650

# రాజ్యం ప్రజాహింసకు పాల్పడితే

## ఫ్రెంచ్ విప్లవం నుండి ప్రజాస్వామ్య పాఠాలు



రాజ్యం ప్రజాహింస రాజకీయాలకు పాల్పడితే, ఫ్రెంచ్ విప్లవం ఒక ప్రధాన ఉదాహరణగా నిలుస్తుంది. 1789లో ఎస్టేట్స్ జనరల్ సమావేశంతో ప్రారంభమై, 1799లో నెపోలియన్ బోనపార్టే నేతృత్వంలోని 18 బ్రుమైర్ తిరుగుబాటుతో ముగిసిన ఫ్రెంచ్ విప్లవం, ఫ్రాన్స్‌లో రాజకీయ, సామాజిక మార్పులకు నాంది పలికింది. ఈ విప్లవం ఉదారవాద ప్రజాస్వామ్య సూత్రాలను స్థాపించి, ఆధునిక ఫ్రెంచ్ రాజకీయ చర్చకు పునాది వేసింది. బాస్టిల్ దాడి (జూలై 14, 1789), ఫ్యూడలిజం రద్దు, కాథలిక్ చర్చిపై రాజ్య నియంత్రణ, హక్కుల ప్రకటన వంటివి దీని ముఖ్య ఘట్టాలు. ఆర్థిక సంక్షోభం, సామాజిక అసమానతలు, రాజకీయ వైఫల్యాలు విప్లవానికి కారణాలుగా నిలిచాయి. థర్డ్ ఎస్టేట్ జాతీయ అసెంబ్లీగా ఏర్పడి, 1792లో రాచరికాన్ని రద్దు చేసి, ఫ్రెంచ్ ఫస్ట్ రిపబ్లిక్‌ను స్థాపించింది. లూయిస్ 16 ఉరితీత (1793), టెర్రర్ పాలనలో 16,000 మంది మరణాలు, డైరెక్టరీ ఏర్పాటు, చివరకు కాన్సులేట్ స్థాపనతో విప్లవం ముగిసింది.

ప్రజాస్వామ్య పాలనలో విధానపరమైన ప్రకటనలు, సంస్కరణలు, ప్రభుత్వ లోపాల ప్రక్షాళన ఏకకాలంలో జరగాలి. గురజాడ అప్పారావు "దేశమంటే మట్టి కాదోయ్, దేశమంటే మనుషులోయ్" అన్న మాటలు దేశానికి ప్రజలే ఆధారమని నొక్కి చెబుతాయి. అయితే, ప్రస్తుత పాలనలు ప్రజలను కన్న బిడ్డలవలె చూడక, హింసకు ప్రేరేపించడం, ప్రశ్నించే గొంతులను నిర్బంధించడం, నిర్దోషులను దశాబ్దాలపాటు శిక్షించడం వంటి దుర్మార్గాలకు పాల్పడుతున్నాయి. ప్రజల ప్రయోజనాల కోసం విధానాలు రూపొందిం చాల్సిన ప్రభుత్వాలు అధికార దుర్వినియోగంలో మునిగి, సామాజిక-ఆర్థిక రంగాలను నిర్లక్ష్యం చేస్తున్నాయి. చదువుకున్నవారికి ఉన్నత పదవులు దక్కక, చదువు లేనివారు అధికారులను నడిపిస్తున్న ఈ వైరుధ్యం దేశంలో వైఫల్యంగా కొనసాగుతోంది. ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు మంత్రుల వెంట పరిగెత్తడం, ప్రభుత్వ సౌకర్యాలను దుర్వినియోగం చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం. ప్రజలు తమ ప్రతినిధులను రాజ్యాంగబద్ధంగా ఎన్నుకున్న ప్పటికీ, పాలకులు ప్రజలను ప్రభువులుగా చూడాల్సిన సంస్కారం లోపి స్తోం ది. వాగ్దానాలు, రాయితీల పేరుతో ప్రజలను అనామకులుగా, అవివేకులుగా చేసి, గౌరవప్రదమైన జీవితాన్ని అందించకపోవడం నీచమైన పాలనా విధానం.

ప్రజలు కొత్త ప్రభుత్వాలను ఆశతో, ఆకాంక్షలతో ఎన్నుకుంటారు. తమ సమస్యలు పరిష్కరించబడతాయని, రాజ్యాంగబద్ధ హక్కులు కాపాడబడతాయని, సమానత్వం, న్యాయం వంటి విలువలు నెరవేరతాయని ఆశిస్తారు. ఈ ఆశలు సాంకేతికంగా అర్థం కాకపోయినా, ప్రజలు తమ చైతన్యంతో ప్రశ్నించే విధానం ద్వారా తమ హక్కులను కోరుకుంటారు. గత ప్రభుత్వాల తప్పిదాలను సవరించుకోవడం, సంస్కరణలు చేపట్టడం ద్వారా ప్రజాకర్షక పాలన సాధ్యమవుతుంది. కానీ, గతానికంటే దారుణంగా పాలించే ప్రభుత్వాలను ప్రజలు తిరస్కరిస్తారు, చీత్కరిస్తారు, ఓడిస్తారు. ప్రభుత్వాలు అధికార దుర్వినియోగానికి పాల్పడితే, కొత్త ప్రభుత్వాలు ఆ లోపాలను సవరించుకోవాలి. అత్యవసర రంగాలకు ప్రాధాన్యత ఇవ్వడం, శాశ్వత ప్రణాళికలను రూపొందించడం అవసరం. కానీ, హామీలను నెరవేర్చకుండా భవిష్యత్తు కోసం బాటలు వేస్తున్నామని చెప్పడం ప్రజలు సహించరు. కోట్లాది రూపాయల అప్పులు చేస్తూ, సంపన్న వర్గాలు, పారిశ్రామికవేత్తలకు ఊడిగం చేసే నిర్ణయాలు తీసుకోవడం, సామాన్యుల జీవన సమస్యలను దాటవేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం.

భూసంస్కరణల ద్వారా భూమిలేని పేదలకు భూములు పంచాలి. ఉద్యోగ అవకాశాలు, స్వయం ఉపాధి పథకాలను విస్తృతంగా అమలు చేయడం ద్వారా చిన్న వ్యాపారులు, కూలీలు, వీధి వ్యాపారుల జీవితాలను మెరుగుపరచాలి. రాజ్యాంగ ఆదేశిక సూత్రాల ప్రకారం, సంపద కొందరి చేతుల్లో కేంద్రీకృతం కాకుండా, సమసమాజం నిర్మాణం కోసం ప్రభుత్వాలు కృషి చేయాలి. అయితే, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయడం, రైతులు, కార్మికుల హక్కులను అణచివేయడం, మానవ హక్కుల కార్యకర్తలను జైల్లో బంధించడం వంటి చర్యలు ప్రజావ్యతిరేక విధానాలకు నిదర్శనం. చట్టసభల్లో ప్రశ్నించే వారిని బహిష్కరించడం, నేరస్తులను శిక్షించకుండా సామాన్యులను జైళ్లలో మగ్గనివ్వడం న్యాయవ్యవస్థ వైఫల్యాన్ని తెలియజేస్తుంది. ప్రజాప్రయోజనాలకు కట్టుబడి, లోపాలను సవరించుకునే ప్రభుత్వమే నిజమైన ప్రజాస్వామ్య ప్రభుత్వం. రాజ్యాంగాన్ని కాపాడక, ప్రశ్నించే హక్కులను హరించే, న్యాయవ్యవస్థను దుర్వినియోగం చేసే ప్రభుత్వాలు ప్రజావ్యతిరేకమవుతాయి.

మేధావులు, బుద్ధిజీవులు ఈ అంశాలపై స్పష్టమైన వైఖరితో పోరాడుతూ, ప్రజలకు చైతన్యాన్ని అందిస్తున్నారు. అయినప్పటికీ, పాలకులు తమ తప్పిదాలను అంగీకరించడం లేదు, సవరించుకోవడం అంతకన్నా లేదు. ప్రజలు కూడా రాజ్యాంగబద్ధ హక్కుల కోసం ఉద్యమించాల్సిన అవసరం ఉంది. అధికార దాహం, అవినీతిలో మునిగిన పాలకులు ప్రజాధనాన్ని కొల్లగొడుతున్నారు. ఎన్ని విచారణ సంస్థలు ఉన్నప్పటికీ, నేరస్తులకు శిక్ష పడడం లేదు. చట్టసభల్లో నేరస్తులు సభ్యులుగా కొనసాగుతుంటే, సామాన్యులు చేయని నేరాలకు జైళ్లలో మగ్గుతున్నారు. ఈ దుష్పరిపాలన, న్యాయవ్యవస్థ వైఫల్యం దేశాన్ని అంధకారంలోకి నెట్టివేస్తోంది. ప్రభుత్వాలు ఇప్పటికైనా ఆలోచించి, ప్రజా చైతన్యాన్ని గౌరవించాలి. రాజ్యం ప్రజల కోసమే పనిచేయాలి. పెట్టుబడిదారీ వ్యవస్థకు ఎర్ర తివాచీ పరిచి, సామాన్యులను నిర్లక్ష్యం చేస్తే, ప్రజా తిరుగుబాటు అనివార్యం.



డాక్టర్ రక్కిరెడ్డి ఆదిరెడ్డి
కాకతీయ విశ్వవిద్యాలయం

# మోడీ మాయాజాలంలో.. భారతదేశం

### ప్రపంచంలోనే అత్యంత అసమాన దేశాలలో ఒకటిగానూ ప్రపంచంలో 4వ అత్యంత సమాన దేశంగా ఎలా మారింది




ఉన్నారని వెల్లడించింది. అందరికీ తెలిసినట్లు గా, మోడీ పాలన యొక్క ఒక దశాబ్దం భారతీయ కార్పొరేట్ బిలియనీర్ల సంపదలో పది రెట్లు పెరిగింది. ఆదాయం మరియు సంపదలో ఈ భారీ వ్యత్యాసం భారతదేశాన్ని ప్రపంచం లోని " మొత్తం పేదలలో" 50% పైగా ఉన్న దేశంగా, "ప్రపంచ పేదరికం యొక్క కోట"గా మార్చే కీలక అంశాలలో ఒకటిగా ఉన్నది. ఎందుకంటే పేదరికం మరియు అసమానతలు విడదీయరానివి. ఇది ప్రత్యేకంగా భారతీయ పరిస్థితి మాత్రమే కాదుబీ నయా ఉదారవాదం కింద ఉన్న ఒక ప్రపంచ దృగ్విషయం. ఎందుకంటే, 2025 ఫిబ్రవరిలో "ఆక్స్‌ఫామ్" నివేదించిన ట్లుగా, తీవ్రమవుతున్న మితవాద కార్పొరేటిజం ప్రపంచ జనాభాలో 44% మందిని ప్రపంచ బ్యాంక్ నిర్వచించిన పేదరిక రేఖకు దిగువకు నెట్టివేసింది, అయితే ప్రపంచ సంపదలో 45% అత్యంత ధనవంతులైన 1% మందిచే నియంత్రించబడుతుంది.

నిస్సందేహంగా, మోడీ పాలన ప్రపంచ బ్యాంక్ అధ్యయనాన్ని ప్రశంసిస్తుండగా, ఇది "ఆక్స్‌ఫామ్"కు వ్యతిరేకంగానూ, వైరుధ్యంతో కూడుకొని ఉంది.ఇది వివిధ వనరుల ద్వారా నిధులు సమకూర్చబడిన మరియు 70కి పైగా దేశాలలో పనిచేస్తున్న ఒక ప్రపంచ ప్రభుత్వేతరుల సంస్థల సమాఖ్య. "ఆక్స్‌ఫామ్" ద్వారా వెల్లడైన నివేదికలు భారతదేశంలో మాత్రమే కాకుండా, సామ్రాజ్యవాద దేశాలలో కూడా ప్రభుత్వాలకు తలనొప్పిగా ఉన్నాయి.ఎందుకంటే అవి ఆతిథ్య దేశం యొక్క వాదనలను మరియు సామాజిక-ఆర్థిక వాస్తవాలకు సంబంధించిన ప్రతికూల వాస్తవాలపై "విధ్వస్త్రధారణ"ను బహిర్గతం చేస్తాయి. అలా, భారతదేశంలో కూడా, ఆక్స్‌ఫామ్ చట్టపరమైన కేసులను ఎదుర్కొంటోంది.ప్రత్యేకంగా విదేశీ విరాళాల నియంత్రణ చట్టం (విదేశీ విరాళాల నియంత్రణ చట్టం-FCRA) ఉల్లంఘన ఆరోపణలకు సంబంధించి. అయినప్పటికీ దాని నివేదికలు ఆందోళన చేస్తున్న ప్రజలచే సమర్థించబడుతున్నాయి. ఎందుకంటే అవి కాలంచెల్లిన బెంచ్‌మార్కులు మరియు లోపభూ యిష్ట అంచనాలు . తప్పుల తడకలుగా ఉన్న, అనేక మార్పులు చేయబడిన, మార్చబడిన గణాంకాలపై ఆధారపడే అధికారిక లెక్కల కంటే ఇవి నమ్మదగినవి.

వాస్తవానికి, ప్రపంచ బ్యాంక్ మరియు మోడీ పాలన రెండూ వారి మితవాద నయా ఉదారవాదానికి కట్టుబడి ఒకే తరంగదైర్ఘ్యంపై ఉన్నాయి. రెండూ భారతదేశాన్ని ప్రపంచంలో 'అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలలో' ఒకటిగా ప్రాజెక్ట్ చేస్తున్నాయి. జనాభాలో ఒక స్వల్ప ఉన్నత వర్గం మాత్రమే ఈ వృద్ధి నుండి ప్రయోజనం పొందుతుండగా, ప్రజలలో అత్యధికులు తమ ప్రాథమిక అవసరాలను కూడా తీర్చుకోవడానికి పోరాడుతున్నారు. భారతదేశంలో పేదరికం మరియు అసమానత అత్యంత అమానవీయ కుల వ్యవస్థ మరియు లింగ అసమానత ద్వారా తీవ్రమవుతుందని ప్రపంచ బ్యాంక్ అస్సలు పట్టించుకోదు. ఇది దళితులు, మహిళలు మరియు పిల్లలపై అసమాన భారాన్ని మోపుతున్నది. అందుకే గణాంకవేత్తలు ప్రజల వాస్తవ అనుభవాన్ని చిత్రీకరించడంలో మరియు అంతర్లీన సామాజిక-ఆర్థిక బహిష్కరణను బయటపెట్టడంలో విఫలమవుతున్నారు. ఈ సందర్భంలో, ఆదాయం మరియు సంపద కంటే వినియోగంపై ప్రపంచ బ్యాంక్ యొక్క ప్రాధాన్యత మరింత సమస్యాత్మకమైనది. పేదరిక కొలత యొక్క పద్ధతిని పావర్టీ అండ్ ఇనీక్వాలిటీ ప్లాట్‌ఫాం వంటి కొత్త సాధనాలను ఉపయోగించి అప్‌డేట్ చేస్తున్నామని పేర్కొన్నప్పటికీ, అధికారిక వనరుల నుండి డేటాపై ప్రపంచ బ్యాంక్ పై ఆధారపడటం ఈ విషయంలో ఎటువంటి గుణాత్మక మెరుగుదలను తీసుకురాలేదు.

హాస్యాస్పదంగా, 2022లో, ప్రపంచ బ్యాంక్ భారతదేశంలో పేదరికం రేటు 28.1% అని పేర్కొంది. ఇప్పుడు, భారతదేశంలో భయంకరమైన పేదరికం, వంచన మరియు అసమానత స్థాయిలను కప్పిపుచ్చుతూ, 2014లో 142వ స్థానం నుండి 2020లో 63వ స్థానానికి మారిన ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ర్యాంకింగ్‌ను మెరుగుపరచడానికి మోడీ ప్రభుత్వం చేసిన నిజాయితీ ప్రయత్నాలకు ప్రపంచ బ్యాంక్ గొప్ప ప్రశంసలను కురిపించింది. 2021లో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ఇండెక్స్‌ను నిలిపివేసిన తర్వాత, ఇప్పుడు ప్రపంచ బ్యాంక్ డూయింగ్ బిజినెస్ రిపోర్ట్ మరియు బిజినెస్ ఎనేబులింగ్ ఎన్విరాన్‌మెంట్ అనే కొత్త విధానాన్ని స్వీకరించింది, దీని ప్రకారం పెట్టుబడిదారుల-స్నేహపూర్వక చర్యలను అమలు చేయడంలో భారత ప్రభుత్వం అగ్రశ్రేణి దేశం. ఈ ప్రక్రియలో, వేగంగా తగ్గుతున్న పేదరికంపై తాజా ప్రపంచ బ్యాంక్ నివేదిక భారతదేశం యొక్క గులాబీ చిత్రాన్ని ఇవ్వడానికి మరియు పేదరిక నిర్మూలనలో ప్రభుత్వ ప్రయత్నాలను ప్రశంసించడానికి ఉద్దేశించబడింది.

వినియోగ అసమానతలను తక్కువగా అంచనా వేయడానికి దారితీసే "నమూనా మరియు డేటా పరిమితులు" ఉన్నాయని ప్రపంచ బ్యాంక్ నివేదిక అంగీకరించినప్పటికీ, దాని నివేదిక సారాంశంలో భారతదేశం ప్రపంచంలో "నాల్గవ అత్యంత సమానమైన" దేశం అనే వాదన చుట్టూ ప్రచార యుద్ధాన్ని ప్రారంభించడానికి మోడీ పాలనకు ఒక దైవదత్త అవకాశాన్ని ఇచ్చింది. ప్రధాన ప్రతిపక్ష పార్టీ కాంగ్రెస్ మోడీ పాలన యొక్క వాదనను "మోసపూరితమైనదిగానూ" "ఆశ్చర్యకరంగానూ వాస్తవాలకు దూరంగా ఉన్నది" అని సరిగ్గా ఎత్తి చూపిందిబీచూపుతున్నది. అయితే కాంగ్రెస్ 1990ల ప్రారంభంలో పీవీ నరసింహా రావు-మన్మోహన్ పాలన పూర్తిగా నెహ్రూవియన్ నమూనాని వదిలిపెట్టి, నయా ఉదారవాద ప్రపంచీకరణను స్వీకరించడమే కాకుండా, బాబ్రీ మసీదును కూల్చివేసిన సంఘీ గూండాలకు భద్రత కల్పించిందని స్వయం విమర్శనాత్మకంగా అంగీకరించాలి.ఇవి కార్పొరేట్-హిందూత్వ ప్రాజెక్టులో కీలకమైన మైలురాళ్ళు.


అయితే, అత్యంత ఆశ్చర్యకరమైన రాజకీయ దాడి ,దెబ్బ కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ నుండి వచ్చింది.నాగ్‌పూర్‌లో జూలై 5న జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన పెరుగుతున్న పేదల సంఖ్య మరియు ధనవంతుల చేతిలో అనూహ్య సంపద కేంద్రీకరణపై ఆందోళన వ్యక్తం చేశారు. విడ్డూరం ఏమిటంటే, ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో విడుదలైన సమయంలో, మోడీ ట్రినిడాడ్ మరియు టొబాగోలో ప్రపంచ బ్యాంక్ నివేదికను హైలైట్ చేస్తూ, తన పాలనలో భారతదేశం 250 మిలియన్ల మందికి పైగా ప్రజలను తీవ్ర పేదరికం నుండి బయటపడిందని పేర్కొంటున్న సమయంలో గడ్కరీ ఈ ప్రకటన చేశారు! మోడీ మంత్రివర్గంలో "ఆర్ఎస్ఎస్ మనిషి రిజర్వ్‌లో" అని పిలవబడే గడ్కరీ అభిప్రాయం, ప్రపంచ బ్యాంక్ నివేదికపై ఆధారపడిన నిరాధార ప్రచారంపై పాలక వర్గంలో ఉన్న వైరుధ్యాలకు నిదర్శనం అనడంలో సందేహం లేదు!



పి.జె. జేమ్స్,
ప్రధాన కార్యదర్శి,
సీపీఐ(ఎంఎల్) రెడ్ స్టార్, న్యూఢిల్లీ,

తెలుగు స్వేచ్ఛానుసరణ:
కొల్లిపర వెంకటేశ్వరరావు,
కేంద్ర కమిటీ సభ్యుడు సిపిఐ (ఎమ్.ఎల్) రెడ్ స్టార్.,
9392325652.

# కవితా శరధి-దాశరధి



నిద్రాణమైన తెలంగాణను జాగృతం చేసిన వైతాళికులలో దాశరథి కృష్ణమాచార్య ఒకరు. నిజాం నిరంకుశత్వానికి గ్రామాలలో అతని తాబేదారులైన దొరల దోపిడీ రాపిడులకు వ్యతిరేకంగా సాగిన రైతాంగ సాయుధ పోరాటంలో ప్రత్యక్షంగా పాల్గొని తన కలాన్ని కరవాలంగా ఝుళిపించిన కవి వీరుడు దాశరథి. మహబూబాబాద్ జిల్లా చిన్న గూడూరు అనే గ్రామంలో తేదీ 22.7. 1925న జన్మించిన దాశరథి విద్యాభ్యాసం ఖమ్మంలోను ఆ పైన ఉస్మానియా విశ్వవిద్యాలయంలోనూ సాగింది. సంప్రదాయ కుటుంబంలో జన్మించిన దాశరథికి చిన్నప్పటి నుండే సంస్కృతం కొట్టిన పిండి. తండ్రి వెంకటాచార్యులు తెలుగు మాట్లాడి తే మైల పడిపోతానేమో అన్న భయంతో సంస్కృతంలోనే మాట్లాడే వారట. అటువంటి కుటుంబంలో జన్మించిన దాశరథి ఆంగ్ల సాహిత్యాన్ని ప్రధానాంశంగా తీసుకొని ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి పట్టభద్రులయ్యారు. సంస్కృతం, తెలుగు, ఉర్దూ, మొదలైన భాషల్లో మంచి పండితులు. సంప్రదాయ కుటుంబంలో జన్మించిన దాశరథి నిజాం నిరంకుశత్వానికి, వ్యతిరేకంగా తిరుగుబాటు జెండాను ఎగరవేయడం గొప్ప విషయం. దాశరథి రచనల్లో అగ్ని ధార, రుద్రవీణ, మహాంద్రోదయం, పునర్నవం, అమృతాభిషేకం, కవితా పుష్పకం, నవమి, నవ మంజరి, దాశరథి శతకం, తిమిరంతో సమరం, ఆలోచనాలోచనాలు, మహా బోధి, నేత్రపర్వం, జ్వాలాతోరణం మొదలైన రచనలు చేశారు. దాశరథి రచించిన కవితా పుష్పకానికి ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ అవార్డు లభించగా 1977లో తిమిరంతో సమరానికి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు లభించింది. అలాగే గాలిబ్ గీతాలకు ఉత్తమ అనువాద రచనగా పురస్కారం లభించింది. నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాడటం వలన దాశరథి దుర్భరమైన జైలు జీవితాన్ని అనుభవించాడు. దేశభక్తులైన పోరాటయోధులందరినీ నిజామాబాద్ జిల్లా జైలులో బంధించేవారు.ఆ రోజుల్లో నిజామాబాద్ జైలును బొందలగడ్డగా భావించేవారు. అక్కడే వట్టికోట ఆల్వార్ స్వామి ఉండేవారు."ఓ నిజాము పిశాచమా కానరాడు నిన్ను పోలిన రాజు మాకెన్నడేనీ, తీగలను తెంపి అగ్నిలో దింపినావు, నా తెలంగాణ కోటి రత్నాల వీణ" అని దాశరథి గర్జించాడు. ఈ పద్యాన్ని జైలు గోడలపై చూసి అధికారులు చెరిపేసేవారు. వట్టి కోట ఆల్వార్ స్వామి కావాలని మళ్లీ మళ్లీ అదే పద్యాన్ని గోడలపై రాసేవాడు. దాశరథి జైలులో ఉన్నప్పుడు కలం కాగితం లేకపోయినా మనసులో అల్లుకున్న పద్యాలే తదనంతర కాలంలో అగ్ని ధార, రుద్రవీణ కావ్యాలుగా వెలువడి తెలంగాణ ప్రజలలో సెగను రగిలించాయి."ప్రాణము... ముసలి నక్కకు రాచరికమ్ము దక్కునే" వద్దంటే గద్దెనెక్కి పెద్దరికం చేస్తావా అని అక్షర అస్త్రాలను సంధించాడు. దాశరథి జైలులో ఉన్నప్పుడే తేదీ 11.1.1948న నిజామాబాద్ జైల్లో రజాకర్లు నిరాయుధులైన సత్యాగ్రహు లపై పాశ వికంగా దాడి చేశారు. ఆ దాడిలో దాశరథికి డొక్కలో దెబ్బ తగలడం వల్ల నోటి వెంట నెత్తురు కక్కుకున్నారు. అలాగే ఖైదీలకు అందించే ఆహారంలో గోధుమ పిండిలో సిమెంటు కలిపి రొట్టెలు చేసి ఇచ్చేవారు. దాంతో ఆయన జీర్ణకోశం దెబ్బతిన్నది. యాత్రా స్మృతిలో దాశరథి రాసిన ఇలాంటి అనుభవాలను చదివినప్పుడు ఒళ్ళు గగుర్పాటు కలుగుతుంది."అనాదిగా సాగుతోంది, అనంత సంగ్రామం, అనాథుడికి ఆగర్భ శ్రీమంతుడికి"మధ్య అన్న చారిత్రక సత్యాన్ని చాటారు. అందుకే శ్రమజీవుల రక్త ధార జలం కన్నా పలచనైంది అని వారి శ్రమను దోపిడి చేసే వర్గాలను ఎత్తిపొడిచారు. ఆయన గొప్ప మానవతావాది. చింతల తోపులో కురియు చిన్కులకున్ తడి ముద్ద యయిన బా, లెంత యోడిన్ శయించు పసి రెక్కల మొగ్గనుబోని బిడ్డకున్, బొంతలు లేవు కప్పుటకు బొందిదహిమంబయి పోవు నేమో వా,యింతు ను రుద్రవీణపయి నించుక వెచ్చని అగ్ని గీతముల్ అని చాటాడు. శిలను శిల్పంగా చెక్కే శిల్పి వైభవాన్ని వర్ణిస్తూ నినుగని కొండలన్నీ... బ్రహ్మవు శిల్పి కులావతం సమా అని కీర్తించాడు. నిత్యం తొక్కే రాళ్లనే మొక్కే దేవుళ్ళుగా మార్చే ఘనత శిల్పికే ఉంది. తెలంగాణ పట్ల దాశరధికి పట్టరాని అభిమానం. దాంతో"నను గని పెంచినట్టి కరుణామయి నా తెలంగాణ, అలాగే నాటికి నేటికి తెలుగు నాటికి వెచ్చదనమ్ములూదితిన్ అని వేనోళ్ల చాటుకున్నాడు.


భూమి కోసం,భుక్తి కోసం, విముక్తి కోసం సాగిన పోరాటంలో వీరోచితంగా పాల్గొన్న దాశరథి తర్వాతి కాలంలో ఆకాశవాణి హైదరాబాద్, మద్రాస్ కేంద్రాలలో పనిచేశారు. ఆయన మద్రాసులో ఉన్న కాలంలోనే సినీ రంగంతో పరిచయం కలగడం సినిమాలకు పాటలు రాయడం మొదలైంది. 1961లో ఆత్రేయ తీసిన వాగ్దానం సినిమాకై"నా కంటి పాపలో నిలిచిపోరా, నీ వెంట లోకాలు గెలువ నీరా,"అనే పాటతో ఆయన సినీ గీత రచనా ప్రస్థానం మొదలైంది. అక్కడితో ఆగకుండా 1961-1978 మధ్యకాలంలో ఆయన రాసిన నీవులేక వీణ పలుకలేనన్నది, గోదారి గట్టుంది గట్టుమీద పిట్టుంది, అన్నా! నీ అనురాగం ఎన్నో జన్మల పుణ్యఫలం, ఏదివిలో విరిసిన పారిజాతమో, తిరుమల మందిర సుందర మొదలైన పాటలన్నీ ఆయన కలం నుంచి జాలువారిన రసగంగలే అని చెప్పవచ్చు. అలాగే తెలుగు సినిమాలో వీణ పాటలంటే దాశరథిదే పేటెంట్. తెలుగు చలనచిత్ర రంగంలో గీత రచయితగా పేరు వచ్చిన సందర్భంలోనే రాజకీయ ప్రేరేపితంగా ఉన్నట్టుండి ఆయనను గౌహతికి బదిలీ చేశారు. తరువాత బదిలీ నిర్ణయం ఆగిపోయిన తిరిగి అక్కడ ఆయనకు అవకాశం రాకపోవడంతో రాజీపడక ఆత్మాభిమానంతో ఉద్యోగానికి రాజీనామా చేశారు. అనుకున్నట్లుగా సినిమా అవకాశాలు రాకపోవడం, ఉద్యోగం కోల్పోవడంతో ఆయన జీవన సమరాన్ని ఎదుర్కొన్నారు. ఈ లోగా 1977లో దాశరథిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆస్థాన కవిగా నియమించింది. తెలంగాణను పంచప్రాణాలుగా భావించిన దాశరథి అంతకు మునుపు 1969 లో వచ్చిన ప్రత్యేక తెలంగాణ తొలి ఉద్యమాన్ని వ్యతిరేకిస్తూ సమైక్యాంధ్రను బలంగా కోరుకున్నారు. ఇవన్నీ ఆయన చిత్తశుద్ధిని ప్రశ్నించకపోయినా విమర్శకు అవకాశం ఇచ్చాయి.1983 లో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆస్థాన పదవులను తొలగించింది. "గాయపడిన కవి గుండెల్లో రాయబడని కావ్యాలెన్నో." అన్న అన్న దాశరథి వాక్యాలను ఇక్కడ అన్వయించుకోవచ్చు. ఈ లోగా 5.11.1987న దాశరథి కన్నుమూశారు.

తెలంగాణ మలి ఉద్యమం పుంజుకున్న తరువాత ఆయన రాసిన"నా తెలంగాణ కోటి రత్నాల వీణ"జనసూక్తమై నిలిచింది. ప్రతి వేదికపై ఆయన రాసిన"ఆ చల్లని సముద్ర గర్భం దాచిన బడబానల మెంతో"అనే గేయం విస్తృత ప్రచారం పొందింది. జెండా ఒక్కటే మూడు వన్నెలది, అని భారతమాతను కీర్తించాడు. కాపయ్య నాయకుని శౌర్యానికి నీరాజనం పట్టాడు. తైలాలు లేకుండా వెలిగేటి దీపం, విద్యుత్తు లేకుండా వెలిసేటి దీపం అంటూ స్నేహగీతిని పాడాడు. ప్రతీది సులభమ్ముగా సాధ్యపడదు లెమ్ము, నరుడు నరుడు అవుట ఎంతో దుష్కరము సుమ్ము అని గాలిబ్ గీతాలను అనువదించాడు. బాల సాహిత్యాన్ని సృష్టించాడు. ఆంధ్ర విశ్వవిద్యాలయం కళాప్రపూర్ణ బిరుదంతో సత్కరించగా 1976లో ఆగ్రా విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్ ను ప్రధానం చేసింది. డాక్టర్ చందూరి హైమావతి దాశరథి కవిత్వం- సవిమర్శక పరిశీలన అనే అంశంపై పరిశోధన చేసి డాక్టరేట్ డిగ్రీని అందుకుంది. దాశరథి శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకొని తెలంగాణ సాహిత్య అకాడమీ ",పునాస" ప్రత్యేక సంచికను వెలువరించింది. అలాగే గత సంవత్సరం నుంచి ప్రతి శనివారం తెలంగాణ సాహిత్య అకాడమీ, భాషా చైతన్య సమితి దాశరథి సాహిత్యం పై ప్రసంగపరంపరను ఏర్పాటు చేసింది. ఇటీవల కేంద్ర సాహిత్య అకాడమీ, తెలంగాణ సారస్వత పరిషత్తు వంటి సంస్థలు సదస్సులు నిర్వహించాయి. దాశరథి జన్మస్థలం చిన్నగూడూరులో ఆయన ఇంటి స్థలాన్ని స్మారక గ్రంథాలయంగా ఏర్పాటు చేయాలి. ఆయన జయంతి ఉత్సవాలను ఏటా ప్రభుత్వమే నిర్వహించాలి. అలభ్యంగా, అముద్రితంగా ఉన్న ఆయన సాహిత్యాన్ని పునర్ముద్రించాలి. రాజ్యాన్ని ప్రశ్నించే వారికి ఆయన కవిత్వం ఒక ఆయుధం. జాతిని జాగృత పరిచేవాడు వైతాళికుడు. అందుకు మారుపేరు దాశరథి.



డాక్టర్ శంకరమంచి శ్యాంప్రసాద్
99 891 48 305

# పేరుకే ఫ్రెష్.. పండ్ల ప్యాకేజీలో పురుగులు




**శంకర్ పల్లి జూలై 20(జనం సాక్షి)**

రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి మండలం మోకిలా గ్రామంలో కే పీ ఎన్ ఫ్రెష్ పండ్ల దుకాణంలో శనివారం రాత్రి పండు కొనుగోలు చేసుకునేందుకు రాగా పండ్ల ప్యాకెట్ లో పురుగులు వచ్చాయని బాధితులు బద్దం ప్రశాంత్ రెడ్డి ,అరవింద్ రెడ్డి ఆరోపించారు. మోకిల గ్రామంలోని కేపీఎన్ ఫ్రెష్ పండ్లు,కూరగాయల దుకాణంలో శనివారం రాత్రి పండ్లు కొనుగోలు చేసేందుకు వెళ్లామని తెలిపారు.పండ్ల ప్యాకేజీలో పురుగులు ఉండడంతో నిర్వాహకులను ప్రశ్నించగా సంబంధం లేని సమాధానం చెప్పారని తెలిపారు.గతంలో కూడా ఇలాంటి సంఘటనలు ఎన్నో చోటు చేసుకున్నప్పటికీ సంబంధిత అధికారులు ఎవరూ పట్టించుకోలేదని బాధితులు ఆరోపిస్తున్నారు.కే పీ ఎన్ సూపర్ మార్కెట్ నిర్వాహకులకు ప్రశ్నించగా వారు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగాసమాధానం చెప్పారని ఎవరికి చెప్పకుంటారో చెప్పుకోండి అంటూ సమాధానం చెప్పారని వారు పేర్కొన్నారు.పండ్లు ఫ్రెష్ గా ఉంటాయనే ఉద్దేశంతో ఇక్కడ కొనుగోలు చేసేందుకు రాగా పండ్లలో పురుగులు రావడం ఆందోళన కలిగిస్తుందని తెలిపారు.మార్కెట్లలో ఏ సరుకు కొనాలన్నా కల్తీయే దొరుకుతుందని అలాంటిది పండ్లల్లో కూడా పురుగులు కనిపించడం ఎవరికి చెప్పుకోవాలో కూడా తెలియడం లేదని వినియోగదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**జాడ లేని ఫుడ్ సెక్యూరిటీ అధికారులు**

శంకర్ పల్లి మున్సిపాలిటీ మరియు మండలం పరిధి రోజురోజుకు విస్తరిస్తూ ఉంది. కొత్త కొత్త సూపర్ మార్కెట్లు ఏర్పాటవుతున్నాయి. సూపర్ మార్కెట్లలో వివిధ రకాల కిరాణా,పండ్లు కూరగాయలు ఇతరత్రా వస్తువులతో పెద్దపెద్ద ఆకర్షణీయమైన బోర్డులతో ఏర్పాటు అవుతున్నాయి. స్వచ్ఛమైన నాణ్యమైన కల్తీ లేని వస్తువులను అమ్ముతున్నామంటూ సూపర్ మార్కెట్ నిర్వాహకులు యాజమాన్యాలు పెద్దపెద్ద బోర్డులు ఏర్పాటు చేస్తున్నప్పటికీ వాటిలో నాణ్యమైన పండ్లు కూరగాయలు ఇతరత్రా వస్తువులు ఉన్నాయా లేవా అని తనిఖీ చేయాల్సిన ఫుడ్ సెక్యూరిటీ అధికారుల జాడే లేకుండా పోయింది. మునిసిపాలిటీ పరిధిలో అయితే మున్సిపల్ కమిషనర్ మరియు సిబ్బంది, ఆయా గ్రామాల పరిధిలో అయితే గ్రామపంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో తనిఖీలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**ప్రశ్నిస్తే నిర్లక్ష్యపు సమాధానం**

**బాధితుడు ప్రశాంత్ రెడ్డి టంగుటూరు**



మోకిలాలోని కేపీఎన్ ఫ్రెష్ సూపర్ మార్కెట్లో శనివారం రాత్రి పనిలో కూల్ డ్రింక్ తదితర వస్తువులు కొనుగోలు చేయడానికి వెళ్ళాము. పండ్ల ప్యాకెట్లలో పురుగులు కనిపించడంతో నిర్వాహకులను ప్రశ్నించాం.పురుగులు ఉంటే ఎలా అని ప్రశ్నించడంతో నీ ఇష్టం ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి అంటూ నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారని ఆరోపించారు.

**గాలి వానతో వచ్చాయి : సూపర్వైజర్**



పండ్ల ప్యాకెట్లలో పురుగులు వచ్చాయి అనే విషయమై కెపిఎన్ సూపర్ మార్కెట్ సూపర్వైజర్ ను వివరణ కోరగా గాలి వాన పడడంతో పురుగులు లోపలికి వచ్చి ఉంటాయని తెలిపారు. పండ్ల ప్యాకెట్లలో పురుగులు ఎలా వస్తాయని ప్రశ్నించగా సమాధానం దాటవేశారు. బాధితులు పంపిన వీడియోలను చూపించగా నా వద్ద కూడా వారు రాత్రి ఇక్కడ చేసిన హంగామా వీడియోలు కూడా ఉన్నాయి అంటూ సమాధానం ఇచ్చారు.

# మా ఆలయాలకు నిధులెందుకు.. మనమెందుకు అడుక్కోవాలి?

- బీజేపీ అధికారంలోకి వస్తే అత్యధిక నిధులిచ్చి గర్వపడేలా ఉత్సవాలు నిర్వహిస్తాం
- పాతబస్తీ వదిలి వెళ్లిన ప్రజలంతా తిరిగి రావాలని పిలుపు
- లాల్ దర్వాజ సింహవాహిని ఉత్సవాల్లో బండి సంజయ్ వ్యాఖ్యలు

**హైదరాబాద్ (జనంసాక్షి) :** "పన్నులు కట్టేది మనం. బిల్లులు కట్టేది మనం...సర్కారుకు ఖజానా చేకూర్చేది మనం. మరి మన ఆలయాల కోసం, బోనాల కోసం పైసలియ్యాలంటూ ప్రతి ఏటా బిచ్చమెత్తుకునే దుస్థితి మనకెందుకు?"అంటూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రశ్నించారు. తెలంగాణ బీజేపీ అధికారంలోకి వస్తే ఎవరినీ యాచించే అవసరమే లేకుండా బోనాల ఉత్సవాలతోపాటు హిందువుల పండుగలన్నింటికీ నిధులు కేటాయించి ప్రతి ఒక్క హిందువు గర్వించేలా ఉత్సవాలు నిర్వహిస్తామని ప్రకటించారు. టెర్రరిస్టుల బాంబు పేలుళ్లు, జిహాదీ గ్యాంగులతో ఇల్లు వాకిలి వదిలివెళ్లిన పాతబస్తీ ప్రజలంతా తిరిగి తమ సొంత ఇండ్లకు తిరిగి రావాలని పిలుపునిచ్చారు. "పాతబస్తీ వాసులారా... మీ అందరికీ అప్పీల్ చేస్తున్నా.... సింహవాహిని అమ్మవారి సాక్షిగా, భాగ్యలక్ష్మీ పాదాల సాక్షిగా మీకు అండగా నేనున్నా...పాతబస్తీ మీది. మీకే భయం అక్కర్లేదు. మీ ఇంటికి మీరు రండి. మిమ్మల్ని రక్షించే బాధ్యత మేం తీసుకుంటాం. హిందువులందరినీ ఓటు బ్యాంకుగా మార్చి హిందువుల సత్తా చాటుతాం."అంటూ భరోసా ఇచ్చారు. పాతబస్తీ బోనాల సందర్భంగా ఆదివారం ఉదయం నుండి సాయంత్రం పొద్దుపోయేదాకా బండి సంజయ్ గల్లీ గల్లీ తిరుగుతూ అమ్మవార్ల ఆలయాలను దర్శిస్తూ బోనాల ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఉదయం



మూసారాంబాగ్ పోచమ్మ బోనాల ఉత్సవాలతో ప్రారంభమైన బండి సంజయ్ యాత్ర అక్బర్ బాగ్, సైదాబాద్, కుర్మగూడ, మాదన్నపేట, రక్షాపురం, గౌలిపురా, అక్కన్నమాదన్న హరిబౌలి ఆలయాల మీదుగా భాగ్యలక్ష్మీ అమ్మవారి ఆలయం వద్దకు చేరుకున్నారు. భాగ్యలక్ష్మీ అమ్మవారి ఆలయాన్ని దర్శించుకున్న అనంతరం లాల్ దర్వాజ సింహవాహిని అమ్మవారిని దర్శించుకుని వేలాది భక్తులను ఉద్దేశించి బండి సంజయ్ ప్రసంగించారు. 'ఈ పండుగ సందర్భంగా అందరం ప్రతిజ చేద్దాం. ఈరోజు అన్ని పార్టీలు 12 శాతం ముస్లిం ఓట్లకు కక్కుర్తి పడుతున్నాయి. హిందువులంతా గంపగుత్తగా మారరనే ఉద్దేశంతో వాళ్లకు వంత పాడుతున్నాయి. ఈ తరుణంలో మనం ఏం చేస్తే తెలంగాణలో రామరాజ్యం వస్తుందో ఆలోచించాల్సిన అవసరం ప్రతి ఒక్కరికీ ఉంది' అని అన్నారు. హిందూ ఆలయాల కోసం పైసలు అడుక్కోవాల్సిన ఖర్మ హిందువులకు ఎందుకు వచ్చింది? పాతబస్తీలో పన్నులు కడుతున్నది, నల్లా బిల్లులు, కరెంట్ సహా ప్రతి బిల్లును హిందువులు చెల్లిస్తున్నరు. కానీ ఒక వర్గం మాత్రం బిల్లులు చెల్లించకుండా బెదిరిస్తున్నరు. ఈ దుస్థితి పోవాలంటే తెలంగాణలో ఏ పార్టీ అధికారంలోకి రావాలో ఆలోచించాలి. దయచేసి ప్రతి ఒక్కరూ "హిందూ ధర్మ రక్షణ కోసం, సమాజ హితం కోసం, సనాతన ధర్మం కోసం పాటు పడుతానని ఆపదొస్తే హిందువుగా ముందుకు వచ్చి యుద్ధం చేయాలని కోరుతున్నానని సంజయ్ వ్యాఖ్యానించారు.

# 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాల్సిందే..

**బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య**



**హైదరాబాద్, జూలై 20 (జనంసాక్షి) :** స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ల అమలు, కేంద్ర ప్రభుత్వం బీసీ కులగణన చేపట్టాలనే డిమాండ్‌తో భవిష్యత్తు కార్యాచరణ చర్చించడానికి ఆగస్టు 3న రాష్ట్రస్థాయి విస్తృత కార్యవర్గ సమావేశం నిర్వహించనున్నట్లు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య తెలిపారు. ఈ సమావేశానికి జిల్లా, మండల, రాష్ట్రస్థాయి ముఖ్య నాయకులు హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం జరగబోయే స్థానిక సంస్థలలో 42 శాతం బీసీ రిజర్వేషన్లపై అమలుకు తీసుకోవలసిన కార్యచరణ రూపొందించినట్లు తెలిపారు. హైదరాబాద్ విద్యానగర్‌లోని బీసీ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ.. 42 శాతం రిజర్వేషన్లు అమలు అయ్యేవరకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. రిజర్వేషన్లు పెంచడానికి న్యాయపరమైన, చట్టపరమైన, రాజ్యాంగపరమైన అవరోధాలు ఏమీ లేవని తెలిపారు. బీసీ రిజర్వేషన్ల జీవో తీయకుండా కోర్టు కొట్టి వేస్తుందని ఊహాగానాలతో పెండింగ్‌లో పెట్టారని స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉందని అన్నారు. జీవో తీసి వెంటనే ఎన్నికలు జరపవచ్చని ఏమైనా న్యాయపరమైన సమస్యలు వస్తాయని భావించినా.. సుప్రీంకోర్టుకు ఎవరైనా వెళ్లినాసరే బీసీలే కేసులు గెలిచే అవకాశం ఉందని స్పష్టం చేశారు. బీసీలందరూ ఈ రిజర్వేషన్లు కాపాడుకోవడానికి పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధంగా ఉండాలని కోరారు.

# ఆగస్ట్ 19న ఓయూ స్నాతకోత్సవం

**ముఖ్యఅతిథిగా ఇస్రో ఛైర్మన్ నారాయణన్**



**హైదరాబాద్ (జనంసాక్షి) :** ప్రతిష్టాత్మక ఉస్మానియా యూనివర్సిటీ 84వ స్నాతకోత్సవాన్ని వచ్చేనెల 19న నిర్వహించనున్నారు. దీనికి ముఖ్య అతిథిగా ఇస్రో ఛైర్మన్ డాక్టర్ వి నారాయణ హాజరై స్నాతకోత్సవ ఉపన్యాసాన్ని వెలువరించనున్నారు. ఈ వేడుకకు రాష్ట్ర గవర్నర్, వర్సిటీ ఛాన్సలర్ జిష్ణు దేవ్ వర్మ అధ్యక్షత వహించనున్నారు. కాగా, పట్టాలు తీసుకోనున్న అభ్యర్థులు ఇప్పటికే దరఖాస్తు చేసుకోవాలని సంబంధిత అధికారులు ప్రకటన వెలువరించారు. 2022-23, 2023-24 విద్యాసంవత్సరాలలో అన్ని డిప్లొమా, యూజీ, పీజీ, ఎంఫిల్ తదితర కోర్సులు పూర్తి చేసి బంగారు పతకాలు పొందినవారు (దూరవిద్యా విధానంతో సహా) స్నాతకోత్సవంలో తమ పట్టాలు, పతకాలు తీసుకునేందుకు దరఖాస్తు చేసుకోవాలని ఇటీవల ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ఏడాది ఆగస్టు 6వ తేదీ వరకు పీహెచ్‌డీ పట్టాలు పొందినవారు సైతం దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలోకి ప్రవేశించి సంబంధిత రుసుము చెల్లించి తమ పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. అన్ని పీహెచ్‌డీ పట్టాలు, పీజీ, ఎంఫిల్, పీహెచ్డీ కోర్సులకు సంబంధించిన బంగారు పతకాలన్నింటినీ స్నాతకోత్సవంలో ప్రదానం చేయనున్నట్లు చెప్పారు. యూజీ బంగారు పతకాలను స్నాతకోత్సవం అనంతరం సంబంధిత కళాశాలల నుంచి పొందవచ్చన్నారు. శుక్రవారం నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేందుకు వీలు కల్పించినట్లు తెలిపారు. స్నాతకోత్సవంలో పట్టాలు స్వీకరించదలిచిన వారు వచ్చే నెల 7వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. రూ.500 అపరాధ రుసుముతో 12వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

# వానొస్తే వాగుదాటడం కష్టమే..

**లాలపేట గ్రామస్థుల ఆవేదన.. త్వరగా వంతెన నిర్మించాలని వేడుకోలు**



వరద లేనప్పుడు..

**కొందుర్గు(జనంసాక్షి) :** కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ఆ గ్రామానికి వంతెన నిర్మించాలనే నాయకుడే కారువైనట్టు కనబడుతోంది. కొందుర్గు మండలంలోని లాలపేట గ్రామానికి వంతెన లేక సంవత్సరాలైనప్పటికీ కొత్త వంతెన నిర్మాణానికి అతీగతీ లేదు. రోడ్డు వర్షా కాలంలో వరద నీటితో మునిగిపోయి వాహనాల రాకపోకలకు ఇబ్బందికరంగా మారుతోంది. కొందుర్గు నుండి లాలపేట వైపుకు వెళ్లడానికి ఇదే ప్రధాన రహదారి కావడంతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. వర్షాలు లేనప్పుడు ఈ రోడ్డు మీదుగా రాకపోకలు సాగిస్తుంటారు కానీ భారీ వర్షాలు కురిస్తే గ్రామంలో నుండి ఇతర గ్రామాలకు ప్రయాణం వాయిదా వెయ్యాల్సిందే అంటూ గ్రామస్తులు వాపోతున్నారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఎన్నికల ముందు కొత్త వంతెన నిర్మాణానికి కృషి చేస్తానని ఎన్నికలకు ముందు ఈ వగును



వరద వచ్చినప్పుడు పరిస్థితి..

సందర్శించారు కూడా నేటివరకు ఎలాంటి వంతెన నిర్మాణ పనుల మాటే లేదని ఎమ్మెల్యే శంకర్ మాపై దాయచూపాలని వర్షాకాలం రాకపోకలకు అంతరాయం కలగకుండా చూడాలని లాలపేట గ్రామస్థులు కోరుతున్నారు.



వనస్థలిపురం ప్రశాంత్ నగర్‌లోని కొండపోచమ్మ అమ్మవారి దేవాలయంలో భక్తిశ్రద్ధలతో బోనం సమర్పించిన మంత్రి సీతక్క

# జంట జలాశయాలకు వరద నీరు



**హైదరాబాద్ (జనంసాక్షి) :** రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో నగరంలోని జంట జలాశయాలైన ఉస్మాన్ సాగర్(గండిపేట), హిమాయత్ సాగర్ రిజర్వాయర్లకు వరద నీరు చేరుతోంది. గండిపేట జలాశయం పరివాహక ప్రాంతాలైన చేవెళ్ల, వికారాబాద్, శంకరపల్లి, ముమాన్ పల్లి, దోబీపేట్ ప్రాంతోల్లో కురిసే వర్షం నీరు మూసీ నది ద్వారా జలశాలయానికి చేరుతుంది. అలాగే హిమాయత్ సాగర్ రిజర్వాయర్ కు చేవెళ్ల, అందాపూర్, కొత్వాల్ పెట్, నర్కూడ, తాండూర్, మొయినాబాద్ తదితర ప్రాంతాల్లో కురిసే వర్షం నీరు ఈసీ నది ద్వారా జలశాలయానికి చేరుతుంది.

# పిడుగు పడి యువ రైతు రవి మృతి



**చంద్రుగొండ, జూలై 19 (జనంసాక్షి) :** వర్షం నేపథ్యంలో పిడుగు పడి యువ రైతు మృతి చెందిన విషాదకర సంఘటన శనివారం చంద్రుగొండ మండలంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం, వెంకటియా తండాకు చెందిన యువకుడు బానోత్ రవి (వయసు 30), వ్యవసాయ పనుల నిమిత్తం పొలానికి వెళ్లాడు. అకస్మాత్తుగా వర్షం ప్రారంభించడంతో, రవి ఇంటికి తిరిగివస్తున్న క్రమంలో పిడుగు పడడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటన గ్రామంలో తీవ్ర విషాదాన్ని కలిగించింది. మృతుడు రవికి భార్య కవిత, ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు. ఆ కుటుంబం ఇప్పుడు తీవ్ర ఆర్థిక, మానసిక దుఃఖంలో మునిగిపోయింది. ప్రభుత్వ నుండి తగిన నష్టపరిహారం అందించాల్సిందిగా గ్రామస్థులు, బంధువులు కోరుతున్నారు.

# ఉన్నత విద్య కోసం విద్యార్థులకు గుడ్ ఛాన్స్




**హామీ పత్రాలు లేకుండా ఉన్నత విద్యకు రూ.7లక్షలకు పైగా రుణం**

**దరఖాస్తు చేసిన రెండువారాల్లోనే అప్రూవల్**

**హైదరాబాద్ (జనంసాక్షి) :**

ఉన్నత చదువులు చదవాలని అందరికీ ఉంటుంది. కానీ ఆర్థిక స్థోమత అందరికీ ఒకేలా ఉండదు. అలాంటి విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం విద్యాలక్ష్మి పథకం అండగా నిలుస్తోంది. విద్యార్థుల ఆర్థిక కష్టాలు తీర్చాలన్న ఉద్దేశంలో కేంద్ర వికసిత్ భారత్ లక్ష్య సాధనలో భాగంగా ఈ పథకాన్ని అందుబాటులోకి తెచ్చారు. ఎలాంటి హామీ పత్రాలు లేకుండానే బ్యాంకు నుంచి రుణాలు పొందవచ్చు.

చదువుకోవడానికి అయ్యే రుణం కోసం అభ్యర్థి బ్యాంకుల చుట్టూ తిరగకుండా దరఖాస్తు చేసిన పదిహేను రోజుల్లోనే తక్కువ వడ్డీతో మంజూరవ్వడం 'పీఎం విద్యాలక్ష్మి' ప్రత్యేకత. రుణం అవసరమైన విద్యార్థి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటే సరిపోతుంది. మంజూరు చేసే రుణంలో చదువుకయ్యే ఖర్చులు మాత్రమే కాకుండా ట్యూషన్ ఫీజు, వసతి, రవాణా ఖర్చులన్నింటినీ కలుపుతారు. దరఖాస్తు ఫీజు, ప్రాసెసింగ్ ఛార్జీలు కూడా ఏమీ ఉండవు.

విద్యార్థి కుటుంబ వార్షికాదాయం రూ.4 లక్షల లోపు ఉండాలి. ఒక్క విద్యార్థి ఒక్క దరఖాస్తు మాత్రమే పంపాలి. దరఖాస్తు స్థితి(స్టేటస్) విద్యాలక్ష్మి పోర్టల్‌లో బ్యాంకు అప్‌డేట్ చేస్తుంది. రుణం మంజూరైందీ.. లేనిది పదిహేను రోజుల్లో తేలిపోతుంది. అవసరమైన ధ్రువపత్రాలు లేకపోతే దరఖాస్తును అన్‌హోల్డ్‌లో పెడతారు. పోర్టల్‌లోని డాష్‌బోర్డులో చూసి విద్యార్థి లోన్? అప్లికేషన్ గురించి తెలుసుకోవచ్చు.

**గడువు ఉండదు..**

పదో తరగతి, ఇంటర్, డిగ్రీ మెమోలు, చివరిసారిగా చదివిన కోర్సుకు సంబంధించిన ఉత్తీర్ణతా పత్రం, చేరబోయే కోర్సుకు చెందిన అడ్మిషన్ పత్రాలు, ఆదాయ ధ్రువీకరణ పత్రం, రుణానికి దరఖాస్తు చేయడం కోసం ఏడాది ముందు చదివిన కోర్సు పాసై ఉండాలి. మార్కులు, పర్సంటేజీలతో అవసరం లేదు. విద్యార్థులు తమ అవసరం మేరకు దరఖాస్తు చేసుకోవచ్చు. గడువు తేదీ అంటు ఏమీ ఉండదు. కానీ ఏం చదవాలి అనుకుంటున్నారు, ఏ కాలేజీలో మీకు అడ్మిషన్ వచ్చింది, ఫీజు విషయాలు అన్ని పూర్తిగా ఉండాలి. అప్పుడే లోన్? సులువుగా వస్తుంది. ఇంజినీరింగ్, టెక్నికల్, వృత్తి సంబంధమైన, ఎంబీబీఎస్, ఆర్కిటెక్చర్, లా, చార్టర్డ్ అకౌంటెన్సీ లాంటి ప్రొఫెషనల్ కోర్సులు. అండర్ గ్యాడ్యుయేట్ (యూజీ) చదివే విద్యార్థులకు, విదేశాల్లో ఉన్నత విద్య చదివే వారికి రుణాలు మంజూరవుతాయి. విదేశీ కాలేజీల్లో చదివిన వారైతే ఆ కాలేజీ సీటుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇవ్వాలి.

మూడు రకాలుగా రుణం మంజూరు అవుతుంది. అంతా కాలేజీ ఫీజు మిగతా అన్ని పరిగణలోని తీసుకుని మంజూరు చేస్తారు.

రూ.4 లక్షల లోపు, రూ.4 లక్షల నుంచి రూ. 7.5 లక్షల వరకు, రూ.7.5 లక్షల పైన

**ఎలా అప్లై చేయాలి అంటే :**

ముందుగా www.vidyalakshmi.co.in వెబ్‌సైట్లోకి వెళ్లాలి. రిజిస్ట్రేషన్ ఆప్షన్ కనిపిస్తుంది.

వెళ్లి పేరు, మొబైల్ నంబరు, ఈ మెయిల్ ఐడీ, చిరునామా తదితర వివరాలను రిజిస్టర్ చేసుకోవాలి. అనంతరం కామన్ ఎడ్యుకేషన్ లోన్ అప్లికేషన్ ఫాం(సీఈఎల్ఏఎఫ్)ను పూర్తి చేయాలి. అవసరమైన ధ్రువపత్రాలను అప్‌లోడ్ చేయాలి.

# రజకుల ఉచిత విద్యుత్ బకాయిలు వెంటనే చెల్లించాలి

**రజక సేవా సంఘం జిల్లా అధ్యక్షులు డిమాండ్**



**హుజూర్ నగర్, జులై 20 (జనంసాక్షి)**

రాష్ట్రంలోని రజకుల లాండ్రీ షాపుల ఉచిత విద్యుత్ బకాయిలు 200 కోట్ల రూపాయలు ప్రభుత్వం వెంటనే చెల్లించాలని తెలంగాణ రజక సేవా సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు చెరుకు వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం హుజూర్నగర్ పట్టణంలోని టౌన్ హాల్లో నియోజకవర్గస్థాయి రజకుల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రజకుల, నాయి బ్రాహ్మణుల ఉచిత విద్యుత్ బిల్లులు చెల్లించడంలో, కావలసిన నిధులు కేటాయించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆయన విమర్శించారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. హుజూర్ నగర్ నియోజకవర్గ రజక సేవా సంఘం నూతన కమిటీ అధ్యక్షులుగా కొమరాజు లక్ష్మయ్య, ఉపాధ్యక్షులుగా చిక్కుళ్ళ లింగయ్య, కార్యదర్శిగా చిలక రాజు జానయ్య, కోశాధికారిగా పోతురాజు వెంకటయ్య, సహాయ కార్యదర్శిగా తిరుమలగిరి గోవింద్, కమిటీ సభ్యులుగా చిలక రాజు వెంకట్, పెద్దారపు పున్నయ్య, కృష్ణ, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలలో విద్యార్థుల అస్వస్థత




**నాగర్‌కర్నూల్ బ్యూరో (జనంసాక్షి) :** పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలోని బాలుర గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్ జరిగింది. కొద్ది రోజులుగా ఉడికి ఉడకని అన్నం తో పాటు పురుగులన్నం పెడుతుండడంతో దాదాపు 30 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. విద్యార్థులకు ప్రాథమిక వైద్యం అందించకుండా తల్లిదండ్రులను పిలిపించి అస్వస్థతకు గురైన పిల్లలను ఇళ్లకు పంపించారు. విద్యార్థులు అస్వస్థతకు గురైన విషయాన్ని బయటికి పోకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. అయితే అస్వస్థతకు గురైన కొంతమంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు విషయాన్ని బయటకు చెప్పడంతో ఆదివారం గురుకుల పాఠశాల వద్ద గందరగోళం నెలకొన్నది. కల్తీ ఆహారం పెట్టడంతోపాటు సీజనల్ వ్యాధులు వచ్చే సమయంలో జాగ్రత్తలు తీసుకోకపోవడంతో తమ పిల్లలు అస్వస్థతకు గురయ్యారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపించారు.

జనంసాక్షి
www.janamsakshi.org
సోమవారం
21 జూలై 2025

# బోనమెత్తిన మహిళా లోకం



## శివ్వంపేటలో ఉద్రిక్తత

**శివ్వంపేట జూలై 20 (జనంసాక్షి) :** మండల కేంద్రమైన శివ్వంపేట లో బోనాల పండుగ ఘనంగా జరిగింది. శివంపేటలోని నల్ల పోచమ్మ, ముత్యాలమ్మ దేవాలయాల వద్ద మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు పూలి మామిడి నవీన్ గుప్తా ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. గంగపుత్రులు వల, డీజేల తో మహిళలు బోనాలకు పసుపు, కుంకుమ బోట్లతో వేప మండలతో అందంగా అలంకరించారు. బోనాలను ఎత్తుకొని మహిళలు ర్యాలీగా పోచమ్మ, ముత్యాలమ్మ, మైసమ్మ, రేణుక ఎల్లమ్మ దేవాలయం వద్దకు చేరుకొని ఆలయాల చుట్టూ ప్రదర్శన చేసి, అమ్మ వార్లకు బోనాలు సమర్పించారు.

శివంపేటలో ఘర్షణ వాతావరణం

మండల కేంద్రమైన శివంపేటలో బోనాల పండుగ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆధ్వర్యంలో శనివారం గ్రామదేవతలైన పోచమ్మ, ముత్యాలమ్మ ఆలయాల పరిశుధ్య పనులు చేపట్టి, రోడ్డును సైతం బాగు చేయించి, ఘనమైన ఏర్పాట్లు చేయించారు. ఆదివారం జరిగిన బోనాల పండుగలో అక్కడ ఉన్న మైక్ లో నవీన్ గుప్తా ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేయించడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ నాయకులు మైక్ లో అనౌన్స్ చేయడంతో అక్కడే ఉన్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అనౌన్స్మెంట్ ఎందుకు చేస్తున్నారని అడ్డుకునే ప్రయత్నం చేయడంతో ఇరు వర్గాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొని, బూతు మాటలు తిట్టుకుంటూ, ఘర్షణకు దిగుతున్నారని విషయం తెలుసుకున్న తూప్రాన్ సీఐ రంగా కృష్ణ శివంపేట ఎస్సై మధుకర్ రెడ్డిల పర్యవేక్షణలో స్పెషల్ పార్టీ పోలీసులు రంగ ప్రవేశం చేసి ఇరువర్గాలను వర్గాలను సమదాయించి, అక్కడి నుంచి పంపించారు. ఇదిలా ఉండగా టిఆర్ఎస్ వర్గం వారు ఉదయమే బోనాలు తీయగా, కాంగ్రెస్ వారు సాయంత్రం బోనాలు తీశారు.

## జాతీయ రహదారిపై పలు వాహనాలు ఢీ

### బాలుడితో సహా ముగ్గురు మృతి, పలువురికి గాయాలు

**చెన్నై:** జాతీయ రహదారిపై పలు వాహనాలు ఢీకొన్నాయి. ఏడేళ్ల బాలుడితో సహా ముగ్గురు మరణించారు. మరో ఏడుగురు గాయపడ్డారు. వాహనాల్లో చిక్కుకున్న వారిని రెస్క్యూ సిబ్బంది కాపాడారు. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. తమిళనాడులోని కృష్ణగిరి జిల్లాలో ఈ సంఘటన జరిగింది. వాహనాలు రద్దీగా ఉండే బెంగళూరు-సేలం హైవేపై ఆదివారం ఘోర ప్రమాదం జరిగింది. తొలుత ఒక లారీ ప్రమాదానికి గురైంది. దాని వెనుక ఉన్న రెండు కార్లు, బైక్‌ను మరో లారీ ఢీకొట్టింది. దీంతో ఆ కార్లు, బైక్ నుజ్జునుజ్జు అయ్యాయి.

# మహిళల ఆర్థిక అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం బలమైన పునాది

### నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ రాజేష్ రెడ్డి
### జిల్లా కేంద్రంలో అట్టహాసంగా ఇందిరా మహిళా శక్తి సంబరాలు
### మహిళల గౌరవాన్ని పెంచడమే ప్రభుత్వ లక్ష్యం : అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ

**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో,జులై20(జనంసాక్షి):** జిల్లా కేంద్రంలో నాగర్ కర్నూల్ నియోజకవర్గ స్థాయి ఇందిరా మహిళా శక్తి సంబురాలు అత్యంత ఘనంగా అట్టహాసంగా జరిగాయి.ఆదివారం జిల్లా కేంద్రంలోని తీగల వెంకట స్వామి కళ్యాణ మండపంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి సంబరాలకు ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, జిల్లా అదనపు కలెక్టర్ పి అమరేందర్ తో కలిసి ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో పాల్గొన్నారు.ఎమ్మెల్యేలను ఇందిరా మహిళా శక్తి సంబరాలకు మహిళలు బోనాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ మహిళల ఆత్మవిశ్వాసమే సమాజం పురోగతికి మూలము అని, అందుకు అనుగుణంగానే మహిళాలు ఆర్థిక అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం బలమైన పునాది వేస్తుందని నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ రాజేష్ రెడ్డి అన్నారు. మహిళలందరూ కోటీశ్వరులుగా మారడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు.ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వంలో మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని ఎమ్మెల్యే తెలిపారు.మహిళల అభ్యున్నతి, ఆత్మవిశ్వాసమే తెలంగాణ రాష్ట్రానికి బలమైన పునాదిగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భావిస్తున్నారని తెలిపారు. మహిళలకు నేడు అన్ని రంగాల్లోనూ ప్రోత్సాహాన్ని, అవకాశాలను కల్పిస్తుందని ప్రభుత్వం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మహిళా సంక్షేమ పథకాల వివరాలు ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలియజేశారు. స్వయం ఉపాధికి తగిన ప్రోత్సాహం, స్వయం సహాయక సంఘాల పెంపుదల, విద్య,




ఆరోగ్యం వంటి అంశాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్నారని ఆయన స్పష్టం చేశారు.

అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ.. 1992 సంవత్సరంలో అప్పటి ప్రధానమంత్రి పీవీ నరసింహారావు మహిళల ఆర్థిక అభ్యున్నతి కోసం డ్వాక్రా పథకాన్ని ప్రారంభించారని తెలిపారు. 1996లో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెలుగు పథకంగా నామకరణం చేసి దాన్ని కొనసాగించాలని, 2004 నుండి 2014 వరకు ఐకేపీగా నామకరణం చేసి మహిళల అభ్యున్నతికి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి కృషి చేశారని ఎమ్మెల్యే వంశీకృష్ణ కొనియాడారు. 2014 నుండి 2023 వరకు గత ప్రభుత్వం హయాంలో మహిళల సంక్షేమం పూర్తిగా నిర్వీర్యం చేశారని ఆయన చెప్పారు.ఇప్పుడు ఇందిరమ్మ ప్రభుత్వం నల్లమల్ల ముద్దుబిడ్డ రేవంత్ రెడ్డి సారధ్యంలో రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని అందులో భాగంగానే ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం, 500 రూపాయలకు వంట గ్యాస్, గృహ అవసరాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్తును, మహిళల పేర్ల పైన ఇందిరమ్మ ఇండ్లను అందిస్తుందని చెప్పారు.నాగర్ కర్నూల్ నియోజకవర్గ పరిధిలోని 254 స్వయం సహాయక మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ ద్వారా 14.22 కోట్ల రూపాయల చెక్కును,2568 మంది స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులకు 3.03 కోట్ల రూపాయల చెక్కును, ఐదుగురు సభ్యులకు 50 లక్షల రూపాయల ప్రమాద బీమా చెక్కును, 28 మంది సభ్యుల 17.40 లక్షల రూపాయల లోన్ బీమా చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, అదనపు కలెక్టర్ అమరేందర్, పిడి డిఆర్డిఏ చిన్న ఓబులేష్ స్వయం సహాయక సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి అమరేందర్, పిడి డిఆర్డిఏ చిన్న ఓబులేసు, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాగర్ కర్నూల్ నియోజకవర్గ పరిధిలోని మహిళ స్వయం సహాయక సంఘాల సభ్యులు, మహిళలు అత్యంత సంఖ్యలో పాల్గొన్నారు.



# పాలమూరు ఉమ్మడి జిల్లాకు కేంద్రం రూ.100 కోట్ల ప్యాకేజీ

### ప్రధానికి ఎంపి అరుణ కృతజ్ఞతలు



**నారాయణపేట జిల్లా బ్యూరో(జనంసాక్షి):** పాలమూరు ఉమ్మడి జిల్లాలోని పాలమూరు, నారాయణపేట, నాగర్‌కర్నూల్ జిల్లాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక సాయం కింద వంద కోట్లు నిధులు ప్రకటించింది. కేంద్రం సాయం ప్రకటించడం పట్ల పాలమూరు ఎంపీ డీకే అరుణమ్మ హర్షం వ్యక్తం చేశారు.కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని మోదీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఉమ్మ డి మహబూబ్ నగర్ జిల్లాకు కేంద్ర భారీ సాయం చేయడం సంతోషం అన్నారు.దేశంలో తీవ్ర వర్షాభావ పరుస్తులున్న ప్రాంతాలపై ఇటివల కేంద్రం ప్రత్యేక సర్వే నిర్వహించిందని తెలిపారు.దేశ వ్యాప్తంగా 12, తెలంగాణలో 3 జిల్లా గుర్తిం చారని అన్నారు.రాష్ట్రంలోనే తీవ్ర వర్షాభావ పరిస్థితులున్న జిల్లాలుగా మహబూబ్ నగర్, నారాయణపేట,నగర్ కర్నూ ల్ జిల్లాల ను గుర్తిం చారని తెలిపారు.ఈ మూడు జిల్లా లకు కలిపి 15వ ఆర్థిక సం ఘం సూచనల మేరకు జాతీ య విపత్తు నిర్వహణ కింద రూ. 100 కోట్లు విడుదల చేస్తూ ఉత్తర్వులు కేంద్ర ప్రభు త్వం జారీ చేసిందని తెలి పారు.ఈ రూ.100 కోట్లతో ఈమూడు జిల్లాల్లో వ్యవసా య ఉత్పత్తి, పర్యావరణ, మద్దతు, రైతుల ఆదాయ భద్రత కు వినియోగం చేస్తార ని తెలిపారు.ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా ప్రజలు, రైతు లందరి తరపున ఎంపి అరుణ కేంద్ర ప్రభు త్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# హైడ్రా చర్యలతో తప్పిన వరద ముప్పు

### ఒడ్డున పడిన ప్రకృతి విహార్ నివాసితులు
### కాలువ నిర్మాణంతో ఊపిరి పీల్చుకున్న గోల్ఫ్ ఎన్‌క్లేవ్ కాలనీ వాసులు



**హైదరాబాద్, జులై 21 (జనంసాక్షి)**

మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లాలో భారీ వర్షం కురిసింది. 14 సెంటీమీటర్ల వర్షంతో యాప్రాల్ ప్రాంతాల్లో ప్రకృతి విహార్‌లోకి వరద నీరు ముంచెత్తింది. హైడ్రా కంట్రోల్ రూంకు శనివారం రాత్రి ఫిర్యాదు చేసిన వెంటనే వచ్చిన హైడ్రా బృందాలు వరద నీటిని తొలగించేందుకు చర్యలు తీసుకున్నారు. మరుచటి రోజు ఆదివారం ఉదయం పూర్తి స్థాయి మెషినరీతో వచ్చి వరద ముప్పునకు శాశ్వత పరిష్కారం చూపించారు. వరద కాలువలకు ఉన్న ఆటంకాలను తొలగించి సమస్యను హైడ్రా పరిష్కరించింది. పక్కన ఉన్న వెంచర్‌లోంచి నీరు వెళ్లేలా మార్గం చూపింది. త్వరలోనే పైపులైన్లు వేసేందుకు కూడా అక్కడి మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. అలాగే నాగిరెడ్డి కుంట పక్కన ఉన్న గోల్ఫ్ ఎన్‌క్లేవ్‌కు కూడా వరద ముప్పును తప్పించింది.

హైడ్రాకు గతంలో ఫిర్యాదు చేయగా 3 అడుగుల వెడల్పుతో కాలువను తవ్వి నాగిరెడ్డి కుంటలోకి నీరు వెళ్లేలా హైడ్రా చర్యలు తీసుకుంది. భారీ వర్షం కురవడంతో ఆ కాలువ సరిపోలేదు. దీంతో 10 అడుగుల వెడల్పు కాలువను ఆదివారం హైడ్రా పూర్తిచేసింది. దీంతో ఇరు కాలనీల నివాసితులు హర్షం వ్యక్తం చేశారు. 24 ఇంటూ 7 గా పని చేస్తున్న హైడ్రాకు ధన్యవాదాలు తెలిపారు.

# ప్రభుత్వం దృష్టి చేర్యాలవైపు మళ్ళించడానికే బంద్‌కు పిలుపు

### కొమురవెల్లిలో జేఏసీ నాయకులు పిలుపు



**కొమురవెల్లి (జనంసాక్షి)** ప్రభుత్వం దృష్టి చేర్యాల వైపు మళ్ళించడానికే బందు నిర్వహిస్తున్నామని జేఏసీ నాయకులు తెలిపారు. ఆదివారం కొమరవెల్లి కేంద్రంలోని జేఏసీ నాయకులతో కలిసి వారు మాట్లాడుతూ.. దశాబ్దాల తరబడి ఘనమైన చరిత్ర కలిగిన చేర్యాల ప్రాంతం గత కొంతకాలం నుండి అనేక ఒడిదుడుకులను ఎదుర్కోవడం కారణంగా బలమైన స్థానిక రాజకీయ నాయకత్వం లేకపోవడం కారణంగా నేడు తన ఉనికి అస్తిత్వమే ప్రశ్నార్థకంగా మారిన దశలో ఈ ప్రాంత బిడ్డలుగా చేర్యాల ప్రాంతానికి పూర్వవైభవం మళ్లీ తీసుకురావడం కోసం ఈ ప్రాంత ప్రజలుగా ప్రజలతో మమేకమై రాజకీయ పార్టీలను ఒకే ఏజెండాపై తీసుకొచ్చి ఆ ఎజెండాలు ప్రజల ఎజెండాగా మార్చి రెవెన్యూ డివిజన్ సాధించి రానున్న రోజుల్లో 2026లోపు దిలిమిటేషన్ లో అసెంబ్లీ నియోజకవర్గాన్ని ఏర్పాటు చేసుకునే క్రమంలో ఈనెల 25న జరిగే మండల కేంద్రాల బందుకు సబ్బండ వర్గాల ప్రజలు ఈ బంద్ లో పాల్గొని బలమైనటువంటి ప్రజల ఆకాంక్షను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం కోసమే ప్రజలు కదలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు అందే అశోక్, అందె బీరయ్య, బస్వగళ్ళ సిద్దయ్య, బుట్టి నారాయణ, జంగిలి యాదగిరి, మల్లం అంజయ్య, కర్రె నర్సిరెడ్డి, గద్దల కనకయ్య, రజనీకాంత్, సురేష్, మల్లేశం, రమేష్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# చేర్యాలను డివిజన్‌గా ఏర్పాటు చేయాలి

### ఫార్వార్డ్ బ్లాక్ జిల్లా కార్యదర్శి అందె బీరయ్య



**చేర్యాల (జనంసాక్షి) జులై 20 :** చేర్యాల రెవిన్యూ డివిజన్ జేఏసీ ఇచ్చిన పిలుపుకు ఈనెల 25న జరుగబోయే బందుకు సంపూర్ణంగా మద్దతు తెలుపుతున్నామని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ తెలంగాణ కంట్రోల్ కమిటీ చైర్మన్ అందె బీరన్న పిలుపునిచ్చారు. ఆదివారం చేర్యాలలోని నేతాజీ భవన్ లో మండల అధ్యక్షులు పుల్ల ఆంజనేయులు అధ్యక్షన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ప్రాంతం కోసం 10 సంవత్సరాలుగా చేర్యాల రెవెన్యూ డివిజన్ ఇవ్వాలని బీఆర్ఎస్ ప్రభుత్వం ఇస్తానని మోసం చేసిందన్నారు. ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జనగామలో బహిరంగ సభలో 100 రోజుల్లో ప్రభుత్వం ఏర్పడిన చేర్యాల రెవెన్యూ డివిజన్ ఇస్తానని మాట ఇచ్చి రెండు సంవత్సరాలు గడిచిన చేర్యాల నియోజకవర్గ ఇన్చార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి చేర్యాల కోసం చేర్యాల రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని ఏసభలో కూడా ఆయన మాట్లాడడం లేదని, ఎన్నికల ముందు గ్రామ గ్రామాన చేర్యాల రెవిన్యూ డివిజన్ చేస్తున్నానని చెప్పిన వ్యక్తి నోరు విప్పడం లేదని విమర్శించారు. ఎంపి చామల కిరణ్ రెడ్డి గ్రామాల్లో తిరుగుకుంటూ గెలిచిన వెంటనే చేర్యాల రెవెన్యూ డివిజన్ కు ముఖ్యమంత్రితో మాట్లాడి ఒప్పిస్తానని చెప్పడం జరిగిందని గుర్తు చేశారు. గెలిచినంక ఆ ఊసే లేకుండా పోయిందని తక్షణమే ఎంపీ, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అసెంబ్లీలో మాట్లాడుతున్నప్పుడే చర్చకు వస్తుంది తప్ప ఇంకా ఎటువంటి జీవోలు ఇంతవరకు రాలేదన్నారు. చేర్యాలను రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయకపోతే గ్రామాల్లో వచ్చే ఎన్నికల్లో ప్రజలే మీకు బుద్ధి చెబుతారని అన్నారు. ఈ సమావేశంలో ఆల్ ఇండియా పార్టీ నాయకులు యాదయ్య, రాజు, తిరుపతి, నవీన్ వెంకటేశం, ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బహుముఖ ప్రజ్ఞాశాలి బైరోజు చంద్రశేఖర్



**వనపర్తి బ్యూరో (జనంసాక్షి) :** మనిషికి చిత్తశుద్ధి ఉంటే ఎంతటి లక్ష్యాన్నైన సాధించవచ్చని చూపిన బహుముఖ ప్రజ్ఞాశాలి బైరోజు చంద్ర అని సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్ అన్నారు. ఆదివారం సాహితీ కళా వేదిక ఆధ్వర్యంలో నిన్న సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం నుండి శిల్ప కళా రంగంలో “ప్రతిభా పురస్కార%శీ%”అందుకున్న శిల్పి బైరోజు చంద్ర శేఖర్ ను వనపర్తి లో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా శంకర్ గౌడ్ మాట్లాడుతూ ఎంతటివారైనా తాము అనుకున్నది సాధించాలంటే ఆ వృత్తి ,అంశం పట్ల అంకితభావం ఉండాలని అలా బైరోజు చంద్ర శేఖర్ సాహితీ వేత్త వ్యాఖ్యాతనే గాక తమ కులవిద్య అయిన శిల్పకళలో కూడా చిన్నప్పటి నుండి చక్కటి ప్రతిభను సాధించారని వివరించారు. శిల్పిగా నాలుగు దశాబ్దాలకు పైగా దాదాపు వంద దేవాలయాలకు దేవతా ప్రతిమలను తయారు చేశారని తెలిపారు.ఆయన తయారు చేసిన దేవతామూర్తులు ఉమ్మడి పాలమూరు జిల్లాలోనే గాక హైదరాబాద్ ఆదిలాబాద్ నల్గొండ కర్నూల్ జిల్లాలలోని ఆలయాలలో పూజలందుకుంటున్నాయని పేర్కొన్నారు.ఇన్నాళ్ల బైరోజు సేవలను తెలుగు యూనివర్సిటీ వారు గుర్తించి రూ. 20116/-ల నగదుతో ,ప్రశంసా పత్రంతో రాష్ట్ర కార్మిక ఉపాధి కర్మాగార గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ చేత సత్కరించడం అభినందనీయం అన్నారు. ఈనాటి కార్యక్రమంలో కవుల కందూరు నారాయణ రెడ్డి సందాపురం బిచ్చయ్య పానగల్ మండల విద్యాశాఖాధికారి బత్తుల శ్రీనివాసులు ఎసిజిఈ గణేష్ కుమార్ జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులు వరప్రసాదరావు ఎస్ జి ఎఫ్ సెక్రటరీ సురేందర్ రెడ్డి గాయకులు ఎంఏ సత్తార్ దేశి రాములు గంధం నాగరాజు బండారు శ్రీనివాస్ ఉపాధ్యాయులు దర్శన్ కుమార్ డా.నరేష్ కుమార్ ఉప్పరి తిరుమలేశ్ బొజ్జిబాబు రాజ శేఖర్ డా.శ్యాం సుందర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# నాటిన మొక్కలను బాధ్యతగా సంరక్షించాలి

### ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేష్ రెడ్డి



**బిజినేపల్లి జులై 20 (జనంసాక్షి) :** ప్రతి ఒక్కరు మొక్కలను నాటి బాధ్యతగా సంరక్షించాలని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేష్ రెడ్డి అన్నారు. మండలంలోని వట్టెంలోని వేంకటేశ్వర స్వామి ఆలయ కొండపై ఆదివారం వనమహోత్సవంలో భాగంగా రాష్ట్ర బార్ కౌన్సిల్ చైర్మన్ అనంత నర్సింహ రెడ్డితో కలిసి మొక్కలు నాటి మాట్లాడారు. పచ్చని చెట్లే మానవ మనుగడకు కారణమని అన్నారు. చెట్లు లేకపోతే వర్షాలు కురవని, అన్నారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరం భాగస్వామ్యులం కావాలని అన్నారు. అనంతరం గుట్టపై ఉన్న వెంకన్న స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఆయనను ఆలయ వేద పండితులు పూలమాలలు వేసి వేద మంత్రోచ్ఛరణలతో ఆశీర్వదించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అమృత్ రెడ్డి, వెంకన్న స్వామి ఆలయ వ్యవస్థాపక దర్మకర్తలు సందడి ప్రతాప్ రెడ్డి, సందడి రామచంద్రా రెడ్డి, సందడి సురేందర్ రెడ్డి, సందడి దేవేందర్ రెడ్డి, నిత్య అన్నదాన సత్రం అధ్యక్షుడు వాస ఈశ్వరయ్య, హకీం మురళి, బాస్కరాచారి, రాగి మధుసూదన్ రెడ్డి, భగవంత్ గౌడ్, రామకృష్ణ, కాంగ్రెస్ నాయకులు, నవోదయ విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఘనంగా బోనాల పండుగ

**హైదరాబాద్ (జనంసాక్షి) :** తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు నిలువుటద్దంగా నిలిచేది బోనాల పండుగ ఆదివారం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో వైభవోపేతంగా జరిగింది. ఆదివారం హైదరాబాద్ ఇంచార్జీ మంత్రి పొన్నం ప్రభాకర్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్‌తో కలిసి హైదరాబాద్ మహా నగరపాలక సంస్థ మేయర్ గద్వాల విజయలక్ష్మి హరిబౌలిలోని అక్కన్న మాదన్న మహంకాళి ఆలయంలో అమ్మవారిని , మీర్ ఆలంమండిలోని మహంకాళేశ్వరాలయం అమ్మవారిని, బోరబండ మహంకాళి అమ్మవారిని, యూసుఫ్‌గూడలో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**హైదరాబాద్ ఇంచార్జీ మంత్రితో కలిసి అమ్మవారిని దర్శించిన నగర మేయర్**



# విద్యా రంగంలో వినూత్న మార్పులు


- యూ సీటింగ్...ఆసక్తికరమైన ప్రయోగం
- ప్రతి విద్యార్థి పై కన్ను
- విద్యార్థుల మెరుగైన భవిష్యత్తుకే యూ ఆకారం లో సీటింగ్
- కాలంతో పాటు విద్యావ్యవస్థలో కూడా మార్పులు రావాలి
- అధునాతనమైన బోధన, పోషకాలు కలిగిన ఆహారం, మెరుగైన మౌలిక వసతుల కల్పనే ప్రభుత్వ లక్ష్యం
- జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్



**జనగామ ప్రతినిధి, జూలై20 (జనంసాక్షి) :** ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థి భవిష్యత్తును దృష్టిలో పెంచుకొని... ప్రభుత్వం యూ సీటింగ్ పద్ధతికి ఆదేశాలు జారీ చేసిందని...ఇందుకు అనుగుణంగా జిల్లా లోని అన్ని ప్రాథమిక పాఠశాలల్లో ప్రతి తరగతి గదిలో సీటింగ్ అమరిక లియు ఆకారంలో ఉండే విధంగా ఏర్పాట్లు పూర్తి చేశామని ఆదివారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... సీటింగ్ వల్ల..విద్యార్థులందరి కాన్సంట్రేషన్ ఉపాధ్యాయుల బోధన వైపు ఉండి వారి అభ్యసన మెరుగవుతుందనీ అన్నారు. తరగతి గది విస్తీర్ణం, అందులో ఉండే విద్యార్థుల సంఖ్యను బట్టి యు అకార సీటింగ్ ఏర్పాట్లు పూర్తి అయ్యాయని చెప్తున్న కలెక్టర్ మాటల్లోనే సీ టింగ్ ప్రయోజనాలు. తరగతి గదిలో ఈ విధానంలో కూర్చోబెడితే విద్యార్థుల మధ్య అసమానతలను తొలగిపోయి , వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందుతుంది. పాఠ్యాంశాల భోదన విషయం లో వెనుకభాగంలో కూర్చున్న విద్యార్థులను పరిశీలించడం పూర్తి స్థాయిలో వీలు కాదు.. కానీ యు ఆకారంలో ఈ సీటింగ్ విధానం వల్ల ప్రతి ఒక్కరిని దగ్గరగా,సులభంగా వింటున్నారా లేదా అని తెలుసుకోవచ్చు. బ్యాక్ బెంచి స్టూడెంట్స్.. సరిగ్గా చదవరు అని ముద్రపడిన వారిలోఈ పద్ధతి ద్వారా వారి ఏకగ్రత ను, సామర్థ్యాలను పెంపొందించవచ్చు. తరగతి గదిలో విద్యార్థులు స్వేచ్ఛగా కదలగల సౌకర్యం ఉంటుంది.ముఖ్యంగా విద్యార్థులు తక్కువగా ఉన్న తరగతులలో, చిన్న సమూహాలలో బోధనకు ,ఉపాధ్యాయుల వ్యక్తిగత పరిశీలనకు అనువుగా ఉంటుంది. విద్యార్థులను వరుసలో జత చేయడం, విద్యార్థులు వారి పక్కన కూర్చున్న వారితో సులభంగా అభ్యాసాన్ని పంచుకోవడం వీలవుతుంది. పరధ్యానంగా ఉన్న విద్యార్థులను ఉపాధ్యాయులు సులభంగా గమనించవచ్చు. యూ - ఆకారంలో ఉండే సీటింగ్ ఉపాధ్యాయులు - విద్యార్థుల మధ్య ఇంటరాక్షన్‌ను పెంచుతుంది. సాధారణంగా మాట్లాడటానికి ఇష్టపడని విద్యార్థులకు యూ ఆకారంలో సీటింగ్ అమర్చినప్పుడు తరగతి గదిలో చురుగ్గా ఉంటారు. అంతే కాకుండా ఈ సీటింగ్ పద్ధతిలో విద్యార్థుల మనోధైర్యాన్ని మెరుగవుతుంది. ప్రతి విద్యార్థి ఉపాధ్యాయుడిని, బ్లాక్ బోర్డును, ఇతర క్లాస్‌మేట్స్‌ను చూడగలరు. ఉపాధ్యాయుడు విద్యార్థులందరితో మాట్లాడగలరు. ఇతర విద్యార్థుల మాట వినడానికి, వారితో చర్చించడానికి సహాయపడుతుంది. తరగతి గదిలో విద్యార్థులందరూ ఏం చేస్తున్నారో ఉపాధ్యాయుడు సులువుగా గమనించవచ్చు. విద్యార్థులు తరగతుల్లో మరింత శ్రద్ధ పెట్టేందుకు సహాయపడుతుంది. సమూహ అభ్యసన సులభమౌతుంది. నలుగురు నుండి ఆరుగురు విద్యార్థులతో కూడిన చిన్న సమూహాల ఏర్పరిచవలసిన అవసరం వచ్చినప్పుడు, విద్యార్థులు త్వరగా మరొక జత డెస్క్‌ల వైపు తిరిగి ఒక సమూహాన్ని ఏర్పాటు చేసుకోనీ గ్రూప్ వర్క్ చేసుకోవచ్చు. బహుళ తరగతులకు బోధించే ఉపాధ్యాయులకు ఈ సీటింగ్ అమరిక విజయవంతంగా తోడ్పడుతుంది. విద్యార్థులు తమ పాఠ్యాంశ సందేహాలను నివృత్తి చేసుకోవడానికి ,ఉపాధ్యులతో ముఖాముఖి సంభాషించడానికి కూడ చాలా అనువుగా ఉంటుంది. ప్రయోగత్మకంగా అమలు అయ్యే.....ఈ పద్దతి వల్ల విద్యార్థులకు మెడ లేదా ఇతర అనారోగ్య సమస్య లు తలెత్తితే.. వెంటనే సీటింగ్ లో మార్పు చేయాలని ఆదేశించాము. ఇప్పటికే పాఠశాలలో అమలవుతున్న డిజిటల్ బోధన వల్ల ఎంతోమంది విద్యార్థులలో గణనీయమైన అభ్యసన సామర్థ్యాలు మెరుగయ్యాయని, ఇక సీటింగ్ వల్ల ప్రైమరీ పాఠశాల విద్యార్థుల భవిష్యత్తులో మార్పు వస్తుందని తెలిపారు.

# మంత్రుల పర్యటనను సక్సెస్ చేయాలి

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** భూపాలపల్లి నియోజకవర్గంలో నేడు(సోమవారం) మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ గౌడ్, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య తదితరులు హాజరై పలు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారని, ఈ కార్యక్రమాలను సక్సెస్ చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆదివారం భూపాలపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, ఇతర ముఖ్య నేతలతో కలిసి భూపాలపల్లి ఎమ్మెల్యే ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యనారాయణ రావు మాట్లాడుతూ మంత్రుల పర్యటనకు సంబంధించిన షెడ్యూల్ ను వివరించి చెప్పారు. సోమవారం ఉదయం 11 గంటలకు గోరి కొత్తపల్లి మండల కేంద్రంలో నూతన పోలీస్ స్టేషన్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభిస్తారని, అనంతరం స్థానిక హైస్కూల్ గ్రౌండ్లో జరిగే పబ్లిక్ మీటింగ్లో మంత్రులు పాల్గొంటారని తెలిపారు. గణపురం మండలం చెల్పూర్ లో జెన్కో సీఎస్ఆర్ నిధులు రూ.5.5 కోట్లతో నూతనంగా నిర్మించనున్న బస్ స్టేషన్ నిర్మాణ పనులకు మంత్రి పొన్నం ప్రభాకర్ శంకుస్థాపన చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం చెల్పూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో మంత్రులు పాల్గొని, ఇందిరమ్మ ఇళ్లు, డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు పట్టాల పంపిణీ చేయనున్నారని, అనంతరం భూపాలపల్లి భాస్కరగడ్డలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను సందర్శించిన తరువాత టాస్క్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రారంభిస్తారని తెలిపారు. తరువాత భూపాలపల్లి పోలీస్ స్టేషన్ ఎదురుగా సింగరేణి సీఎస్ఆర్ నిధులు రూ.100 లక్షల వ్యయంతో కొత్తగా నిర్మించిన జిల్లా గ్రంధాలయాన్ని మంత్రులు, ఎంపీ ల చేతుల మీదుగా ప్రారంభోత్సవం ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమాలన్నింటిలోనూ అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే ఈ సందర్భంగా కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బుర్ర కొమురయ్య, దాట్ల శ్రీనివాస్, ముంజాల రవీందర్, చల్లూరి మధు, అప్పం కిషన్, శిరుప అనిల్, బట్టు కర్ణాకర్, నాగపూరి సమ్మయ్య, తోట రంజిత్, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

**మినీ స్టేడియం మంజూరు చేయాలని వినతి**

**పాలకుర్తి, జూలై 20 (జనంసాక్షి) :** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని స్థానిక ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి ఆదివారం హైదరాబాద్లోని అధికారిక నివాసంలో కలిసి వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలో మినీ స్టేడియం లేక పోవడంతో క్రీడాకారులు అనేక ఇబ్బందులు పడుతున్నారని గ్రహించి, ముఖ్యమంత్రి రేవంతరెడ్డిని కలిసి మంజూరి కోసం విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. నియోజకవర్గంలో మినీ స్టేడియం ఏర్పాటు వల్ల పాలకుర్తి క్రీడల హబ్బుగా తయారు కావడానికి దోహదపడుతుందని అన్నారు. ప్రభుత్వం కూడా క్రీడలకు పెద్దపీఠ వేస్తుందని, క్రీడాకారులను ప్రోత్సహిస్తుందని అందులో భాగంగానే మినీ స్టేడియం ఏర్పాటుకు సీఎం సానుకూలంగా స్పందించారని ఆమె తెలిపారు. పాలకుర్తి అభివృద్ధికి అండగా ఉంటానని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారని తెలిపారు. తక్షణమే మినీ స్టేడియం మంజూరికి నిధులు కెటాయించనున్నట్లు హామీ ఇచ్చారని చెప్పారు. మినీస్టేడియం మంజూరికి హామి ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# క్యాతనపల్లిలో ఘనంగా గాంధారి మైసమ్మ బోనాల జాతర





**మొక్కలు చెల్లించుకున్న మంత్రి వివేక్ వెంకటస్వామి**

**రామకృష్ణాపూర్, జులై 20 (జనంసాక్షి):** ఆషాఢ మాసం చివరి ఆదివారం క్యాతనపల్లి మున్సిపాలిటీ బొక్కలగుట్ట జాతీయ రహదారి సమీపంలో గాంధారి మైసమ్మ బోనాల జాతర అంగరంగ వైభవంగా జరిగింది. పాలవాగు ఒడ్డున అమ్మవారి బోనంను నెత్తిన ఎత్తుకొని మైసమ్మ ఆలయంలో రాష్ట్ర కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి సమర్పించారు. పోతురాజుల విన్యాసాలు చేస్తుండగా, జోగినిలు భక్తి పారవశ్యంతో అమ్మవారికి బోనం సమర్పించారు. డపు చప్పుళ్ళు, వాయిద్యాల నడుమ సుమారు 250 బోనాలతో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బోనం సమర్పించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా నిర్వాహకులు ప్రత్యేక క్యూ లైన్ ఏర్పాటు చేశారు. జాతరలో ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా మంచిర్యాల డీసీపీ భాస్కర్, ఎసిపి రవికుమార్, అధ్వర్యంలో మందమర్రి సీఐ శశిధర్ రెడ్డి సారధ్యంలో రామకృష్ణాపూర్ ఎస్సై రాజశేఖర్ గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు. కలకాలం సల్లంగ చూడమ్మా మైసమ్మ అని ఆ తల్లిని వేడుకొని భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు.



# గిరిజన సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు కిషన్ నాయక్ కి సత్కారం

**మహబూబాబాద్ బ్యూరో, జులై 20(జనం సాక్షి):** హైదరాబాదులోని హ్యూమన్ రైట్స్ నేషనల్ కాన్ఫరెన్స్ సందర్భంగా అనేక సామాజిక అంశాలపై ఉద్యమాలు చేస్తూ దళిత, గిరిజన, ఆదివాసి, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నందుకు గాను గిరిజన సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు గుగులోత్ కిషన్ నాయక్ కి హ్యూమన్ రైట్స్ కమిషన్ మాజీ చైర్మన్ జస్టిస్ చంద్రయ్య చేతుల మీదుగా ప్రశంసా పత్రము, సత్కారం పొందడం జరిగింది. ఈ కార్యక్రమానికి హైకోర్టు మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు సీనియర్ న్యాయవాది రఘునాథ్, ఉస్మానియా యూనివర్సిటీ డీన్ ఫ్యాకల్టీ ఆఫ్ లా రిటైర్డ్ ప్రొఫెసర్ డా. గాలి వినోద్ కుమార్ హాజరై మానవ హక్కులు విలువలు అనేక సామాజిక పరిస్థితుల పై అవగాహన కల్పించడం జరిగింది. అదేవిధంగా ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని నలుమూలల నుంచి మనవ హక్కుల మీద పనిచేస్తున్నటువంటి కార్యకర్తలు వివిధ సంఘ నాయకులు హాజరవ్వటం జరిగింది.

# ఎమ్మెల్యే దొంతిని కలిసిన మున్నూరు కాపు సంఘం నాయకులు



**చెన్నారావుపేట, జూలై 20(జనం సాక్షి):** మండలంలోని జల్లి గ్రామ మున్నూరు కాపు సంఘం నూతన అధ్యక్షులు ఇండ్ల సునీల్ అధ్యక్షతన ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డిని మున్నూరు కాపు సంఘ సభ్యులందరూ మర్యాదపూర్వకంగా ఆదివారం కలిశారు. మున్నూరు కాపు సంఘం నూతన భవన నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని కోరారు. దీంతో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం ఉపాధ్యక్షులు తుమ్మేటి సుభాష్, ప్రధాన కార్యదర్శి మెండె విజేందర్, కోశాధికారి కస్తూరి వీరన్న, క్యాషియర్ పిల్లల వీరన్న, సంఘ సభ్యులు ఇండ్ల రవి, ఇండ్ల సుధీర్, పోలిశెట్టి సతీష్, మెండె స్వామి, సముద్రాల సుధాకర్, సముద్రాల బిక్షపతి, రొట్టె జంపయ్య, దొడ్డ సాంబయ్య, నూనె సాంబయ్య, మర్రి సురేష్, నూనె దామోదర్, నూనె శ్రీనివాస్, కస్తూరి వెంకటేశ్వర్లు, గందె అన్వేష్, నాసం నవీన్, మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి, అంబాల రవి, సంపంగి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



గణపురం, జూలై 20(జనం సాక్షి) : పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం ఆదివారం గణపురం మండల కేంద్రంలో జరిగింది. 1996-97 సంవత్సరంలో విశ్వభారతి విద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఈ సమ్మేళనం నిర్వహించారు.ఈ సందర్భంగా తాము చదువుకున్న సమయంలోని చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఒకరినొకరు కుటుంబ విషయాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

# రైతు సమస్యలు పరిష్కరించకపోతే సిఎం ఇంటి ముందు ధర్నా చేస్తాం

**మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు**




**పెద్దవంగర, జులై 20 (జనంసాక్షి) :** రైతు సమస్యలు పరిష్కరించకపోతే సిఎం ఇంటి ముందు ధర్నా చేస్తాం మాజీ మంత్రి ఎర్రబెల్లి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం లో పాల్గొన్న మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు,ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతు సమస్యలు పరిష్కరించకపోతే సిఎం ఇంటి ముందు ధర్నా చేస్తామని మాజీ మంత్రి ఎర్రబెల్లి అన్నారు. నీళు ఎన్ని రోజుల్లో విడుదల చేస్తారో చెప్పండి.రైతులకోసం పాదయాత్ర చేస్తే దాన్ని కూడా వక్రీకరించడం వాళ్ళ మూర్కత్వానికి నిదర్శనం మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు రైతులను ఆగం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని రోజుల్లో నీళ్లు వదులుతారో చెప్పండి అప్పటివరకు వేచి చూస్తామని, తదుపరి కార్యాచరణ పాదయాత్ర చేసి ఈ ప్రభుత్వం మెడలు వంచి అయినా సరే రైతులకు సాగునీరు అందియడమే మా ఉద్దేశం. ప్రతి చోట కాలువల వెంబడి సాగులో ఉన్న ఎండిపోతున్నాయి. రైతులకు భరోసాగా ఈ రైతు పాదయాత్ర చేపట్టానని, వానాకాలం పంటలకు నీళ్లు ఇవ్వని కాంగ్రెస్ ప్రభుత్వం.. అన్నదాతల పట్ల కపట ప్రేమ చూపుతోందని వాపోయారు.కాంగ్రెస్ ప్రభుత్వనికి పంటలపై ముందు చూపు లేదన్నారు కాలువలకు నీళ్లు ఇవ్వకపోతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటిముందు రైతులతో మహాధర్నా కార్యక్రమం నిర్వహిస్తానని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి హయాంలో ఇక్కడి శాసనసభ్యులు,అధికారులు నిద్రావస్థలో పని చేస్తున్నారని, కానీ కేసీఆర్ హయాంలో రైతులకు దేవాదుల, ఎస్ఆర్ఎస్పి ద్వారా 360 రోజులు నీళ్లు అందించామన్నారు.మూడు నెలల ముందే సమీక్షలు చేసి చెరువులు నిండు కుండాల నింపే ప్రణాళికలు సిద్ధం చేశామని గుర్తు చేశారు. రెండేళ్ల నుంచి రైతులు అరిగోసా పడుతున్నారని,ఇప్పటికైనా కాలయాపన చేయడం మానుకోవాలి అన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే వేలా ఎకరాలు నీళ్ల లేక ఎండిపోయాయని, రైతులకు రైతు బంధు, రైతు భీమా, రుణ మాఫీ లేదని ఎద్దేవా చేశారు సర్కార్ దొంగ హామీలు దేవుడెరుగు రైతులను మోసం చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ,సోమిరెడ్డి, శ్రీరాం సుధీర్, సంజయ్, రాము,వేముల రఘు, యాకయ్య,చిలుక బిక్షపతి తదితరులు పాల్గొన్నారు

# ఈజీ మనీని నమ్మొద్దు.. ఇబ్బందుల్లో పడొద్దు

## డిజిటల్ లావాదేవీలతో జాగ్రత్త..!

**నకిలీ యాప్‌ల మాయలో పడి ట్రేడింగ్ కోసం ఏపీకే ఫైల్స్ డౌన్లోడ్ చేయొద్దు**

**ఎప్పటికప్పుడు ఆపరేటింగ్ సిస్టం, సాఫ్ట్‌వేర్ బ్రౌజర్లు అప్డేట్ చేసుకోవాలి**

**నిషేధిత మత్తు పదార్థాలు విక్రయించినా, వినియోగించినా కఠిన చర్యలు : కొండమల్లేపల్లి సిఐ నవీన్ కుమార్**

**కొండమల్లేపల్లి, జులై 20 (జనంసాక్షి) :** సాంకేతిక పరిజ్ఞానం పెరిగిన నేపథ్యంలో ఆర్థిక నేరాలు ఎక్కువవుతున్న పరిస్థితులలో డిజిటల్ లావాదేవీల పైన ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకొని అనునిత్యం అప్రమత్తంగా ఉండాలని, యువత తాత్కాలిక ఆనందం కోసం మత్తు పదార్థాలకు బానిసలు అవుతున్నారని యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఎవరైనా నిషేధిత మత్తు పదార్థాలు విక్రయించినా వినియోగించినా చట్టపరమైన కఠిన చర్యలు ఉంటాయని కొండమల్లేపల్లి సిఐ నవీన్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ డిజిటల్ లావాదేవీలు చేస్తున్నప్పుడు జాగ్రత్తగా ఉండటం చాలా ముఖ్యం అని సైబర్ నేరగాళ్లు వివిధ మార్గాల ద్వారా మీ ఆర్థిక సమాచారాన్ని దొంగలించడానికి ప్రయత్నిస్తారని మీ అన్ని ఖాతాల కోసం ఎవరు ఊహించలేని పాస్‌వర్డ్‌లను ఉపయోగించాలన్నారు. ఇటీవల కాలంలో సైబర్ మోసాలు బాగా పెరిగిపోవడం వలన యువకులు, ఉద్యోగస్తులు, వ్యాపారస్తులు, మహిళలు, వృద్ధులను లక్ష్యంగా చేసుకొని సైబర్ నేరగాళ్లు రెచ్చిపోతున్నారన్నారు. రకరకాల పేర్లతో ఖాతాదారులను మరిపించి ప్రజల సొమ్మును దోచుకుంటున్నారన్నారు.

బ్యాంకులు, క్రెడిట్ కార్డులతో మోసాలకు పాల్పడుతూ భారీగా డబ్బులు కొట్టేస్తున్నారని ప్రభుత్వ పథకాల పేర్లతోనూ మోసాలకు పాల్పడుతున్నారన్నారు. కేవైసీ గడువు ముగిసిందని అప్డేట్ చేసుకోవడానికి ఈ లింకుపై క్లిక్ చేయండి అంటూ మెసేజెస్, కాల్స్, ఇమెయిల్ ఏవైనా వస్తే జాగ్రత్త పడాలని పొరపాటున ఈ లింకులను క్లిక్ చేస్తే స్కామర్ల బారినపడినట్లే అని అన్నారు. దేశంలో డిజిటలైజేషన్ పుణ్యమా అని డిజిటల్ లావాదేవీలు అనతికాలంలో గణనీయంగా పెరిగిపోయాయని ప్రజలందరూ ఆన్‌లైన్ చెల్లింపులకే అలవాటు పడ్డారన్నారు. చిన్న కిరాణా దుకాణం మొదలు ఎల్ఐసీలు, ఈఎంఐలు, డౌన్ పేమెంట్స్, టికెట్ బుకింగ్, మాల్స్‌లో బిల్లుల చెల్లింపులు అధికంగా ఆన్‌లైన్ డిజిటల్ రూపంలోనే జరుగుతున్నాయని చిన్నచిన్న పేమెంట్ల నుంచి కొత్త వాహనం ఇంకేదో విలువైన వస్తువులు కొనుగోలు చేసేటప్పుడు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఇతరులకు డబ్బులు పంపించే సమయంలో అదనంగా





సిఐ నవీన్ కుమార్

ఒక్క నంబర్ ఎంటర్ చేసినా నష్టం పెద్దదే అవ్వొచ్చునని మీరు పంపించాల్సిన మొత్తంలో అదనంగా మరో సున్నా ఎంటర్ చేస్తే వ్యాల్యూ మొత్తం మారిపోతుందని కాబట్టి చెల్లింపుల సమయంలో అమౌంట్ ఎంటర్ చేసేటప్పుడు ఒకటికి రెండుసార్లు చెక్ చేసుకోవడం చాలా ఉత్తమం అన్నారు. మీరు పంపించే డబ్బు స్నేహితులకో లేదా బంధువులకో అయితే ఇబ్బందేమీ ఉండదని తెలియని వ్యక్తులు లేదా విదేశీ సంస్థలకు చెల్లింపులు చేస్తే వాటిని తిరిగిపొందాలంటే నానా పేచీ ఉంటుందన్నారు. మరోవైపు డబ్బు సరిచూసుకోవడంతోపాటు ఎంటర్‌చేసే వివరాల విషయంలోనూ చాలా జాగ్రత్తగా ఉండాలని కొంతమంది ఖాతాల్లో కోట్ల రూపాయాలు జమయ్యాయని వింటుంటామని కీలకమైన సమాచారం ఎంట్రీలో తప్పిదాల కారణంగానే ఇలాంటివి జరుగుతుంటాయని తెలిపారు.

బహిరంగ ప్రదేశాలలో ఉన్న వైఫై నెట్‌వర్క్‌లను ఉపయోగించడం సురక్షితం కాదన్నారు. హ్యాకర్లు మీ డేటాను దొంగలించగలరని వీలైతే మీ సొంత ఇంటర్నెట్ కనెక్షన్‌ని ఉపయోగించడం ఉత్తమం అన్నారు. ప్రతి సారి మీ ఆపరేటింగ్ సిస్టమ్, బ్రౌజర్‌లు, ఇతర సాఫ్ట్‌వేర్‌లను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయండం చాలా ఉపయోగం అన్నారు. కొత్త అప్‌డేట్‌లు భద్రతా సమస్యలను పరిష్కరిస్తాయని తెలిపారు. మీ ఆర్థిక సమాచారాన్ని ఎవరితో పంచుకోవద్దని ఎవరైనా మీ ఆర్థిక సమాచారాన్ని అడిగితే వారికి ఇవ్వవద్దని బ్యాంకు లేదా ఇతర ఆర్థిక సంస్థలు మీ వ్యక్తిగత సమాచారం కోసం ఎప్పుడూ అడగవన్నారు. మీ ఖాతా లావాదేవీలను క్రమం తప్పకుండా తనిఖీ చేసుకోవడం చాలా ఉత్తమం అన్నారు. ఏవైనా అనుమానాస్పద లావాదేవీలు ఉంటే మీ బ్యాంకుకు తెలియజేయండి అని అన్నారు. స్కామర్ల బారిన పడకుండా ఉండాలంటే అనుమానాస్పద లింకులు స్పందించే ముందు సమాచారాన్ని ధ్రువీకరించుకోవాలని, అనుమానాస్పద లింకులను క్లిక్ చేయకుండా చూసుకోవాలన్నారు. నగదు లావాదేవీలను బ్యాంకుల ద్వారా మాత్రమే నిర్ధారించుకోవడం ఉత్తమం అన్నారు. అనుమానాస్పద కాల్స్, నంబర్లపై రిపోర్ట్ చేయాలని అధిక రాబడి పథకాల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. వ్యక్తిగత బ్యాంకు వివరాలు ఎవరితోనూ పంచుకోవద్దు అని సూచించారు. క్రెడిట్ కార్డు మోసాలు, తక్కువ వడ్డీకే అధిక లోన్ సదుపాయాల లాంటి మోసాలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. ఎవరైనా ఆన్లైన్ సైబర్ మోసాలకు గురైతే 1930 నెంబర్ లేదా స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయొచ్చు అన్నారు. 1930 నంబర్ అనేది జాతీయ సైబర్ నేరాల హెల్ప్‌లైన్ నంబర్. దీనిని భారత ప్రభుత్వం ప్రత్యేకంగా సైబర్ మోసానికి సంబంధించిన ఫిర్యాదుల కోసం ప్రారంభించిందని ఈ నంబర్‌కు కాల్ చేయడం ద్వారా మీకు జరిగిన ఎలాంటి ఆన్‌లైన్ మోసాల గురించి అయినా మీరు సమాచారం ఇవ్వవచ్చునని ఈ నంబర్ దేశవ్యాప్తంగా పనిచేస్తుందన్నారు. అన్ని రాష్ట్రాల పోలీసులు దీనికి మద్దతు ఇస్తారని అన్నారు. కొండమల్లేపల్లి సర్కిల్ పరిధిలో ఎవరైనా ఆన్లైన్ మోసాలు చేశారని ఫిర్యాదులు వచ్చినా, ఉద్దేశ పూర్వకంగా సైబర్ నేరాలకు పాల్పడినా అటువంటి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు ఉంటాయని సిఐ హెచ్చరించారు.

# మట్టి చేతుల్లో.. దేశ ప్రేమ హృదయాల్లో..

### మొక్కలు నాటిన జమాత్ ఇ ఇస్లామీ హింద్ చిన్నారులు



**బూర్గంపహాడ్ జూలై 20 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం సారపాక జమాత్ ఇ ఇస్లామీ హింద్ మహిళా విభాగం ఆధ్వర్యంలో ఆదివారం నాడు మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జమాత్ ఇ ఇస్లామి హింద్ సభ్యులు మాట్లాడుతూ.. మట్టి, మొక్కలు చేతుల్లో దేశ ప్రేమ హృదయాల్లో భారత దేశంలోని ప్రతి బిడ్డ ఒక చెట్టు నాటాలనే ముఖ్యోద్దేశం తో జమాత్ ఇ ఇస్లామీ హింద్ పిల్లలతో సృజనాత్మకతకై ఒక పెద్ద కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. చిన్నారుల కోసం చిన్నారుల ద్వారా పెద్దల సంరక్షణలో నిర్వహించే ఈ కార్యక్రమం పిల్లలలో ఇస్లామిక్ విలువలతో పాటు దేశ ప్రేమ, దేశ సేవ సామాజిక విలువలతో పాటు దేశ చైతన్యం, నాయకత్వ లక్షణాలతో తీర్చిదిద్ది వారి సంపూర్ణ సమగ్రాభివృద్ధికై తీర్చిదిద్దాలన్నారు. పిల్లల అభివృద్ధే లక్ష్యంగా జె ఐ హెచ్ ఒక మహత్తర మిషను "మట్టి చేతుల్లో.. దేశ ప్రేమ హృదయాల్లో" అనే నినాదం తో దేశవ్యాప్త ఉద్యమాన్ని జూన్ 25 నుంచి జూలై 25 వరకు ప్రారంభించింది. దీని లక్ష్యం 10 లక్షల మొక్కలు నాటి వాటి సంరక్షణా బాధ్యతను చిన్నారులకు అప్పగించడం. భారతదేశాన్ని ఆకుపచ్చగా ఆహ్లాదకరంగా మార్చడం, చెట్లను జాగ్రత్తగా చూసుకోవడం ప్రకృతి పట్ల ప్రేమ, పర్యావరణ సేవ బాధ్యత బాల్యము నుండే అలవడాలని ఈ ఉద్యమం ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ ఉద్యమంలో మనం చేసే పనులు మన పాఠశాలల తోపాటు ఇంటి దగ్గర కూడా ఒక చెట్టును నాటాలన్నారు. చెట్ల ద్వారా మనకు కలిగే ప్రయోజనాలు పిల్లలకు వివరించారు. మనిషి ఈ ధరిత్రిపై అడుగు పెట్టకముందే ఆ దైవం ఈ ప్రపంచాన్ని ఎన్నో రకాల వృక్ష జాతులతో అలంకరించాడు. నీడవెచ్చే చెట్ల క్రింద మలమూత్రాలు చేయడాన్ని ప్రకర్ష ప్రవక్తస తీవ్రంగా ఖండించారన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఐటిసి పిఎస్పిడి మహిళా వైద్యాధికారి అమృత, జమాత్ ఇ ఇస్లామీ హింద్ మహిళా సభ్యులు రుబినా, మస్రత్, రఫత్, వాసిఫా, పర్వీన్, రజియా బేగం, హాజీ బేగం, తస్లీమా భాను, సఫియా, కరిష్మా, జమాత్ ఇ ఇస్లామి హింద్ సారపాక సభ్యులు జహీర్ పాషా, షేక్ అబ్దుల్ సలీం, జహూర్ పాషా, సైదుద్దీన్ పాల్గొన్నారు.

# అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

**సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ డిమాండ్**




**భూదాన్ పోచంపల్లి, జూలై 20(జనం సాక్షి):** అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వాలని, నిర్మాణం చేపట్టిన వారికి వెంటనే మొదటి దప డబ్బులు విడుదల చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం భూదాన్ పోచంపల్లి మండలంలోని పిల్లయిపల్లి గ్రామంలో సిపిఎం గ్రామ శాఖ సమావేశం కంజర్ల అశోక్ అధ్యక్షతన జరుగగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ గ్రామాలలో అనేకమంది పేదలు నిరుపేదలు ఎలాంటి ఆధారం లేని వాళ్ళు నిలవ నీడ లేని వాళ్ళు చాలామంది ఉన్నారని వారందరికీ పార్టీలకతీతంగా ఇంటి స్థలం ఉండి ఇల్లు లేకున్నా, ఒకే ఇంట్లో ఇద్దరు ముగ్గురు కుటుంబాలు కాపురాలు ఉంటున్న వారికి మొదటి ప్రాధాన్యతగనే గుర్తించి ఇందిరమ్మండ్లను ఇవ్వాలని ప్రభుత్వానికి సూచించారు. జిల్లాలో అక్కడక్కడ రాజకీయాలు చేస్తూ అర్హత ఉన్న ఇండ్లు ఇవ్వడం లేదని అన్నారు. ఇప్పటికైనా పారదర్శకంగా పేదలకు ఇల్లు మంజూరు చేయాలని సూచించారు. ప్రభుత్వం ఇండ్ల బునాది తీయగానే వెంటనే మొదటి దప బిల్లు ఇవ్వాలని లేకపోతే సొంత డబ్బులు పెట్టుకుని బునాది, బేస్మెంటు నిర్మాణం చేసే పరిస్థితిలో కూడా చాలామంది పేదలు లేరని అన్నారు. అలాంటి వారిని గుర్తించి ప్రభుత్వమే మెటీరియల్ ఇప్పియాలని అన్నారు. ఈ కార్యక్రమం లో సిపిఎం మాజీ డివిజన్ కార్యదర్శి గూడూరు అంజిరెడ్డి, మండల కార్యదర్శివర్గ సభ్యులు మంచాల మధు, గూడూరు బుచ్చిరెడ్డి, అందెల జ్యోతి, శాఖ కార్యదర్శి పత్తి బిక్షపతి, శాఖ సభ్యులు పగిళ్ల మల్లారెడ్డి, కాగు నర్సింహ , బాత్మక బిక్షపతి, అశోక్ పాల్గొన్నారు.



## తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలకు తోడ్పాటు

**ఆత్మకూరు ఎస్ (జనంసాక్షి) :** మండల పరిధిలోని గట్టికల్ గ్రామంలో గత రెండు వారాల క్రితం తల్లీ మోరపాక లక్ష్మి, తండ్రీ మోరపాక రాములు, తాత బిక్షంను ఒకేసారి కోల్పోయి అనాథలైన పిల్లలకు హెల్పింగ్ హ్యాండ్ సంస్థ వెన్నంటే నిలిచింది. ఆ సంస్థ ద్వారా లక్షా 55వేల రూపాయలను తొమ్మిదేళ్ల మోరపాక శివ, నాలుగేళ్ల మోరపాక సాయికి అందజేశారు. రాష్ట్ర విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న జిఎం, అకౌంట్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంజయ్య, పోలీస్ డిపార్టుమెంటులో పనిచేస్తున్న ఇన్‌స్పెక్టర్లు చెరుకు నాగరాజు, లింగయ్య, రాజు, మహారాజ్‌లు తమ హెల్పింగ్ హాండ్స్ సంస్థ ద్వారా ఎన్నో సహాయ సహకారాలు అందజేసినట్లు అంజయ్య తెలిపారు. పిల్లల బాగోగులకోసం తర్వాత కాలంలో కూడా అన్ని రకాల సహకారం అందిస్తామన్నారు. చిన్నబాబు సాయి చదువులకు అయ్యే ఖర్చు 1నుంచి 10వ తరగతి వరకు అయ్యే పూర్తి ఖర్చు ఒకటే సారి స్కూల్‌లో కట్టేస్తామని హామీ ఇచ్చారు. అనాథ పిల్లలకు ఆసరా నిలిచి అందరిచే సహాయ సహకారాలు అందజేసెలా చేయూత నిస్తూ వారి బాగోగులు చూస్తున్న ఇదే గ్రామానికి చెందిన రాచకొండ రమేష్ హేమలత దంపతులను, అనాథ పిల్లలకు సహకారం అందిస్తున్న దాతలకు, గ్రామ ప్రజలకు అభినందనలు తెలిపారు. అక్కడికి వచ్చిన గ్రామస్తులు హెల్పింగ్ హ్యాండ్ సభ్యుల కు దాతల కు కృతజ్ఞతలు తెలిపారు.

# గీత వృత్తిలో ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోండి

**గీత వృత్తి దారులకు ఉపాధి కల్పించాలి**

**తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చౌగాని సీతారాములు**



**చండూరు, జులై 20 (జనంసాక్షి) :** లక్షలాదిమంది ఆధారపడి జీవిస్తున్న కల్లుగీత వృత్తిలో ఉపాధి అవకాశాలు మెరుగుపరిచి వృత్తిలో ప్రమాదాలు నివారించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి చౌగాని సీతారాములు, వృత్తి సంఘాల రాష్ట్ర నాయకులు బండ శ్రీశైలం అన్నారు. ఆదివారం చండూరు మండల కేంద్రంలోని శీలా అనసూర్య శంకర్ రావు ఫంక్షన్ హాల్ లో తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం మండల మహాసభలను కల్లుగీత కార్మిక సంఘం సీనియర్ నాయకులు చాపల మారయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో ఐదు లక్షల కుటుంబాలు కల్లుగీత వృత్తి పైనే ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారని ఆయన అన్నారు. గీత వృత్తి పైనే ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలకు ఉపాధి కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందన్నారు. బడా పెట్టుబడిదారులు తయారు చేస్తున్న లిక్కర్లు, కోకో కోలా లాంటి శీతల పానీయాల వల్ల కల్లు అమ్మకాలు పడిపోతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తే ఈ పానియాల వలన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఖజానా నింపుకోవడానికి ప్రోత్సహిస్తున్నాయని ఆయన అన్నారు. తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు కొండ వెంకన్న మాట్లాడుతూ, కొంతమంది వ్యాపారులు కల్లు కల్తీ చేస్తున్నారనే నేపంతో కల్లు పైనే దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన అన్నారు. వృత్తి చేసే వారందరికీ కాటమయ్య కిట్లు ఇవ్వాలని, పెండింగ్ ఎక్స్రేషియా డబ్బులు వెంటనే విడుదల చేయాలని, నల్లగొండ జిల్లాలోనే నీరా, తాటి ఉత్పత్తుల కేంద్రాన్ని ప్రారంభించాలని, నీరా కేఫ్ టెండర్ వేసి దాని ద్వారా ఆదాయం వచ్చే కల్లుగీత కార్మికుల సంక్షేమానికి ఖర్చు చేయాలని వారన్నారు. ఆగస్టు 2 నుండి 18 వరకు అమరుల యాదిలో సామాజిక చైతన్య యాత్రలను జిల్లాలోనే కాకుండా అన్ని మండల కేంద్రాల్లో, గ్రామాల్లో జరపాలన్నారు. ఈ కార్యక్రమంలో వృత్తి సంఘాల రాష్ట్ర నాయకులు బండ శ్రీశైలం, తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు కొండ వెంకన్న, కల్లుగీత కార్మిక సంఘం సీనియర్ నాయకులు చాపల మారయ్య,తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు పామను గుండ్ల అచ్చాలు, ఉప్పల గోపాల్, గీత కార్మిక సంఘం నాయకులు జెర్రిపోతుల ధనుంజయ, మొగుదాల వెంకటేశం, చిట్టిమల్ల లింగయ్య, అయిత గోని మల్లేష్ గౌడ్, వేముల లింగస్వామి,సొసైటీ అధ్యక్షులు నకరకంటి బిక్షమయ్య, బోయపల్లి శంకరయ్య, గుణగంటి యాదయ్య, పడసబోయిన యాదగిరి, పెద్దగాని నరసింహ, బొమ్మరగోని నరసింహ, తందార్ పల్లి యాదయ్య, దేశిడి వెంకన్న, పడసనబోయిన రామస్వామి, ఈరటి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



# సీఎం రేవంత్‌రెడ్డిపై పోలీసులకు బీఆర్ఎస్ నాయకుల ఫిర్యాదు

**హైదరాబాద్, జూలై 20 (జనంసాక్షి) :** బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్‌తో పాటు ఆయన కుటుంబసభ్యుల మీద అనుచిత వ్యాఖ్యలు చేసిన సీఎం రేవంత్‌రెడ్డి మీద క్రిమినల్ కేసు నమోదు చేయాలంటూ బీఆర్ఎస్ నాయకురాలు సుమిత్రా అనంద్‌తో పాటు పలువురు కార్యకర్తలు బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈనెల 18న నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్‌లో జరిగిన బహిరంగసభలో రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్ రాష్ట్ర అభివృద్ధిని ఓర్వలేకపోతున్నారని అన్నారు. బావిలో దూకి చావు.. పెట్రోల్ పోసుకుని చావు.. మీ కుటుంబసభ్యులు కూడా పెట్రోల్ పోసుకుని ఆత్మహత్య చేసుకోండి.. అంటూ అత్యంత దారుణమైన వ్యాఖ్యలు చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. రాజ్యాంగబద్ధమైన సీఎం పదవిలో ఉంటూ ప్రతిపక్ష నేతను ఆత్మహత్య చేసుకోవాలంటూ వ్యాఖ్యలు చేసిన రేవంత్‌రెడ్డి మీద వెంటనే క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఫిర్యాదులో కోరారు. ఈ మేరకు పోలీసులు ఫిర్యాదు స్వీకరించి న్యాయసలహా అనంతరం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కాగా తమ ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు అక్నాలెడ్జ్‌మెంట్ ఇవ్వకపోవడంపై సుమిత్రా అనంద్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్ష పార్టీకి చెందిన కార్యకర్తలపై ఎలాంటి ఆధారాలు లేకున్నా కేసులు పెట్టే పోలీసులు సీఎం రేవంత్‌రెడ్డి మీద ఫిర్యాదు చేస్తే కేసు ఎందుకు పెట్టరంటూ ప్రశ్నించారు.

# శిక్షణ ఇచ్చే సంస్థగా గుర్తింపు తీసుకురావాలి

**జైలు అంటే శిక్షించే సంస్థ కాదు..**

### ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి




**కాప్రా, జూలై 20 (జనంసాక్షి) :** కేంద్ర కారాగారం అంటే శిక్షించే సంస్థ కాదని, శిక్షణ ఇచ్చే సంస్థగా గుర్తింపు తీసుకువచ్చేందుకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి పేర్కొన్నారు. చర్లపల్లి కేంద్ర కారాగారంలో ఆదివారం ప్రొఫెసర్ రామిరెడ్డి మెమోరియల్ యాక్టివిటీస్‌లో భాగన్లు బీఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఖైదీల కోసం లీగల్ రైట్స్ అండ్ పర్సనాలిటి డెవలప్‌మెంట్ అంశంపై అవగాహన కారక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేటి యుగంలో విద్య అందరికి అవసరమని, సమాజ అభివృద్ధి కోసం అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ కృషి చేస్తుందన్నారు. కేంద్ర కారాగరంలో శిక్ష అనుభవించే ఖైదీలకు విద్యను అందించేందుకు కృషి చేస్తున్నామని ఆయన తెలిపారు. అకాడమీ డైరెక్టర్ ప్రొఫెసర్ పుష్ప చక్రపాణి మాట్లాడుతూ.. క్షణికావేశంలో చేసిన తప్పులను ఖైదీలు సరిదిద్దుకొని విద్యను అందిపుచ్చుకొవాలని సూచించారు. జైలు జీవితం అనంతరం ఖైదీలకు విద్య ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కేంద్ర కారాగారం సూపరింటెండెంట్ శివకుమార్‌గౌడ్ మాట్లాడుతూ.. కేంద్ర కారాగారంలో శిక్ష అనుభవిస్తున్న ఖైదీల సంక్షేమానికి జైళ్ల శాఖ కృషి చేస్తుందని, ఇప్పటికే పలు సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నామని ఆయన తెలిపారు. అనంతరం ప్రొఫెసర్ బీనా చింతలపూరి కుటుంబం మానవ విలువలపై అవగాహన కల్పించగా ప్రొఫెసర్ మురళీకృష్ణ న్యాయం పొందే హక్కులపై అవగాహన కల్పించారు. అదేవిధంగా ప్రొఫెసర్ సుధారాణి ఖైదీల న్యాయమైన హక్కులు వ్యక్తిత్వ వికాసంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటెండెంట్లు కాళిదాస్, శశికాంత్, రామయ్య, జైలర్ జ్యోతిర్మయిరెడ్డిలతో పాటు డిప్యూటీ జైలర్లు, వార్డెన్లు, ఖైదీలు పాల్గొన్నారు.

# నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి) :** నేడు బోనాల పండుగ సందర్భంగా ప్రభుత్వ సెలవు దినం కావున సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం ఉండదని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి కలెక్టరేట్‌కు రావద్దని అన్నారు.

# మున్నూరు కాపు ఉద్యోగులకు సరైన పోస్టింగులు ఇవ్వడం లేదు : ఆర్జేసి కృష్ణ



**ఖమ్మం (జనం సాక్షి) :** మున్నూరు కాపు ఉద్యోగులకు సరైన పోస్టింగ్ లు ఇవ్వడం లేదు అని మున్నూరు కాపు సంక్షేమ సంఘం సీనియర్ నాయకులు గుండాల కృష్ణ అన్నారు.తెలంగాణ మున్నూరు కాపు ఉద్యోగులు, విశ్రాంత సంఘం 3వ వార్షోత్సవ సమావేశం ఆదివారం జరిగింది.సమావేశానికి కృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ కానీ,రెవిన్యూ కానీ ఏ డిపార్ట్మెంట్ అయినా మున్నూరు కాపు లకు సరైన పోస్టింగ్ లు ఇవ్వడం లేదు అని అన్నారు.గతంలో జిల్లాలో రెవిన్యూ లో కలెక్టరు లు గా,పోలీసు శాఖలో ఎస్పీలుగా,విద్యా శాఖలో డిఇఒలుగా పనిచేసి వారి సేవలు అందించి రాణించారన్నారు.ప్రస్తుతం ప్రాధాన్యత గల పదవుల్లో వారు ఉండకుండా అడ్డుపడుతున్నారని తెలిపారు. గతంకంటే ప్రస్తుతం ఈ వివక్ష ఎక్కువగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.దీనిని ప్రతీ ఒక్క కులస్తుడు గమనిస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం మున్నూరు కాపు కులస్థుల లకు సముచిత స్థానం కల్పించేలా సరైన పోస్టింగ్ లు ఇవ్వాలని,లేని యెడల భవిష్యత్ లో తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ప్రభుత్వ మున్నూరుకాపు ఉద్యోగులు, విశ్రాంతి ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు పెద్దబోయిన నాగరాజు, సెక్రటరీకర్నాటి సోమయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ రాకం శ్యామ్ బాబు,ట్రెజరర్ దేవిసెట్టి వెంకటేశ్వర్లు, అసోసియేట్ ప్రధాన సలహాదారు కనకం జనార్దన్ సభ్యులు, అచ్యుత్, రాజోలు శ్రీశైలం, నిమ్మల మురళీ, రంగా నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాలలో పాముకాటుతో విద్యార్థిని మృతి

**కొత్తగూడెం (జనంసాక్షి) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. దుమ్ముగూడెం మండలం గౌరవరం ఆశ్రమ పాఠశాలలో నవ్యశ్రీ అనే ఆరో తరగతి చదువుతున్న విద్యార్థిని పాము కాటుకు గురైంది. గమనించిన తోటి విద్యార్థులు.. ఉపాధ్యాయులకు చెప్పగా, హుటిహుటిన దగ్గర్లోని ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆదివారం సాయంత్రం నవ్యశ్రీ మృతిచెందింది. దీంతో ఉపాధ్యాయులతో పాటు తోటి విద్యార్థులంతా కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

## జూరాలకు కొనసాగుతున్న వరద.. 19 గేట్లు ఎత్తివేత

**గద్వాల (జనంసాక్షి)**

కృష్ణా బేసిన్‌లో కురుస్తున్న భారీ వర్షాలతో కర్ణాటకలోని ఆల్మట్టి, నారాయణపూర్ ప్రాజెక్టుకు వరద పోటెత్తుతున్నది. దీంతో కర్ణాటకు జలాశయాల నుంచి భారీగా వరద నీరు జూరాల జలాశయానికి వచ్చి చేరుతుండటంతో జూరాల వద్ద కృష్ణమ్మ జలసందడి చేస్తోంది.

**కర్ణాటక జలాశయాల నుంచి**

జూరాలకు 1,15,000 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదు కాగా అవుట్ ఫ్లో 1,07,006 క్యూసెక్కులు నమోదైంది. ఇందులో స్పిల్‌వే ద్వారా 74,081 క్యూసెక్కులు, విద్యుత్ ఉత్పత్తి ద్వారా 29,464 క్యూసెక్కులు వరద నీటిని వినియోగిస్తున్నారు. దీంతో పాటు ఆయకట్టు మీద ఆదారపడిన నెట్టెంపాడు లిఫ్ట్‌కు 750 క్యూసెక్కులు, కుడి,ఎడమ కాలువలకు 1630, సమాంతర కాలువలకు 700, భీమా లిఫ్ట్‌కు 750 క్యూసెక్కులు, కోయిల్ సాగర్ ఎత్తిపోతలకు 315 క్యూసెక్కుల చొప్పున విడుదల చేస్తున్నారు. జూరాల జలాశయం పూర్తిస్థాయి నీటి నిల్వ 9.657 టీఎంసీలకు గాను ఇప్పుడు 7.389 టీఎంసీల నీరు నిల్వ ఉన్నది.

# ఆత్మ రక్షణకు కరాటే దోహదపడుతుంది

### షీ టీమ్ ఎస్ఐ నీలిమ



**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి) :** విద్యార్థుల ఆత్మ రక్షణకు కరాటే ఎంతో ఉపయోగపడుతుందని సూర్యాపేట షీ టీం ఎస్ఐ నీలిమ అన్నారు.సుమన్ షోటోఖాన్ స్పోర్ట్స్ కరాటే డు అకాడమీ ఆధ్వర్యంలో కరాటే మాస్టర్ జెవి రమణచే శిక్షణ పొంది ప్రతిభ కనబరిచిన కరాటే విద్యార్థులకు ఆదివారం ఆరంజ్, యెల్లో బెల్టులు, సర్టిఫికెట్స్ ప్రధానం చేసి మాట్లాడారు.ప్రస్తుత సమాజంలో విద్యార్థినిలు కరాటే నేర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు మార్షల్ ఆర్ట్స్ ఆవశ్యకతను తెలుసుకొని తమ పిల్లలకు కరాటే నేర్పించాలని కోరారు.ఎంతో మంది విద్యార్థిని విద్యార్థులకు కరాటే విద్యను నేర్పించడమే కాకుండా భవిష్యత్తులో ఉపయోగపడేలా వారికి బెల్టులు, సర్టిఫికెట్లు అందజేసి ప్రోత్సహిస్తున్న కరాటే మాస్టర్ జెవి రమణను అభినందించారు.ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ జెవి రమణ తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలలో ఎలుగుబంటి హల్‌చల్

**తిరుమల (జనంసాక్షి) :** తిరుమల ఘాట్ రోడ్డులో ఓ ఎలుగుబంటి హల్ చల్ చేసింది. ఆదివారం తిరుమల మొదటి ఘాట్ రోడ్డులో ఎలుగుబంటి సంచారం కలకలం రేపింది. మొదటి ఘాట్ రోడ్డులో ఉన్న వినాయక స్వామి గుడి పక్కన రోడ్డుపైకి వచ్చింది ఎలుగుబంటి. వాహనదారులు ఎలుగుబంటిని గమనించి.. ఎలుగుబంటి దృశ్యాలను సెల్ ఫోన్ కెమెరాలో బంధించారు.

# విపణి

## హైస్పీడ్ డేటాతో జియో కొత్త ప్లాన్

**● రోజూ 2జీబీ డేటా..**




ప్రముఖప్రైవేట్టెలికాంఆపరేటర్రిలయన్స్జియోరోజూ 2జీబీ హైస్పీడ్ డేటాతో రూ .1049 ప్రత్యేకప్రీపెయిడ్ప్లాన్నుప్రవేశపెట్టింది. రోజువారీ హై-స్పీడ్ డేటా, అపరిమిత కాలింగ్ , టాప్ ఓటీటీ ప్లాట్ ఫామ్ లకు ఉచిత యాక్సెస్ అందించే ప్రీపెయిడ్ ప్లాన్ కోసం చూస్తున్నట్లయితే ఈ జియో ప్లాన్ మీకు సరిగ్గా సరిపోతుంది. ఈప్లాన్ప్రయోజనాలేంటోఇక్కడవివరంగాతెలుసుకోండి.. ఈ రూ .1049 జియో ప్లాన్ మొత్తం 84 రోజులు చెల్లుబాటు అవుతుంది. ఇందు లోప్రతి రోజూ 2 జీబీ హై-స్పీడ్ డేటాలభిస్తుంది. అంటే మొత్తం 84 రోజుల్లో మొత్తం 168 జిబి డేటా ఆనందించవచ్చు. దీంతోపాటు అపరిమిత వాయిస్ కాలింగ్, రోజుకు 100 ఎస్ఎంఎస్లు కూడా లభిస్తాయి. ఈ ప్లాన్ అతిపెద్ద ఫీచర్ ఇది అందించే ఉచిత ఓటీటీ యాక్సెస్. వినియోగదారులు ఎటువంటి అదనపు రుసుముచెల్లించకుండా అనేక ప్రసిద్ధ స్ట్రీమింగ్ సర్వీసులకుయాక్సెస్పొందుతారు. వీటిలోఅమెజాన్ ప్రైమ్ లైట్ సోనీలివ్, జీ5, జియోటీవీ, జియో హాట్స్టార్ వంటివిఉన్నాయి. ఈ రీఛార్జ్ ప్లాన్ 50 జీబీ జియోఏఐక్లౌడ్ స్టోరేజ్, ఉచిత 5జీ డేటావంటి జియో నుండి కొన్ని ఇతర ప్రత్యేక ప్రయోజనాలను కూడా అందిస్తుంది.

## రంగులు వేయకున్నా ఇల్లు కలర్‌ఫుల్‌గా..



శ్రావణ మాసం వస్తుందంటే చాలు శుభ ముహూర్తాలు ప్రారంభమవుతాయి. వరుస పండగలతో సందడి నెలకొంటుంది. ఈ ఆనందాన్ని రంగులమయం చేస్తే ఇంటి అందం ద్విగుణీకృతమ వుతుంది.అయితే ఇంటికి రంగులు వేయించడం అందరికీ కుదరక పోవచ్చు. మరెలా? రంగులు వేయకున్నా ఇల్లు మెరవాలంటే శుభ్రం చేయడం కోసం కొంత సమయాన్ని వెచ్చించాలి. ఇందుకు ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలి. హడావుడి లేకుండానే ఓ పద్ధతి ప్రకారం ఇంటిని అలంకరించుకోవాలి.

**జనంసాక్షి:**మార్బుల్ ఫ్లోరింగ్ ఇంటికి అదనపు అందం, ఆకర్షణే. అయితే ఇదంతా తరచూ నిర్వహణ ఉన్నప్పుడే.. ఇంట్లోకి దుమ్ము, ధూళి రాకుండా నివారించాలి. దీని కోసం డోర్ మ్యాట్లు వాడకంతో సరిపెట్టకుండా ఇంటికి వచ్చే అతిథులు షూస్ బయటేవిప్పి ఇంట్లోకి వచ్చేలా చూసుకోవాలి. ఫ్లోరింగ్ శుభ్రత కోసం రసాయనాల జోలికి వెళ్లకుండా నీటిలో కొంచెం అమ్మోనియా కలిపితే శుభ్రం చేశాక ఫ్లోరింగ్ మెరిసిపోతుంది.ఇవి దుమ్మును ఎక్కువగా ఆకర్షిస్తాయి. తరచూ వ్యాక్యూమ్ క్లీనర్‌తో శుభ్రంచేయక తప్పదు. దుమ్ము పట్టడం వల్ల కార్పెట్ కళావిహీనంగా కన్పించవచ్చు. కాబట్టి నాలుగున్నర లీటర్ల నీటిలో ఓ కప్పు తెల్ల వెనిగర్‌ను కలిపి బ్రష్‌తో రుద్దితే కార్పెట్‌లోని వర్ణాలు మెరుస్తాయి. కార్పెట్‌పై కొన్నిసార్లు టీ, సిరా వంటి మరకలు పడితే వాటిని పోగొట్టడానికి పావు కప్పు తేనె సోడా, రెండు చెంచాల తెల్ల వెనిగర్‌తో చేసిన పేస్టు రుద్దాలి. ఫలితంగా ఆ మరకలు తొలగిపోతాయి. పేస్టును ఆరనిచ్చి వ్యాక్యూమ్ క్లీనర్‌తో మరక ఉన్న ప్రాంతాన్ని శుభ్రం చేయండి. గోడలు: గోడలను తరచూ స్టాటిక్ డస్టర్‌తో తుడవాలి. ఎక్కడైనా బూజు, సాలెగూడు వంటివి ఉంటే తొలగిపోతాయి. అనుకోకుండా గోడలపై పానీయాలు, టీ వంటివి పడితే వెంటనే నీళ్లు, గాఢత తక్కువగా ఉండే డిటెర్జెంట్లతో శుభ్రం చేయాలి. అయితే ఈ సమయంలో గోడల్ని గట్టిగా రుద్దడం చేయవద్దు. కొందరు మైక్రోఓవెన్‌ను అధికంగా వాడుతుంటారు. దీంతో ఇది ఎక్కువగా మురికి పడుతుంటుంది. దీనిని శుభ్రం చేయడానికి ఉత్తమ మార్గం సగం కప్పు నీళ్లు, సగం కప్పు తెల్ల వెనీర్‌ను మైక్రోప్రూఫ్ గిన్నెలో పోసి, మైక్రోఓవెన్‌లో వేడిచేయాలి. గట్టిగా ఉండే ఆహార పదార్థాలు, గ్రీజు మరకలు శుభ్రం చేయడానికి అనువుగా తేలికపడతాయి. వంటింట్లో: బాత్‌ఫిట్టింగ్‌ల దగ్గర నుంచి ఫర్నిచర్‌ల వరకు ఉక్కు ఎక్కువగా వాడుతుంటాం. స్టీల్‌కే పరిమితం కాకుండా పైన క్రోమ్‌పూతతో వస్తున్నాయిప్పుడు. స్నానాల గదిలో, వంటింట్లో వాడే నల్లాలు.. నీటిలోని ఉప్పు పేరుకుపోవడంతో చూడ్డానికి వికారంగా కనిపిస్తాయి. ఇలాంటి మరకల్ని తొలగించి స్టీల్ వస్తువులు మెరిసిపోవాలంటే ఆల్కాహాల్‌తో తుడవాలి. నల్లాపై ఏర్పడే మరకల్ని టూత్‌పేస్టుతో తుడవడం వల్ల తొలగించవచ్చు. వంటింట్లో సింక్ పరిశుభ్రంగా కనిపించాలంటే నాలుగు భాగాల ఉప్పుకు ఒక భాగం వెనిగర్‌ను కలిపి ప్రయత్నించండి.

## మీ పాన్‌కార్డుతో ఎవరైనా లోన్ తీసుకున్నారేమో..

కొందరికిఅప్పుఅంటేమహాచెడ్డభయం. దానిజోలికికూడా వెళ్లరు. మీరుతీసుకోరుసరే.. మరిఎవరైనామీపేరుతో అదేనండిమీకుతెలియకుండామీపాన్కార్డు వివరాలతోలోన్తీసుకుని ఉంటే .. అమ్మో ఇది ఫ్రాడ్ . అవును ఫ్రాడే మరి . డౌట్ గా ఉందా ? మీ పాన్ కార్డును ఎవరైనా దుర్వినియోగం చేశారేమో తెలుసుకోవాలనుకుంటున్నారా ? ఎలాగో ఈ కథనంలో చదివేయండి వెంటనే .. రుణ మోసాలు, సున్నితమైన, ఆర్థికపరమైనడాక్యుమెంట్లదు ర్వినియోగంవంటివిఇటీవలఎక్కువయ్యాయి. ఈక్రమంలోమీకార్డులేమైనా దుర్వినియోగానికిగురయ్యాయాఅనితెలుసుకోవాల్సినఅవసరంఉంది. ఎందుకం టేమీ పాన్ కార్డుమీ క్రెడిట్ రిపోర్ట్ తో లింక్ అయిఉంటుంది. దానిని ఉపయోగించి తీసుకున్న ఏదైనా రుణం (మీ సమ్మతితో లేదా సమ్మతిలేకుండా) మీ క్రెడిట్ రేటింగ్, మీ రుణ సామర్థ్యంపై ప్రభావం చూపుతుంది. కాబట్టిమీ పాన్ కార్డుదుర్వినియోగం అయ్యిందో లేదో తెలుసుకోండిలా.. మీ పాన్ కార్డునుఉపయోగించిఏదైనా రుణం తీసుకున్నారో లేదో తెలుసుకోవడానికి సులభమైన మార్గం మీ క్రెడిట్ రిపోర్ట్ చూడటం. సిబిల్, ఎక్స్ పీరియన్, ఈక్విఫాక్స్, సీఆర్ఐఎఫ్ హై మార్క్ వంటి క్రెడిట్ బ్యూరోలు మీ పేరిట తీసుకున్న అన్ని రుణాలు, క్రెడిట్ కార్డుల రికార్డును నిర్వహిస్తాయి. ఆయాసైటకువెళ్లిమీ పాన్, మొబైల్ నంబరుఇచ్చిక్రెడిట్ రిపోర్ట్తీసుకోవచ్చు. అదికూడాఉచితంగా. మీరు క్రెడిట్ రిపోర్టును సమీక్షిస్తున్నప్పుడు, మీరు దరఖాస్తు చేయని రుణాలు లేదా క్రెడిట్ కార్డులు, తప్పు ఖాతా నంబర్లు, పరిచయం లేని రుణసంస్థల పేర్లు లేదా మీరు ఆమోదించని కొత్త హార్డ్ ఎంక్వైరీలుఏమైనాఉన్నాయేమోచూడండి.

## చిటికెలో సినిమా.. ఫోన్‌తోనే!



**జనంసాక్షి:**స్మార్ట్ ఫోన్ ఉందా? ఈ లెన్స్ తగిలించండి. మీ రూమ్ ఒక సెట్, మీరే డైరెక్టర్! ఆశ్చర్యపోతున్నారా! నిజం, ఈ చిన్న 1.33 ఎక్స్ అనామార్ఫిక్ లెన్స్ సాయంతో, మీ స్మార్ట్‌ఫోన్ తోనే సినిమా తీయొచ్చు.పెద్ద కెమెరాలు, లైట్లు, సెటప్‌లు ఏవీ అవసరం లేదు. బెడ్‌రూమ్, హాల్, టెర్రస్... ఎక్కడైనా సినిమా లెవెల్ షాట్ తీయవచ్చు. ఇది రెండు రకాల లైటింగ్ ఎఫెక్ట్స్‌తో పనిచేస్తుంది. అందులో బ్లూ ఫ్లేర్ పెడితే ఇంట్లోనే స్పేస్ సినిమా ఫీల్, గోల్డ్ ఫ్లేర్ పెడితే శ్రావణ మాసం గుడిలో వచ్చే డివోషనల్ ఫీల్ కనిపిస్తుంది. ఒక్కసారి ఇది తీసిన వీడియో చూస్తూ 'ఇది నిజంగా ఫోన్తో తీయగలరా?' అని అశ్చర్యపోతారు. ఒక్కసారి వాడాక, మామూలు కెమెరా తెరవాలని కూడా అనిపించదు. ఇంకా ప్రత్యేకంగా డబ్బింగ్ చేయాల్సిన అవసరం లేదు. వీడియోలో సౌండ్ కూడా అద్భుతంగా రికార్డ్ అవుతుంది. ధర రూ.13,999 మాత్రమే!చుట్టూ చీకటి ఉన్నా, మీ ఇల్లు దీపావళి నాటి ఆకాశంలా మెరవాలంటే, మీ దగ్గర ఈ 'డిజి టెక్ పోర్టబుల్ ఎల్ఈడీ లైట్' ఉండాల్సిందే! చేతిలో పట్టేంత చిన్నదే, కాని ఆన్ చేస్తే మాత్రం మీ ముఖం, చుట్టూ ఉన్న వాతావరణం అంతా బ్రైట్‌గా మెరిసిపోతుంది. ఈ లైట్ సుమారు మూడు వేల నుంచి ఆరువేల కెల్విన్ వరకు వెలుతురును అందిస్తుంది. లైట్ బ్రైట్‌నెస్, రంగులను అవసరానికి అనుగుణంగా మార్చుకోవచ్చు. అలా చిత్రీకరణకు కావాల్సిన వాతావరణాన్ని సులభంగా సృష్టించవచ్చు. ఒక్కసారి చార్జ్ చేస్తే, నిర్విరామంగా సుమారు రెండు గంటలపాటు పని చేస్తుంది. ధర కేవలం రూ.1,299 మాత్రమే! చిన్న వస్తువులను ఫొటో తీయడం అంటే, 'ఫ్యాన్ఇండియా' సినిమా తీసినంత ఈజీ కాదు. హెూల్ లైట్, టేబుల్, షీట్, లో ఫ్యాన్ ... ఇలా చాలానే ప్లానింగ్ చేసి తీయాలి. అయితే, ఇప్పుడు ఈ హిఫిన్ ఫోల్డబుల్ లైట్ బాక్స్ ఉంటే చాలు, ఇంట్లోనే ఓ చిన్న సినిమాటిక్ ఫొటో స్టూడియో సెట్ రెడీ అవుతుంది. చూసేందుకు క్యూబ్‌లా ఉంటుంది. కాని, ఒక్కసారి తెరిస్తే, అంతా మాయలా మారిపోతుంది. ఫుల్ బ్రైట్ ఎల్ఈడీ లైట్లు మెరిసిపోతాయి. వాడటం కూడా చాలా సులభం-యూఎస్‌బీకి పెట్టండి, ఎంత చిన్నవస్తువునైనా మధ్యలో పెట్టండి, ఫొటో తీయండి... అంతే! పైగా ఈ బాక్స్‌ను మడిచి పెట్టుకోవచ్చు, ఎక్కడికైనా తేలికగా తీసుకెళ్లవచ్చు. ఇందులో పెట్టి ఫొటో తీస్తే తెలుపు, నలుపు రంగుల బ్యాక్‌డ్రాప్‌లతో ఫొటోలకు పూర్తిగా ప్రొఫెషనల్ టచ్ ఇస్తుంది. ధర రూ.499 మాత్రమే!వస్తువుల ఫొటో తీయాలంటే చేతితో తిప్పుతూ తిప్పుతూ మీ తల తిరగాల్సిన అవసరం లేదు. ఒక్కసారి ఈ తిరిగే ఎలక్ట్రిక్ స్టాండ్‌పై వస్తువును పెట్టి ఫొటో తీయండి. మెల్లగా 360 డిగ్రీలుగా తిరుగుతూ, ఏ కోణంలో చూసినా వస్తువును అందంగా చూపిస్తుంది. కావాల్సిన రీతిలో వస్తువు యాంగిల్, దిశ, వేగాన్ని సులభంగా నియంత్రించవచ్చు. ఇది బంగారు వస్తువులు, గడియారాలు, చిన్న కేకులు, ప్రదర్శన వస్తువుల ఫొటోగ్రఫీకి అద్భుతంగా ఉపయోగపడుతుంది. సుమారు ఎనిమిది కిలోల బరువు వరకు కోరుకున్న దిశలో తిప్పగలదు. దీనిని ఉపయోగించడం చాలా సులువు. ధర రూ. 1,699 మాత్రమే!

## బిజినెస్ స్కూల్లో ఓరియంటేషన్ ప్రోగ్రామ్

హైదరాబాద్: అశోక స్కూల్ ఆఫ్ బిజినెస్ క్యాంపస్‌లో ఓరియంటేషన్ ప్రోగ్రామ్ అత్యంత సందడిగా జరిగింది. పీజీడీఎం 2025-27 బ్యాచ్‌కు స్వాగతం పలుకుతూ ఈ కార్యక్రమం సాగింది.అశోక స్కూల్ ఆఫ్ బిజినెస్ డైరెక్టర్ డాక్టర్ వై లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ఆసక్తి, నైతికత, అభ్యాసం వంటి గుణాలను అలవర్చుకోవాలని విద్యార్థులను కోరారు.అశోక స్కూల్ ఆఫ్ బిజినెస్ వివిధ సంస్థలతో వ్యూహాత్మక ఒప్పందాలు చేసుకుంది. అవగాహన ఒప్పందాలు చేసుకున్న సంస్థలు డిప్లమేటిక్ క్లబ్, మీస్కూల్, ట్రిగునిటా ఎడ్టెక్, ఏఐఈఎస్ఈసీ ఉన్నాయి. ఇవి విద్యార్థులకు సాంస్కృతిక మార్పిడి, ప్రయోగాత్మక స్టార్టప్ అనుభవం, సృజనాత్మక వృత్తి మార్గాల తలుపులు తెరవనున్నాయి.ఈ సందర్భంగా అశోక్ స్కూల్ ఆఫ్ బిజినెస్ అకడమిక్ హ్యాండ్‌బుక్, అరోహన్ 2025 పేరుతో 30 రోజుల ఓరియంటేషన్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించారు. ఏ-హబ్ యాక్టివిటీలను డాక్టర్ సబిత (సీఐఓ) పరిచయం చేశారు.

### గుడ్ల ధరలు

| హైదరాబాద్ | వరంగల్ |
| --- | --- |
| ₹ 5.10 | ₹ 5.12 |

### బంగారం ధరలు (10 గ్రాములు)

హైదరాబాద్

| ₹ 91,700 (22 క్యారెట్లు) | ₹ 1,00,040 (24 క్యారెట్లు) |
| --- | --- |

### వెండి ధరలు (కేజీ)

హైదరాబాద్

₹ 1,26,000

## 'ఆ టైమ్‌లో కిటికీలు తెరిచే ఉంచొచ్చు'..

### విమాన ప్రయాణికులకు డీజీసీఏ వరం

న్యూఢిల్లీ: విమాన ప్రయాణికులకు ఆహ్లాదం కలిగించే వార్త ఇది. ల్యాండింగ్, టేకాఫ్ సమయంలో కిటికీలో నుంచి బయటకు చూడాలనే ప్రయాణికుల ఆశ నెరవేరనున్నది.భారత వైమానిక దళంలోని జాయింట్ యూజర్ ఎయిర్‌పోర్ట్‌లలో (జేయూఏఎస్))విమానాలు టేకాఫ్, ల్యాండింగ్ సమయంలో కిటికీ షేడ్స్‌ను మూసివేసి ఉంచాలనే నిబంధనను డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ)ఉపసంహరించుకుంది. అయితే, విమానాశ్రయాలలో గ్రౌండ్ లేదా ఏరియల్ ఫోటోగ్రఫీపై నిషేధం కొనసాగుతుంది.పలు భద్రతా కారణాల దృష్ట్యా గతంలో టేకాఫ్, ల్యాండింగ్ సమయంలో కిటికీ షేడ్స్‌ను కిందికి ఉంచాలంటూ డీజీసీఏ అన్ని వాణిజ్య, చార్టర్, ప్రైవేట్ ఎయిర్‌క్రాఫ్ట్ ఆపరేటర్లకు సూచించింది. ఈ సూచన ముఖ్యంగా ఇండో-పాక్ సరిహద్దుకు సమీపంలో ఉన్న ఎయిర్‌బేస్‌లను ఉద్దేశించి చేశారు. ఇప్పుడు ఈ నియమాన్ని సడలించారు. అయితే ఫోటోలు, వీడియోలు తీయడంపై గల నిషేధం భద్రతా కారణాల దృష్ట్యా అలాగే కొనసాగనుంది. ప్రయాణికులు తమ ప్రయాణంలో ఫోటోలు లేదా వీడియోలు తీయకూడదని డీజీసీఏ కోరింది. భారత వైమానిక దళం సూచనల ప్రకారం, భద్రత దృష్ట్యా ఫోటోగ్రఫీపై నిషేధం చాలా ముఖ్యమైనదని డీజీసీఏ స్పష్టం చేసింది. టేకాఫ్, ల్యాండింగ్ లేదా విమానం రన్‌వేపై ఉన్నప్పుడు ప్రయాణికులను ఫోటోలు లేదా వీడియోలు తీయడానికి అనుమతించరు. ఈ నియమం ముఖ్యంగా జాయింట్ యూజర్ ఎయిర్‌పోర్ట్‌లు అని పిలిచే ఐఏఎఫ్ ఎయిర్‌బేస్‌లకు వర్తిస్తుంది. పౌర, సైనిక విమాన కార్యకలాపాలు ఈ విమానాశ్రయాలలో కొనసాగుతాయి. పఠాన్‌కోట్, శ్రీనగర్, ఆగ్రా, బరేలీ, గ్వాలియర్ తదితర ఎయిర్‌బేస్‌లలో ఫోటోగ్రఫీపై నిషేధం వర్తిస్తుంది.



## అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం బిజీ బిజీగా..

**స్టార్‌లైనర్ మరో ఏడాదిదాకా ఎగరలేదు**

**ఖాళీలేకుండా బిజీబిజీగా అంతరిక్షయానాలు**



**జనంసాక్షి:**తిరుమల తిరుపతి దేవస్థానంలో దర్శనం కోసం వరసబెట్టి భక్తులు క్యూ లైన్లలో నిల్చున్నట్లు ఇప్పుడు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)కి సైతం వ్యోమ నౌకలు ఒకరకంగా క్యూ కట్టాయి. కొద్ది వారాల వ్యవధిలో సరకు రవాణా స్పేస్‌క్రాఫ్ట్ లేదా వ్యోమగాములను తీసుకొచ్చే వ్యోమనౌకలు ఒకదాని వెంట మరోటి అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి రాకపోకలు సాగిస్తూ ఐఎస్ఎస్ మార్గాన్ని బిజీగా మార్చేశాయి. నాసా, రోస్‌కాస్మోస్, స్పేస్ ఎక్స్ సంస్థల వ్యోమనౌకలు తమ వంతు కోసం వేచిచూస్తున్నాయి. బోయింగ్ వారి ప్రతిష్ఠాత్మక స్టార్‌లైనర్ వ్యోమనౌక మరో ఏడాదిదాకా ఐఎస్ఎస్‌కు పయనమయ్యే అవకాశం దక్కదని తాజా షెడ్యూల్‌ను బట్టి తెలుస్తోంది. చరిత్రలో ఎన్నడూలేనంతగా ఐఎస్ఎస్‌కు స్పేస్‌క్రాఫ్ట్‌ల రాకపోకలు ఇటీవలకాలంలో ఎక్కువయ్యాయి.గత రెండు మూడు వారాలపాటు యాగ్జియం-4 మిషన్ వారి డ్రాగన్ 'గ్రేస్' క్యాప్సూల్ ఐఎస్ఎస్ 'ఔట్‌పోస్ట్' వద్ద 'పార్కింగ్'లో ఉండిపోయింది. ఇటీవలే అది భారత వ్యోమగామి శుభాంశు శుక్లాసహా నలుగురు వ్యోమగాములను సురక్షితంగా భూమికి తీసుకొచ్చింది. దీంతో క్రూ-11 మిషన్ ప్రయోనికి రంగం సిద్ధమైంది. ఇదిగాక ఇప్పటికే ఐఎస్ఎస్ వద్ద రష్యా అంతరిక్ష సంస్థ పంపిన ప్రోగ్రెస్-92 కార్గోషిప్ అక్కడ తిష్టవేసింది. దీంతోపాటు మరోమూడు వ్యోమనౌకలు ఐఎస్ఎస్ వద్దే ఉన్నాయి. స్పేస్‌ఎక్స్ డ్రాగన్, సోయూజ్ ఎంఎస్-27, ప్రోగ్రెస్ రీ-సప్లై నౌకలు అక్కడ ఉన్నాయి.చాలా రోజులుగా ఐఎస్ఎస్‌లో విధుల్లో ఉండి అలసిపోయిన వ్యోమగా ములను భూమి మీదకు తీసుకొచ్చేందుకు, అక్కడ నిండుకున్న సరుకులను భూమి నుంచి మోసుకొచ్చేందుకు తరచూ ఇలా వ్యోమనౌకలు ఐఎస్ఎస్‌కు వస్తూనే ఉన్నాయి. ఈ స్పేస్‌క్రాఫ్ట్‌ల ట్రాఫిక్ ఈ ఏడాది చివరిదాకా కొనసాగనుంది. డిసెంబర్‌లోపు మరో ఆరు వ్యోమనౌకలు అక్కడికి చేరుకోనున్నాయి. కొత్త వ్యోమగాములను మోసుకెళ్లడం, సరకుల తరలింపు, ఆధునిక శాస్త్రసాంకేతికత సంబంధ ఉపకరణాలను మోసుకుంటూ ఇవి అటూఇటూ తిరగనున్నాయి. అత్యంత బరువైన ప్రయోగ పేలోడ్‌లను తరలించనున్నాయి. పూర్తి స్థాయిలో అందుబాటులోకి వచ్చిన 2000 సంవత్సరం నుంచి చూస్తే ఐఎస్ఎస్‌కు ఇంతటి భారీ ఎత్తున వ్యోమగాములు, సరకులు, ప్రయోగ పరికరాల రాకపోకలు పెరగడం ఇదే తొలిసారి కావడం విశేషం. అమెరికా నాసా, రష్యా వారి రోస్‌కాస్మోస్, ఎలాన్‌మస్క్ స్పేస్‌ఎక్స్, స్టార్‌లైనర్ ఇలా అన్ని సంస్థల స్పేస్‌క్రాఫ్ట్‌లు అంతరిక్షయానాన్ని బిజీగా మార్చాయి. భారతీయ మూలాలున్న మహిళా అమెరికన్ వ్యోమగామి సునీతా విలియమ్స్‌సహా బుచ్ విల్మోర్‌ను బోయింగ్ వారి స్టార్‌లైనర్ వ్యోమనౌక 2024 జూన్‌లో ఐఎస్ఎస్‌కు పంపించింది. అయితే తిరుగుప్రయాణంలో అది మొరాయించడంతో వ్యోమగాములు లేకుండానే పలుసార్లు వాయిదాల తర్వాత ఒంటరిగా భూమికి తిరిగొచ్చింది. దీంతో 2025లో స్టార్‌లైనర్ మరోసారి ఐఎస్ఎస్‌కు వెళ్లలేదు. ఇలా స్పేస్‌షిప్‌ల ట్రాఫిక్ నుంచి ఇది తప్పుకుంది. న్యూ మెక్సికోలోని నాసా వారి వైట్‌శాండ్స్ పరీక్షకేంద్రంలో ఈ స్టార్‌లైనర్ వ్యోమనౌకకు సమగ్రస్థాయిలో పరీక్షలు జరుపుతున్నారు. 2026లో జరపబోయే ఐఎస్ఎస్ ప్రయాణానికి సురక్షితమేనా కాదా అనేది నిర్ధారించుకునేందుకు కీలక సమీక్షా పరీక్షలు జరుపుతున్నారు. నెలల తరబడి నిరీక్షణ తర్వాత సునీతా విలియమ్స్ చివరకు క్రూ డ్రాగన్ ఫ్రీడమ్ వ్యోమనౌకలో తిరుగుపయనమైన విషయం విదితమే. అంతర్జాతీయ అంతరిక్ష సందర్శకుల తాకిడి ఎక్కువైతే ఐఎస్ఎస్ మార్గం మరింత బిజీగా మారనుంది.




## సౌదీ 'స్లీపింగ్ ప్రిన్స్' కన్నుమూత

### 20 ఏళ్లుగా కోమాలో ఉండి తుదిశ్వాస విడిచిన యువరాజు అల్‌వలీద్ బిన్ ఖలెద్

**జనంసాక్షి:**సౌదీ అరేబియా ప్రిన్స్ అల్‌వలీద్ బిన్ ఖలెద్(36) ఇక లేరు. గత 20 ఏళ్లుగా కోమాలో ఉన్న ఆయన.. శనివారం కన్నుమూశారు. ఈ కారణంగానే సౌదీ అరేబియా స్లీపింగ్ ప్రిన్స్‌గా ఈయనకంటూ ఓ పేరు ముద్రపడిపోయింది. ప్రిన్స్ అల్‌వలీద్ బిన్ ఖలెద్ సౌదీ అరేబియా రాజ కుటుంబానికి చెందినవారు. ఆయన ప్రిన్స్ ఖలెద్ బిన్ తలాల్ అల్ సౌద్ పెద్ద కుమారుడు. 2005లో లండన్‌లోని మిలిటరీ అకాడమీలో చదువుకుంటున్న టైంలో ఖలెద్ కారు ప్రమాదంలో గాయపడ్డాడు. మెదడులో రక్తస్రావం జరిగి.. వెంటిలేటర్‌పై కోమాలో ఉంటూ ఓ ప్రముఖ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఖలెద్ కోసం అమెరికా, స్పెయిన్ నుండి నిపుణులు కూడా చికిత్స అందించారు. అయినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. జూలై 20న రియాద్‌లో అంత్యక్రియలు నిర్వహించే అవకాశం ఉంది.

## మలేరియాపై పోరుకు ఐసీఎంఆర్ కొత్త వ్యాక్సిన్

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**మలేరియాను నివారించడంలో భారత్ మరో ముందడుగు వేసింది. దేశంలో మలేరియాను రూపుమాపడానికి ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ అనే బహుళ-దశల స్వదేశీ రీకాంబినెంట్ చిమెరిక్ మలేరియా వ్యాక్సిన్‌ను అభివృద్ధి చేస్తోంది. ఐసీఎంఆర్ దాని ప్రాంతీయ వైద్య పరిశోధన కేంద్రం, భువనేశ్వర్ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మలేరియా రీసెర్చ్ ద్వారా బయో టెక్నాలజీ విభాగం-నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇమ్యునాలజీ భాగస్వామ్యంతో అడ్‌ఫాల్సీవాక్స్ అనే రీకాంబినెంట్ చిమెరిక్ మలేరియా వ్యాక్సిన్‌ను అందుబాటులోకి తెచ్చే ప్రయత్నం చేస్తోంది. అడ్‌ఫాల్సీవాక్స్ అనేది మలేరియాను కలిగించే ప్లాస్మోడియం పరాన్నజీవి రక్తంలో ఉన్న రెండు క్లిష్టమైన దశలను లక్ష్యంగా చేసుకోవడానికి రూపొందించిన మొట్టమొదటి చిమెరిక్ మలేరియా వ్యాక్సిన్. ఈ వ్యాక్సిన్ మానవులను మలేరియా సంక్రమణ నుంచి రక్షించడమే కాకుండా.. వ్యాధి వ్యాప్తిని తగ్గిస్తున్నట్లు గుర్తించింది. ఐసీఎంఆర్ రూపొందించిన ఈ వ్యాక్సిన్ ప్రీక్లినికల్ దశలో మంచి ఫలితాన్ని చూపింది. ఇప్పటికే ఉన్న సింగిల్-స్టేజ్ వ్యాక్సిన్‌ల కంటే అడ్‌ఫాల్సీవాక్స్ ద్వారా మరిన్ని ప్రయోజనాలు ఉన్నట్లు ప్రీ-క్లినికల్ డేటా చెబుతోంది. ఇది మానవుల్లో మెరుగైన దీర్ఘకాలిక రోగనిరోధక శక్తిని పెంచి..మలేరియా నిర్మూలనకు దోహదపడుతుంది. ప్రస్తుతం ఈ వ్యాక్సిన్ పరిశోధన దశలోనే ఉంది. ఇంకా మార్కెట్‌లోకి అందుబాటులోకి రాలేదు.

## నేను డీకే పేరు చెప్పాలా?, మీరు నాకు సూచిస్తారా?

### : సీఎం సిద్ధరామయ్య అసహనం

**జనంసాక్షి:**కర్ణాటక సీఎం మార్పు అంశంపై గత కొన్ని రోజులుగా జోరుగా చర్చ నడుస్తోంది. సీఎం సిద్ధరామయ్యను మార్చే అవకాశం ఉందని, ఆ స్థానంలో డీకే శివకుమార్‌కు అవకాశం కల్పించడానికి రంగం సిద్ధమైందంటూ మీడియాలో ప్రచారం ఊపందుకుంది. అయితే దీనిపై సిద్ధరామయ్య కానీ, డీకే శివ కుమార్ కానీ ఇప్పటివరకూ ఎటువంటి ప్రకటన చేయలేదు.అయితే నిన్న (శనివారం, జూలై 19వ తేదీన) మైసూర్ జిల్లాలో జరిగిన పార్టీ ఈవెంట్‌లో ప్రభుత్వంలో నెలకొన్న అసంతృప్తిని సీఎం సిద్ధరామయ్య బహిరంగంగానే వెళ్లగక్కారు. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తన ప్రసంగంలో ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్ పేరును పేర్కొనాలనే సూచనపై ఆగ్రహం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వ విజయాలను కీర్తించే క్రమంలో కొత్త ప్రాజెక్టులను ప్రకటించడంలో భాగంగా ఏర్పాటు చేసిన 'సాధన సమావేశం'లో సీఎం సిద్ధరామయ్య ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రితో పాటు డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ కూడా హాజరయ్యారు,. అయితే అత్యవసరంగా ఆయన బెంగళూరు బయల్దేరాల్సి ఉండటంతో వేదిక పైనుంచి ఉన్నపళంగా వెళ్లిపోయారు.అయితే సిద్ధరామయ్య ప్రసంగానికి సిద్ధమైన క్రమంలో పార్టీ ముఖ్యులను పరిచయం చేసే క్రమంలో డీకే పేరు ప్రస్తావించలేదు. అయితే డీకే, డీకే, డీకే అంటూ సభకు వచ్చిన జనం నుంచి స్పందన వచ్చింది. దీనిపై సిద్ధరామయ్యలో కోపం కట్టలు తెంచుకుంది.అదే సమయంలో డీకే పేరును మరిచిపోయారనే ఉద్దేశంతో కాంగ్రెస్‌కు చెందిన ఒక న్యాయవాది.. ఆ విషయాన్ని ఆయనకు తెలియజేసే ప్రయత్నం చేశారు. దీంతో సిద్ధరామయ్యకు కోపం మరింత ఎక్కువైంది. ' డీకే శివకుమార్ ఇక్కడ లేరు.. అవునా.. కాదా.. దయచేసి మీరు వెళ్లి కూర్చోండి. మీరు ఏ తరహా న్యాయవాది' అంటూ కాస్త స్వరం పెంచి మరీ సిద్ధరామయ్య అనడంతో ఇది పార్టీలోని, ప్రభుత్వంలో అంతర్గత లుకలుకల్ని బయటపెట్టింది.



జనంసాక్షి
www.janamsakshi.org
సోమవారం
21 జూలై 2025



## బోనమెత్తిన కలెక్టరమ్మ

- తెలంగాణ సంస్కృతికి ప్రతీక బోనాలు
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్ జిల్లా బ్యూరో, జులై 21 (జనంసాక్షి) :** తెలంగాణ జీవన విధానం, సంస్కృతి సాంప్రదాయాలకు బోనాలు ప్రతీకగా నిలుస్తాయని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. ఆదివారం కోతిరాంపూర్ లోని పోచమ్మ దేవాలయంలో అమ్మవారికి జిల్లా కలెక్టర్ బోనాలకు సంబంధించి మొక్కులు చెల్లించుకుని పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు కలెక్టర్ చేతుల మీదుగా పూజా తంతు జరిపించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా ప్రజలందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణలో బోనాలు ఆత్మ గౌరవానికి, ఐక్యతకు, సమిష్టికి, ఘనమైన చరిత్రకు నిదర్శనమని అన్నారు. ప్రతి ఇంటిలోనూ బోనాల సంబరాలు ఘనంగా జరుపుకుంటారని అన్నారు. తెలంగాణ జీవన విధానం ఎంతగానో ఆకట్టుకుంటుందని తెలిపారు. జిల్లా ప్రజలందరి పైనా అమ్మవారి దీవెనలు ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు తెలిపారు. ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నానని తెలిపారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని ఆకాంక్షించారు. బోనాల పండుగను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం శుభ పరిణామమని పేర్కొన్నారు.



## 30 ఏళ్ల కల.. నెరవేరిన వేళ

- హన్మాజీపేట నక్క వాగుపై, మర్రిపల్లి లో నూతన బ్రిడ్జిలను ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్




**వేములవాడ గ్రామీణం (జనంసాక్షి):** ప్రజలకు కనీస మౌలిక వసతుల కల్పన రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. ఆదివారం వేములవాడ రూరల్ మండలం హన్మాజీపేట నక్క వాగుపై 11.55 కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మించిన హై లెవల్ బ్రిడ్జి, కోరుట్ల వేములవాడ ప్రధాన రహదారిపై నిర్మించిన మర్రిపల్లి బ్రిడ్జిలను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వేములవాడ నియోజకవర పరిధిలో గతంలో అనేక సమస్యలపై రాజీలేని పోరాటం చేశామని, నేడూ ఎమ్మెల్యేగా గెలిచాక ఆ సమస్యలను పరిష్కారం చేసుకుంటూ ముందుకు పోతున్నామన్నారు. హనుమాజీపేట నక్క వాగుపై బ్రిడ్జి, మర్రిపల్లిలో బ్రిడ్జి నిర్మాణం వేములవాడ రాజన్న ఆలయ పట్టణ అభివృద్ధిపై, కలికోట సూరమ్మ చెరువు రిజర్వాయర్ నిర్మాణం కోస%శీ% ఇలా గత పది సంవత్సరాలగ పడవు పడ్డా పనులను నేడూ మీ బిడ్డా గా ఒక్కొక్కటిగా పూర్తి చేస్తున్నాడని తెలిపారు. గత వర్షాకాలంలో ఇదే వాగు గుండా ప్రజలు పడుతున్న ఇబ్బందులను గమనించి మళ్లీ వర్షాకాలంలోపు బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయాలని సంబంధిత అధికారులతో మాట్లాడి అనాడు ఇచ్చిన మాట ప్రకారం నేడు బ్రిడ్జిని ప్రజలకు అంకితం చేయడం జరిగిందని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల వ్యవధిలో రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి 10 లక్షలకు పెంపు, మహిళలకు ఆర్టిసి బస్సులో ఉచిత బస్సు ప్రయాణం పథకాలను ప్రారంభించామని అన్నారు. ఆరోగ్య శ్రీ, వ్యవసాయానికి ఉచిత విద్యుత్ ఫీజు రీయింబర్స్ మెంట్ వంటి పథకాలను కొనసాగిస్తూ అదనంగా పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు. గత పాలకులు ఎమ్మెల్యే పదవిని హోదాకు చిహ్నంగా వాడుకుంటే ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తాము మాత్రం ప్రజాసేవలో అభివృద్ధిలో చిహ్నంగా వాడుకుంటున్నామని ఆయన వ్యాఖ్యానిం చారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వం అమలు చేసే ప్రతిష్టాత్మక పథకాల్లో ప్రతీ గ్రామానికి పెద్దపీట వేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు, ప్రజాప్రతినిధులు,నాయకులు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్‌తో పాటు ఆయన కుటుంబసభ్యుల మీద అనుచిత వ్యాఖ్యలు చేసిన సీఎం రేవంత్‌రెడ్డి మీద క్రిమినల్ కేసు నమోదు చేయాలంటూ బీఆర్ఎస్ నాయకురాలు సుమిత్రా అనంద్‌తో పాటు పలువురు కార్యకర్తలు బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.**

## అమ్మవారి చల్లని దీవెనలు తెలంగాణ ప్రజలందరిపై ఉండాలి

- బోనాల ఉత్సవాల్లో భాగంగా అక్కన్న మాదన్న ఆలయంలో పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి శ్రీధర్ బాబు





**మంథని, (జనంసాక్షి) :** ఆషాఢ బోనాల ఉత్సవాల్లో భాగంగా ఆదివారం హరిబౌలీలోని శ్రీ అక్కన్న మాదన్న ఆలయంలో అమ్మవారికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అందరికీ ఆషాఢ బోనాల జాతర శుభాకాంక్షలు. బోనాలు కేవలం ఒక ఉత్సవం కాదు... మన తెలంగాణ జీవన విధానం, తరతరాలుగా వస్తున్న మన సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక. మన సమష్టి సంకల్పానికి, పౌరుషానికి, ఐక్యతకు, ఆత్మగౌరవానికి, అస్తిత్వానికి, మన ఘనమైన చరిత్రకు నిలువెత్తు నిదర్శనం అని అన్నారు. బోనాలు... ఈ పదం కేవలం ఒక పండగను కాదు, మన తెలంగాణ మట్టి వాసనను, అమ్మ ప్రేమను, మన ఆత్మశక్తిని గుర్తు చేస్తుంది. గడపగడపనా వెల్లివిరిసే ఈ సంబురం, డప్పుల మోతలో ప్రతిధ్వనించే మన చరిత్ర, బోనాల్లో కనిపించే భక్తి, ఇవన్నీ మన తెలంగాణ జీవన విధానానికి ప్రాణం అని పేర్కొన్నారు. సకల సృష్టికి మూలం, సమస్త లోకాలను కాపాడే శక్తి అమ్మవారు. ఆమె చల్లని దీవెనలు తెలంగాణ ప్రజలందరిపై ఉండాలని మనస్ఫూర్తిగా అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, అష్టైశ్వర్యాలతో తులతూగాలని ఆ తల్లిని ప్రార్థిస్తున్నా. ఆమె చల్లని దయతో తెలంగాణ సుభిక్షంగా వర్ధిల్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ మైనార్టీ శాఖ సంక్షేమ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## బంజారాల సంస్కృతికి ప్రతీక తీజ్ పండుగ

- పకృతితో మమేకం తీజ్ ఉత్సవం
- బంజారా తండాలో నెలకున్న సందడి



**సదాశివనగర్ :** గిరిజనుల సంస్కృతీ సంప్రదాయాలు చాలా గొప్పవని,తీజ్ పండుగ గిరిజన మహిళలకు ఎంతో విశిష్ఠమైనదని బంజారా నాయకులు అన్నారు. ఆదివారం సదాశివనగర్ మండలం వజ్జెపల్లితండా, యాచారం తండా బంజారా నాయకుల ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించిన తీజ్ ఉత్సవాల్లో నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ తీజ్ పండుగ బంజారా సంస్కృతికి, సంప్రదాయానికి ప్రతీకగా నిలుస్తున్నదని తెలిపారు. బంజారా యువతులు, మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో తీజ్ పండుగను జరుపుకొంటారని పేర్కొన్నారు. తండాలోని యువతులు ఎంతో నియమ నిష్ఠలతో మొలకల బుట్టలను తయారు చేశారు అని పేర్కొన్నారు. అనంతరం యువతులు తయారు చేసిన మొలకల బుట్లను ప్రజాప్రతినిధులు నెత్తిన ఎత్తుకున్నారు. అంతకుముందు తండాలోని చావిడి వద్ద ఏర్పాటు చేసిన మొలకల బుట్టల పందిరి వద్ద యువతులకు నాయకులు బుట్టలను అందజేశారు. సాయంత్రం యువతులు బట్టులకు పూజలు నిర్వహించి చెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా తాండల నాయకులు పాల్గొన్నారు.



## అమ్మవారి దీవెనలతో ప్రజలంతా సుభిక్షంగా, సుఖ సంతోషాలతో ఉండాలి

- గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్
- బోనమెత్తిన గ్రంథాలయ చైర్మన్ అన్నయ్య గౌడ్
- గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బోనాల జాతర

**సుల్తానాబాద్,జూలై 20(జనంసాక్షి) :** అమ్మవారి దీవెనలతో ప్రజలంతా సుభిక్షంగా, సుఖ సంతోషాలతో ఉండాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ అన్నారు. మున్సిపల్ కేంద్రంలో ఆదివా రం గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆషాడపు ఎల్లమ్మ, పోచమ్మ బోనాలను ఘనంగా నిర్వహించగా, అన్నయ్య గౌడ్ అంతటి పుష్పలత,ప్రత్యేక పూజలు నిర్వహించారు. బోనం ఎత్తుకొని తరలి వెళ్లారు. గౌడ మహిళ లందరూ సంస్కృతి సంప్రదాయాలు, భక్తి భావంతో ఎల్లమ్మ తల్లి, పోచమ్మ తల్లికి బోనం మెత్తుకొని బైండ్లవారి విన్యాసాలు డప్పుచప్పులతో పురవీధుల్లో తిరుగుతూ పోచమ్మ తావుకు చేరుకొని నైవేద్యం సమర్పించి, మొ క్కులు చెల్లించుకున్నారు. ఎల్లమ్మ తల్లి, పోచమ్మ తల్లి దీవెనలతో గ్రామంలోని ప్రజలందరూ ఆయురారో గ్యాలతో, సుఖసంతోషా లతో,పాడి పంటలతో ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు మంద శ్రీనివాస్ గౌడ్, పొన్నం తిరుపతి గౌడ్, గడ్డం అంజయ్య గౌడ్, మంద రమేష్ గౌడ్,కొయ్యడ శ్రీనివాస్ గౌడ్, కేక్కర్ల శ్రీనివాస్ గౌడ్, కర్ణాకర్ గౌడ్, కొయ్యడ రమేష్ గౌడ్, బత్తిని కృష్ణ గౌడ్, ఆనపురం శ్రీనివాస్ గౌడ్, కొయ్యడ అజయ్ గౌడ్, పొన్నం శ్రీనివాస్‌గౌడ్, గౌడ సంఘ శ్రేణులు, యువత మహిళలు అధిక పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆలోచన విధానం విశ్వవ్యాప్తం

- మ్రాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

**జగిత్యాల, జులై 20 (సాక్షి):** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆలోచనలు భారతదేశానికే కాక, విశ్వవ్యాప్తంగా ప్రభావం చూపుతాయని మాజీ మంత్రి, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు కొప్పుల ఈశ్వర్ అన్నారు. ఆదివారం జగిత్యాల జిల్లా కేంద్రంలో ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్, హైదరాబాద్ కార్యవర్గ సభ్యుడు, డిక్కి జిల్లా కోఆర్డినేటర్ నల్ల శ్యామ్ ఆధ్వర్యంలో డా. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి నివాళి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కొప్పుల ఈశ్వర్, అంబేద్కరిస్టులు, మేధావులు, బహుజన సంఘాల నాయకులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ, అంబేద్కర్ దేశానికి అందించిన అమూల్య సేవలు, సమానత్వం, న్యాయం, సామాజిక సంస్కరణల కోసం ఆయన ఆలోచనలు, ఆశయాలు, ఆదర్శాలు భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకమని, వాటిని గుర్తుచేసుకోవాలని సూచించారు. ప్రతి ఆదివారం అంబేద్కర్‌ను స్మరించే ఈ కార్యక్రమం ప్రశంసనీయమని, దీనిని నిర్వహిస్తున్న నల్ల శ్యామ్‌ను అభినందించారు. అంబేద్కర్ ఆలోచనలు విశ్వవ్యాప్త ప్రభావం కలిగివున్నాయని, బడుగు, బలహీన, వెనుకబడిన వర్గాలు, మైనారిటీల కోసం ఆయన అనేక పోరాటాలు చేశారని గుర్తు చేశారు. రాజ్యాంగంలోని రక్షణల గురించి నీచ వర్గాలకు తెలియజేయడానికి ప్రతి ఆదివారం ఒక ముఖ్యమైన ఆర్టికల్‌పై వివరణ ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు ప్రతి మండల కేంద్రంలో నిర్వహించాలని ఆకాంక్షించారు. రాజ్యాంగాన్ని పరిరక్షించే బాధ్యత ప్రతి భారత పౌరునిపై ఉందని, రాజ్యాంగాన్ని మార్చే కుట్రలను అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర బొగ్గు గని కార్మిక సంఘం గౌరవ అధ్యక్షుడిగా నియమితులైన సందర్భంగా నల్ల శ్యామ్ కొప్పుల ఈశ్వర్‌ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నల్ల శ్యామ్, ఓరగంటి రమణారావు, మేనేని రవిందర్ రావు, గోస్కుల జలందర్, మాధవరావు, బొల్లం రమేష్, నేరెళ్ల గంగారెడ్డి, ఆనంతుల కాంతారావు, తెలంగాణ శక్తి ఎడిటర్ తక్కళ్ళ దేవయ్య, చెనల్ల సుమన్, బొల్లం ప్రభాకర్, జవ్వాజి శంకర్, బత్తుల ప్రదీప్ రావు, పొనగంటి రాజయ్య, బుర్ర ప్రవీణ్, పొనగంటి రాజారత్నం, ఐలేని ఆనందరావు, లక్ష్మణ్, దాసండ్ల కమలాకర్, పడిదం వెంకటేష్, నల్ల సురేష్, తూము వెంకటేష్, తూము పూర్ణచందర్, ముద్దమళ్ళ ప్రవీణ్ కుమార్, దాసరి లచ్చయ్య, కంటె అంజయ్య, మహమ్మద్ శమీ తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడను టెంపుల్ సిటీగా డెవలప్ చేస్తాం





**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జూలై 20 (జనంసాక్షి) :** వేములవాడ భీమేశ్వర ఆలయంలో రూ 3 కోట్ల 44 లక్షలతో పలు అభివృద్ధి పనులకు ఆదివారం రాష్ట్ర ప్రభుత్వవిప్ అది శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ వేములవాడను టెంపుల్ సిటీగా డెవలప్ చేస్తామన్నారు. దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన రాజన్న ఆలయం కోడెల మొక్కుల నిలయమన్నారు. రాజన్న ఆలయ అభివృద్ధికి గత సంవత్సరంలో సీఎం రేవంత్ రెడ్డి తోపాటు మరో ఎనిమిది మంది మంత్రుల ఆధ్వర్యంలో భూమి పూజలు చేయడం జరిగిందన్నారు. స్వామివారి దర్శనా నికి వివిధ రాష్ట్రాల నుండి వచ్చే భక్తులకు మెరుగైన వసతులు కల్పించడానికి కృషి చేస్తున్నమన్నారు. రాష్ట్ర బడ్జెట్ లో 23,24 లో రూ 50 కోట్లు,24-25 బడ్జెట్‌లో 100 కోట్లు రాజన్న ఆలయం,పట్టణ అభివృద్ధి కోసం కేటాయించా రన్నారు. ప్రభుత్వ సూచనలు సలహాలతో ఇప్పటికే వేములవాడలో రోడ్ వెడల్పు కార్యక్రమం చేపట్టామన్నారు. దాని కొరకు రూ 47 కొట్లు కేటాయించడం జరిగిందన్నారు. నిర్వాసితులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. రాజన్న ఆలయాన్ని మొదటి దశలో రూ 76 కోట్లతో శృంగేరి పీఠాధిపతుల, పరిరక్షణ కమిటీ వారి సలహాలు, సూచనలు, శాస్త్ర ప్రకారం అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఆలయ అభివృద్ధి విస్తరణకు టెండర్లు పూర్తయ్యాయని, ఆలయ విస్తీర్ణ సమయంలో వచ్చే భక్తులకు దర్శనాలకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా ప్రాచీన ఆలయమైన భీమేశ్వర ఆలయంలో అభివృద్ధి పనులు చేస్తున్నమన్నారు. పురాతన కాలం నుండి రాజన్న ఆలయనికి తోడుగా భీమేశ్వర అలయం ఉందని,పురాణాల్లో చూసినట్లయితే శ్రీ రాజరాజేశ్వర స్వామిని ఇంద్రుడు, శ్రీరాముడు, పంచ పాండవులు వచ్చి దర్శనం చేసుకుని భీమేశ్వర ఆలయంలో వారు పూజలు చేసినట్లుగా చరిత్ర తెలుపుతుంద న్నారు. భీమేశ్వర ఆలయాన్ని కూడా అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్నామన్నారు. ఆలయ విస్తరణ జరుగుతున్న సమయంలో భక్తులకు ఇబ్బందులు తలెత్త కుండా భీమేశ్వర ఆలయంలో క్యూలైన్ల నిర్మాణం,అభిషేక మండపాలు, కళ్యాణ మండపాలు, అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నన మని, రూ 3 కోట్ల 44 లక్షలతో భీమేశ్వర ఆలయంలో పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేశమన్నారు. పనులు నెలరోజుల్లో పూర్తి చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేశామనీ తెలిపారు. రాజన్న ఆలయ విస్తరణ పనులు సాధ్యమైనంత తొందరలో ప్రారంభించేసి అభివృద్ధి చేస్తమన్నారు. రాజన్న భక్తులు, పట్టణ ప్రజలు ఎదురు చూస్తున్న ఆలయ విస్తరణ అభివృద్ధి తొందరలోనే మీ అందరి సహాయ సహకారాలతో పూర్తి చేస్తమన్నారు. రాజన్న ఆలయంలో రూ 76 కోట్ల చేపట్టబోయే అభివృద్ధి పనులకు టెండర్లు పూర్తి అయ్యాయని, ప్రస్తుతం రూ 150 కోట్లతో అన్ని అభివృద్ధి పనులు పూర్తి చేస్తమన్నారు. వచ్చే బడ్జెట్ లో కూడ రాజన్న ఆలయ అభివృద్ధికి నిధులు కేటాయింప చేసుకుని దశలవారీగా ఆలయాన్ని అభివృద్ధి చేసుకుందమన్నారు. ఈ కార్యక్రమంలో రాజన్న ఆలయ ఈఓ రాదాబాయి, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు,వైస్ చైర్మన్ కనికరపు రాకేష్,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాగరం వెంకటస్వామి, సహకార సంఘం డైరెక్టర్ తోట రాజు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆలయ అధికారులు పాల్గొన్నారు.





## రెండుసార్లు దొంగలకు పట్టం కట్టినా.. అభివృద్ధి శూన్యం

- 10 సంవత్సరాల కాలంలో గర్రెపల్లిలో ఏ ఒక్కరికైనా ఇల్లు మంజూరు అయిందా..?
- ప్రజా పాలనలో రేషన్ కార్డులు. ఇచ్చిన మాట ప్రకారం సన్న బియ్యం ఇస్తున్న ఘనత రేవంత్ రెడ్డికి దక్కింది
- వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఆదరించండి
- గర్రెపల్లికి 10 కోట్లతో డబుల్ రోడ్డు నిర్మాణం
- అర్హులైనప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తా..!
- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

**సుల్తానాబాద్,జూలై 20(జనంసాక్షి) :** గర్రెపల్లి గ్రామ ప్రజలు రెండుసార్లు దొంగలకు ఓట్లు వేసి పట్టం కట్టినా, అభివృద్ధి ఏమి జరగలేదని కనీసం రేషన్ కార్డులు ఇల్లు కూడా ప్రజలకు గత బి ఆర్ఎస్ ప్రభుత్వం ఇవ్వలేదని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ధ్వజమెత్తారు. ఆదివారం మండలంలోని గర్రెపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల ముగ్గు, వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాల శంకుస్థాపన ప్రారంభోత్సవాల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు హాజరుకాగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మాజీ సింగిల్ విండో చైర్మన్ కల్లేపల్లి జానీ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికి భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఇందిరమ్మ ఇండ్ల ముగ్గుతోపాటు వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేసిన అనంతరం భారీ ర్యాలీగా తరలివచ్చి స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ ఇప్పటికి గర్రెపల్లి గ్రామంలో తాను ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుండి 85 లక్షల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు చేశానని స్పష్టం చేశారు. అంతేకాకుండా గత ప్రభుత్వం ఏ ఒక్కరికి ఇల్లు కూడా ఇవ్వకుండా కనీసం రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని, రాష్ట్రంలోని ప్రజా పాలన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అర్హులందరికీ రేషన్ కార్డులతో పాటు 50 ఇందిరమ్మ ఇండ్లు మొదటి విడతగా మంజూరు చేశానని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. అంతేకాకుండా గర్రెపల్లి మెయిన్ రోడ్డు నుండి చివరి వరకు 10 కోట్ల రూపాయలతో డబుల్ రోడ్డు నిర్మాణం చేస్తానని హామీ ఇచ్చారు. మహిళ భవనం పెద్ద ఎత్తున నిర్మాణం చేసుకోవాల్సి ఉందని 10 లక్షల రూపాయలు మంజూరు చేశానని తెలిపారు. గర్రెపల్లి గ్రామంలో 565 మంది రైతులకు మూడు కోట్ల 50 లక్షల రూపాయల రైతు రుణమాఫీ జరిగిందని, ఏడు కోట్ల 7 లక్షల రూపాయల సన్న వడ్లకు బోనస్ ఇచ్చామని తెలిపారు. ఇచ్చిన హామీలన్నీ దశలవారీగా ఒక్కొక్కటి అమలు చేస్తామని స్పష్టం చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం తాము అధికారంలోకి వచ్చేసరికి 20 లక్షల కోట్ల అప్పు చేశారని, వాటన్నింటినీ అధిగమించి సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చుతున్నారని స్పష్టం చేశారు. వచ్చే ఆరు నెలల లోపు కొత్త పింఛన్లు మంజూరు చేస్తామని తెలిపారు. అంతేకాకుండా గొల్లపల్లి సాంబయ్య పల్లి గ్రామాల ప్రజల చిరకాల వాంఛ ఆయన రోడ్డు నిర్మాణం చేస్తానని హామీ ఇచ్చారు. జానీ అభ్యర్థన మేరకు గర్రెపల్లి చెరువును అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఇంకా రానున్న రోజులలో గర్రెపల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే విజయ రమణారావు స్పష్టం చేశారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలిపించాలని ప్రజలను కోరారు. సందర్భంగా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు గర్రెపల్లి గ్రామ,యూత్ నాయకులు జానీ ఆధ్వర్యంలో గజమాలతో ఘనంగా సత్కరించారు. అతిథులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ప్రకాశరావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దామోదర్ రావు, రైతు సెల్ మండల అధ్యక్షులు పన్నాల రామన్న, మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిలుక సతీష్, గొల్లపల్లి మాజీ సర్పంచ్ బండారి రమేష్,మాజీ సింగిల్ విండో చైర్మన్ కల్లేపల్లి జానీ, మాజీ మాజీ ఉప సర్పంచ్,దన్నా యక్ శ్రీనివాసరావు, అమీర్ శెట్టి రాజలింగం, దీకొండ శ్రీనివాస్,మాజీఎంపీటీసీ సభ్యులు పులి వెంకటేష్ గౌడ్, మాజీ సర్పంచ్ సత్యనారాయణ, వెంకన్న పటేల్, కొమురవెల్లి చక్రధర్, జూపల్లి తిరుమలరావు, దాసరి సతీష్, ఉస్తేం గణేష్, ఎంపీ ఓ సమ్మిరెడ్డి తోపాటు గర్రెపల్లి గ్రామ యువకులు మహిళలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## డబ్ల్యూటీసీ ఫైనల్స్‌కు ఇంగ్లండ్‌కే ఆతిథ్య బాధ్యత



అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) ఫైనల్ మ్యాచ్‌ల ఆతిథ్యంపై కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే మూడు సీజన్లలో టెస్టు గద (టెస్ట్ మేస్) సమరాన్ని విజయవంతంగా నిర్వహించిన ఇంగ్లండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డు (ఈసీబీ)కు 2027, 2029, 2031 డబ్ల్యూటీసీ ఫైనల్స్ ఆతిథ్య బాధ్యతను అప్పగించింది. గత మూడు సీజన్ల ఫైనల్స్ ఇంగ్లండ్‌లోనే జరగడంతో, వేదికను మార్చాలని పలువురు అభిప్రాయపడ్డారు. అయినప్పటికీ, ఈసీబీ పకడ్బందీ నిర్వహణ, ప్రేక్షకుల భారీ హాజరును పరిగణనలోకి తీసుకున్న ఐసీసీ, వేదికను మార్చడం సరైంది కాదని నిర్ణయించింది. దీంతో, 2027 ఫైనల్‌కు ఆతిథ్యం ఇవ్వాలని ఆశించిన బీసీసీఐకి నిరాశ ఎదురైంది. ఈ నిర్ణయంతో ఈసీబీ సంతోషం వ్యక్తం చేసింది. టెస్టు క్రికెట్‌కు ఊపిరిలూదేందుకు ఐసీసీ 2019-21లో డబ్ల్యూటీసీని ప్రవేశపెట్టింది. తొలి ఎడిషన్‌లో సౌతాంప్టన్‌లోని రోజ్ బౌల్‌లో జరిగిన ఫైనల్‌లో న్యూజిలాండ్ భారత్‌ను ఓడించి మొదటి ఛాంపియన్‌గా నిలిచింది. రెండో సీజన్ ఫైనల్ ఓవల్ స్టేడియంలో జరిగి, ఆస్ట్రేలియా భారత్‌ను 209 పరుగుల తేడాతో చిత్తు చేసి విజేతగా అవతరించింది. ఇటీవల లార్డ్స్ వేదికగా జరిగిన 2025 ఫైనల్‌లో ఎయిడెన్ మార్‌క్రమ్ సెంచరీ, కగిసో రబడా విజృంభణతో దక్షిణాఫ్రికా సంచలన విజయం సాధించింది. ఆస్ట్రేలియాను 5 వికెట్ల తేడాతో ఓడించి, తొలిసారి టెస్టు గదను సొంతం చేసుకున్న ప్రోటీస్, 1998 తర్వాత తమ మొదటి ఐసీసీ టైటిల్‌ను గెలుచుకుంది.

## చిన్న జట్ల సంచలనాలకు ఐసీసీ ప్రోత్సాహం

### ఎనిమిది బోర్డులకు డెవలప్‌మెంట్ అవార్డ్స్

**సింగపూర్, జూలై 20 (సాక్షి):** క్రికెట్‌లో చిన్న జట్లు సంచలన ప్రదర్శనలతో పెద్ద జట్లకు సవాల్ విసురుతున్నాయి. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) నేపాల్, భూటాన్, అమెరికా సహా ఎనిమిది దేశాల క్రికెట్ బోర్డులను 2024 డెవలప్‌మెంట్ అవార్డ్స్‌తో సత్కరించింది. ఇండోనేషియా, నమీబియా, స్కాట్లాండ్, టాంజానియా, వనాటు బోర్డులు కూడా ఈ అవార్డులను అందుకున్నాయి. ఆదివారం సింగపూర్‌లో ఐసీసీ ఛీఫ్ జై షా ఈ అవార్డులను ప్రదానం చేశారు. ఒకప్పుడు భారత్, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, వెస్టిండీస్, దక్షిణాఫ్రికా, పాకిస్తాన్, న్యూజిలాండ్, శ్రీలంక వంటి జట్లు మాత్రమే క్రికెట్‌లో ఆధిపత్యం చెలాయించాయి. అయితే, ఐసీసీ ప్రోత్సాహంతో ఇప్పుడు దాదాపు ప్రతి దేశం క్రికెట్ జట్టును ఏర్పాటు చేసుకుంటోంది. అమెరికా, నేపాల్, స్కాట్లాండ్, నమీబియా వంటి జట్లు సంచలన విజయాలతో క్రికెట్ ప్రపంచాన్ని ఆకర్షిస్తున్నాయి. 15 జట్ల నుండి ఎనిమిది బోర్డులను ఈ అవార్డుల కోసం ఎంపిక చేశారు. నిరుడు అమెరికాలో జరిగిన టీ20 వరల్డ్ కప్‌లో అమెరికా జట్టు సూపర్-8కు చేరి 'ఐసీసీ అసోసియేట్ మెంబర్ మెన్స్ టీమ్ పెర్ఫార్మెన్స్' అవార్డును సొంతం చేసుకుంది. నమీబియా క్రికెట్ బోర్డు 'ఐసీసీ డెవలప్‌మెంట్ ఇనిషియేటివ్ ఆఫ్ ది ఇయర్' అవార్డును గెలుచుకుంది. క్రికెట్ చరిత్రలో తొలిసారిగా 'ఉమెన్స్ క్రికెట్ ఇనిషియేటివ్' అవార్డును భూటాన్ మరియు వనాటు క్రికెట్ సంఘాలు అందుకున్నాయి. నేపాల్ క్రికెట్ సంఘం 'ఐసీసీ డిజిటల్ ఫ్యాన్ ఎంగేజ్‌మెంట్ ఆఫ్ ది ఇయర్' అవార్డును సాధించింది.

## ఇదెక్కడి రూల్..

### ఫీల్డింగ్‌కు అడ్డుపడినా ఔట్ ఇవ్వని అంపైర్ల నిర్ణయంపై భారత్ అసహనం



**లార్డ్స్, జూలై 20 (సాక్షి):** భారత్, ఇంగ్లండ్ మహిళా జట్ల మధ్య లార్డ్స్‌లో శనివారం జరిగిన రెండో వన్డేలో అంపైర్ల నిర్ణయం వివాదాస్పదమైంది. ఇంగ్లండ్ ఓపెనర్ టమ్మీ బ్యూమంట్ ఫీల్డింగ్‌కు అంతరాయం కలిగించినప్పటికీ ఔట్‌గా ప్రకటించకపోవడంపై హర్మన్‌ప్రీత్ కౌర్ నేతృత్వంలోని భారత జట్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. ఈ మ్యాచ్‌లో దీప్తి శర్మ బౌలింగ్‌లో సింగిల్ కోసం పరుగెత్తిన బ్యూమంట్, క్రీజు మధ్యలో పరుగెత్తుతూ బంతిని కాలితో అడ్డుకుంది. జెమీమా రోడ్రిగ్స్ వేగంగా విసిరిన బంతి వికెట్ కీపర్ రిచా ఘోష్‌కు చేరే ముందు బ్యూమంట్ కాలికి తాకింది. ఫీల్డింగ్‌కు అంతరాయం కలిగించినందుకు భారత జట్టు ఔట్ అప్పీల్ చేసినప్పటికీ, ఫీల్డ్ అంపైర్ మరియు థర్డ్ అంపైర్ నాటౌట్‌గా ప్రకటించారు. ఎంసీసీ నియమావళి 37.1 ప్రకారం, బ్యాటర్ ఉద్దేశపూర్వకంగా ఫీల్డింగ్‌కు అడ్డుపడితే ఔట్ ఇవ్వాలని నిబంధన ఉన్నప్పటికీ, ఈ నిర్ణయం భారత జట్టును నిరాశపరిచింది. వర్షం కారణంగా 29 ఓవర్లకు కుదించిన ఈ మ్యాచ్‌లో భారత్ 143 పరుగులకే ఆలౌటైంది. స్మృతి మంధాన (42), దీప్తి శర్మ (30) పోరాటంతో ఈ స్కోరు సాధ్యమైంది. ఇంగ్లండ్ ఓపెనర్లు టమ్మీ బ్యూమంట్ (34), అమీ జోన్స్ (46 నాటౌట్) ధాటిగా ఆడి శుభారంభమిచ్చారు. అయితే, మధ్యలో వర్షం అంతరాయం కలిగించ డంతో డక్‌వర్త్ లూయిస్ నియమం ప్రకారం ఇంగ్లండ్ లక్ష్యాన్ని 24 ఓవర్లలో 115 పరుగులకు సవరించారు. జోన్స్, బ్యూమంట్‌తో పాటు కెప్టెన్ నాట్ సీవర్ బ్రంట్ (21) రాణించడంతో ఇంగ్లండ్ 8 వికెట్ల తేడాతో విజయం సాధించి, సిరీస్‌ను 1-1తో సమం చేసింది. సిరీస్ విజేతను నిర్ణయించే మూడో వన్డే జూలై 22న జరగనుంది.

## సచిన్ పేరు పక్కనే నా పేరు

### అండర్సన్-టెండూల్కర్ ట్రోఫీపై అండర్సన్ గర్వం

**లండన్, జూలై 20 (సాక్షి):** ఇంగ్లండ్ దిగ్గజ పేసర్ జేమ్స్ అండర్సన్, తన 40 ఏళ్ల వయసులో టెస్టు క్రికెట్‌కు వీడ్కోలు పలికినప్పటికీ, క్రికెట్ ప్రపంచంలో తన పేరు చిరస్థాయిగా నిలిచేలా ఇంగ్లండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డు (ఈసీబీ) అండర్సన్-టెండూల్కర్ ట్రోఫీని ఆవిష్కరించింది. ఈ ట్రోఫీలో క్రికెట్ లెజెండ్ సచిన్ టెండూల్కర్ పేరు పక్కన తన పేరు చూసి గర్వంగా ఫీలవుతున్నానని అండర్సన్ వెల్లడించారు. సచిన్‌ను ఒక ఐకానిక్ ప్లేయర్‌గా అభివర్ణిస్తూ, అతడి పేరుతో ట్రోఫీని షేర్ చేసుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని, యుక్తవయసులో సచిన్ ఆటను చూసి, తర్వాత అతడితో ప్రత్యర్థిగా ఆడిన అనుభవం అమిత సంతోషాన్నిచ్చిందని అన్నారు. 188 టెస్టుల్లో 704 వికెట్లు సాధించిన అండర్సన్, 42 ఏళ్ల వయసులో 'ది హండ్రెడ్ లీగ్'లో కుర్ర బ్యాటర్లను ఎదుర్కొనేందుకు సిద్ధమవుతున్నారు. భారత్, ఇంగ్లండ్ మధ్య తొలి టెస్టు సిరీస్‌కు 2007లో 75 ఏళ్లు పూర్తైన సందర్భంగా, ఈసీబీ మరియు బీసీసీఐ సంయుక్తంగా ఈ సిరీస్‌ను మన్సూర్ అలీ ఖాన్ పటౌడీ ట్రోఫీగా నిర్వహించాయి. 2024 వరకు ఈ పేరుతోనే సిరీస్ జరిగింది. అయితే, అండర్సన్ రిటైర్మెంట్ సందర్భంగా ఈసీబీ, ఈ ట్రోఫీని అండర్సన్-టెండూల్కర్ ట్రోఫీగా మార్చింది. ఈ నిర్ణయంపై వివాదం చెలరేగినప్పటికీ, పటౌడీ పేరును కొనసాగిస్తూ, విజేత కెప్టెన్‌కు పటౌడీ మెడల్‌ను కానుకగా ఇవ్వాలని ఈసీబీ ప్రకటించి సమస్యకు ముగింపు పలికింది.




అండర్సన్ - టెండూల్కర్ ట్రోఫీలో అనూహ్య ఓటమితో సిరీస్‌లో వెనకబడింది భారత జట్టు. లార్డ్స్‌లో గెలుపువాకిట నిలిచి చివరకు ఇంగ్లండ్‌కు మ్యాచ్‌ను అప్పగించిన శుభ్‌మన్ గిల్ సేన.. మాంచెస్టర్‌లో విజయంపై గురి పెట్టింది. ఓల్డ్ ట్రఫోర్డ్ మైదానంలో బుధవారం నుంచి జరుగబోయే నాలుగో టెస్టు కోసం నెట్స్‌లో చెమటోడ్చుతున్నారు టీమిండియా స్టార్లు. అయితే.. ఈ మైదానంలో భారత ఆటగాళ్ల రికార్డు ఏమంత ఘనంగా లేదు. ఈ వేదికపై ఒక ఇండియన్ సెంచరీ బాది దాదాపు 35 ఏళ్లు అవుతోంది. అవును.. ఇక్కడ సచిన్ టెండూల్కర్ 1990లో వంద కొట్టాడు. ఆ తర్వాత ధోనీ, గంభీర్, విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ.. ఇలా స్టార్ ఆటగాళ్లు ఎందరో వచ్చినా ఒక్కరు కూడా ఓల్డ్ ట్రఫోర్డ్‌లో మూడంకెల స్కోర్ చేరుకోలేకపోయారు.

## అమ్మవారి ఆశీస్సులతో సర్వం సుభిక్షంగా ఉండాలి



- బోనాలు జాతర ఉత్సవాల సందర్భంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు
- ఆర్బీఓఎల్ సీఈఓ కాంగ్రెస్ పార్టీ నేత బుయ్యని శ్రీనివాస్ రెడ్డి

**తాండూరు జూలై 20(జనంసాక్షి) :** అమ్మవారి ఆశీస్సులతో సర్వం సుభిక్షంగా ఉండాలని ఆర్బీఓఎల్ సీఈఓ కాంగ్రెస్ పార్టీ నేత బుయ్యని శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఆషాఢ మాసం బోనాలు జాతర ఉత్సవాల సందర్భంగా పట్టణంలోని అమ్మవార్ల ఆలయాలను ఆర్బీఓఎల్ సీఈఓ కాంగ్రెస్ పార్టీ నేత బుయ్యని శ్రీనివాస్ రెడ్డి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆర్బీఓఎల్ సీఈఓ కాంగ్రెస్ పార్టీ నేత బుయ్యని శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సకాలంలో వర్షాలు కురిపించి పాడి పంటలు పుష్కలంగా పండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. అదేవిధంగా పట్టణ ప్రజలపై అమ్మవారి ఆశీస్సులు నిరంతరం ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. నియోజకవర్గ ప్రజలకు బోనాలు జాతర ఉత్సవాల శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నాయకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో వైభవంగా బోనాల ఉత్సవాలు



**హైదరాబాద్, జులై 20 (సాక్షి):** హైదరాబాద్ మహానగరంలో ఆషాఢ మాస బోనాల వేడుకలు జూన్ 26న గోల్కొండ కోటలోని శ్రీ జగదంబిక అమ్మవారి ఆలయంలో బంగారు బోనంతో ప్రారంభమై, ఆదివారం సింహవాహిని బోనం సమర్పణతో వైభవంగా ముగిశాయి. జులై 21న హంపి నుండి తీసుకొచ్చిన లక్ష్మి ఏనుగుపై అమ్మవారి ఘటం ఊరేగింపు, డప్పు నృత్యాలు, పోతరాజు ప్రదర్శనలతో ఘనంగా జరగనుంది. ఈ కార్యక్రమం కోసం రాష్ట్ర దేవాదాయ శాఖ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. చారిత్రాత్మక గోల్కొండలో జగదాంబిక ఎల్లమ్మ తల్లికి తొలి బోనం సమర్పణతో జంటనగరాల్లో మొదలైన బోనాల ఉత్సవాలు, దేవాదాయ శాఖతో పాటు ఇతర శాఖల సమన్వయంతో నెల రోజుల పాటు విజయవంతంగా జరిగాయి. రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఈ విజయానికి సంతృప్తి వ్యక్తం చేశారు. బోనాల పండుగ తెలంగాణ ఆధ్యాత్మిక, సాంస్కృతిక సంప్రదాయానికి ప్రతీక అని, ప్రకృతితో మమేకమైన వ్యవసాయ ఆధారిత సమాజ తాత్వికతను ప్రపంచానికి చాటిచెప్పిందని ఆమె అన్నారు. గోల్కొండలో తొలి బోనంతో మొదలై, లాల్ దర్వాజా సింహవాహిని అమ్మవారి బోనం సమర్పణతో ఈ ఉత్సవాలు ముగిసినట్లు తెలిపారు. బోనాల ఉత్సవాల విజయానికి కృషి చేసిన దేవాదాయ శాఖ, రెవెన్యూ, మున్సిపల్, ఎలక్ట్రిసిటీ శాఖల సిబ్బందికి మంత్రి కొండా సురేఖ ధన్యవాదాలు తెలిపారు. గత సంవత్సరం కంటే ఈ ఏడాది బోనాలకు అధిక నిధులు కేటాయించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, హైదరాబాద్ ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అమ్మవారి ఆశీర్వాదం అందరిపై ఉండాలని ఆమె ఆకాంక్షించారు.



## రైతు కూతురుకు ఐఐటి సీటు

**సదాశివ నగర్ జూలై 20 జనం సాక్షి :** కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండల కేంద్రానికి చెందిన వ్యవసాయ రైతు కోతి దేవా రెడ్డి పావని రెడ్డిల కూతురు శ్రీనిత రెడ్డి ఐఐటి సీటు సంపాదించడం గర్వకారణంగా ఉందని మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు అన్నారు . ఈ సందర్భంగా ఆయన ఆదివారం పలువురు నాయకులతో కలిసి సదాశిన నగర్ లో ఘనంగా సన్మానించారు. దేశంలో 15 లక్షల మంది ఈ పరీక్ష రాయగా శ్రీనిత రెడ్డి 16,000 ర్యాంకు సాధించి 98% మార్కులతో సీటు పొందడం గర్వంగా ఉందని దేవా రెడ్డి అన్నారు తాను వ్యవసాయం చేసుకుంటూ పిల్లలను బాగా చదివియాలని ఎంతో ఆశపడ్డానని అందుకు అనుగుణంగా తన కూతురు ఐఐటి సీటు సంపాదించిందన్నారు. శ్రీనిత రెడ్డి ఆదర్శంగా తీసుకొని గ్రామీణ యువతీ యువకులు తల్లిదండ్రుల కలలు నిజం చేయడానికి కష్టపడి చదవాలని మాజీ జెడ్పిటిసి అన్నారు . ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు సదాశివ నగర్ మాజీ సర్పంచ్ బద్దం శ్రీనివాస్ రెడ్డి, ప్రముఖ పారిశ్రామికవేత్త బోరింగ్ రామ్ రెడ్డి, ఎన్ఆర్ఐ నాయకుడు వెంకటస్వామి తో పాటు పలువురు పాల్గొని శ్రీనిత రెడ్డికి అభినందనలు తెలియజేశారు.

## అవుట్‌సోర్సింగ్ స్పాట్ బిల్లర్ల సమస్యలపై దృష్టి సారించాలి

### ముఖ్యమంత్రికి తెలంగాణ స్పాట్ బిల్లర్(ఎస్‌పిడిసిఎల్/ఎన్‌పిడిసిఎల్) విజ్ఞప్తి

**ఖైరతాబాద్, జూలై 20 (జనంసాక్షి) :** అవుట్‌సోర్సింగ్ స్పాట్ బిల్లర్ల సమస్యలపై దృష్టి సారించాలని ముఖ్యమంత్రికి తెలంగాణ స్పాట్ బిల్లర్ (ఎస్‌పిడిసిఎల్/ఎన్‌పిడిసిఎల్) ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేసింది. తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో అవుట్‌సోర్సింగ్ పద్ధతిలో నియమి తమైన స్పాట్ బిల్లర్లుగా విధులు నిర్వహిస్తున్నామని తాము రాష్ట్ర ప్రజలకు నిరంతరం నాణ్యమై న విద్యుత్ సేవలు అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాం అన్నారు. అయినప్పటికీ తమ పరి స్థితి మాత్రం ఎంతో శోచనీయంగా ఉందన్నారు. వేతనం నెలకు రూ.8 వేలు మాత్రమే అని, ఇది ప్రస్తుత జీవితాధారానికి చాలదే కాక, కనీస వేతన చట్టానికి కూడా విరుద్ధంగా ఉందన్నారు. వారానికి కేవలం 15 పని రోజులు మాత్రమే లెక్కించే వ్యవస్థ పూర్తిస్థాయి ఉద్యోగంగా పనిచేస్తున్న తమకు అన్యాయంగా ఉందన్నారు. ఎలాంటి ఉద్యోగ భద్ర త లేకుండా పని చేయాల్సి వస్తోందన్నారు. తాము పనిచేస్తున్న పరిస్థితుల్లో కనీస రక్షణలు, బీమా సదుపాయాలు లేవని అన్నారు. అవుట్‌సోర్సింగ్ ద్వారా నియామకం వల్ల నిత్య బాధ్యతలున్న ప్పటికీ తమకు గుర్తింపు, స్థిరత్వం లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సామాన్య ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందని గట్టిగా నమ్ముతున్నామని, ఈ నేపథ్యంలో తమ సమస్యలను పరిశీలించి వేత నాలను కనీసం రూ.25 వేలకు పెంచేలా, 30 రోజుల వేతన విధానం అమలుకు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. భద్రత, బీమా, ఇతర ఉద్యోగ హక్కులను కల్పించాలన్నారు. సాధ్యమైన చోట శాశ్వతీకరణ వైపు దృష్టి సారించేలా ఆదేశాలిచ్చి మాకు న్యాయం చేయగలరని కోరారు. ముఖ్య మంత్రి నిర్ణయంపై వేల కుటుంబాల భవితవ్యాన్ని ప్రభావితం చేయగలదని అన్నారు.







## రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఘనంగా అమ్మవార్లకు బోనాలు

**రాజేంద్రనగర్, జులై 20 (జనం సాక్షి) :** రాజేంద్రనగర్ నియోజకవర్గంలో బోనాలు ఘనంగా నిర్వహించారు. చివరి ఆషాడ మాసం ఆదివారం కావడంతో రాజేంద్రనగర్, మైలార్ దేవ్‌పల్లి, బుద్వేల్, మణికొండ పుప్పాలగూడ, నార్సింగ్, శంషాబాద్ ,మంచిర్యాల కోకాపేట, గ్రామాలలో ఘనంగా బోనాల పండుగను ఆయా ఆలయాల్లో నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. వేకువజాము నుంచే అమ్మ వార్ల దేవాలయలకు బారులు తీరారు. అమ్మవారి ఆశీర్వాశనం కోసం భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించారు. అమ్మవారి సన్నిధిలో భక్తిశ్రద్ధలతో పూజలు జరిపించి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. రాజేంద్రనగర్, మైలార్ దేవ్‌పల్లి, శంషాబాద్ గ్రామాలలో దేవాలయాల నిర్వాహకులు ప్రత్యేక ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ బిజెపి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి, రాజేంద్రనగర్ బీఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్ అర్చన జయప్రకాష్ దంపతులు, మైలార్ దేవ్ పల్లి డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు ఎస్. వెంకటేష్ లు వివిధ పార్టీ నాయకులతో కలిసి అమ్మవారిని దర్శించుకున్నారు. మైలార్దేవ్‌పల్లి మాజీ కార్పొరేటర్ ప్రేమ్దాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా అమ్మవారి బోనాల ఉత్సవాలు నిర్వహించారు. మణికొండ మున్సిపాలిటీ పుప్పాల గూడ పోచమ్మ దేవాలయంలో మాజీ చైర్మన్ కస్తూరి నరేందర్ ముదిరాజ్, మణికొండ పోచమ్మ దేవాలయంలో కస్తూరి యాదయ్య ఆధ్వర్యంలో నిర్వహించగా మాజీ వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవార్లను దర్శించుకున్నారు. నల్ల పోచమ్మ దేవాలయంలో మాజీ ఫ్లోర్ లీడర్, మాజీ కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి అమ్మ వార్లకు తమ తమ కుటుంబ సభ్యులతో కలిసి బోనాలు సమర్పించారు. మణికొండలో బీఆర్ఎస్ అధ్యక్షుడు సీతారాం దూళిపాల ఆధ్వర్యంలో పలు దేవాలయల వద్ద బోనాల ఉత్సవాలలో రాజేంద్రనగర్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తిక్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. చిత్రపురి కాలనీలో కొలువై ఉన్న శ్రీ శ్రీ శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో అధ్యక్షులు వల్లభనేని హైమాంజలి అనిల్ కుమార్ దంపతులు అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు కస్తూరి రాములు, మణికొండ పార్టీ అధ్యక్షుడు జితేందర్, యూత్ అధ్యక్షుడు సతీష్, మాజీ కౌన్సిలర్లు లక్ష్మీ నారాయణ, పురుషోత్తం, అహ్మద్ షా ఖాన్, యువజన నాయకులు రమేష్, కె. శ్రవణ్, అఖిల్, జగన, శరత్, గ్రామ పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు వివిధ దేవాలయాల వద్ద సాయంత్రం నిర్వహించిన తొట్టెల ఊరేగింపు, ఫలహారం బండి ఊరేగింపులో వివిధ పార్టీ నాయకులు ప్రజలతో మమేకమే బోనాల ఉత్సవాల్లో పాల్గొన్నారు.

> "స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ల అమలు, కేంద్ర ప్రభుత్వం బీసీ కులగణన చేపట్టాలనే డిమాండ్‌తో భవిష్యత్తు కార్యాచరణ చర్చించడానికి ఆగస్టు 3న రాష్ట్రస్థాయి విస్తృత కార్యవర్గ సమావేశం నిర్వహించనున్నట్లు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య తెలిపారు."



## హలో ముదిరాజ్ - ఛలో కొడంగల్

- బీసీ ముదిరాజ్‌ల భారీ బహిరంగ సభను విజయవంతం చేయండి
- ముదిరాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జగన్ మోహన్

**కొడంగల్ ,జులై 20 (జనం సాక్షి):** కొడంగల్ పట్టణ కేంద్రంలో రెడ్డి బాసి రెడ్డి గార్డెన్‌లో కొడంగల్ నియోజకవర్గ ముదిరాజ్ సంఘం నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ముదిరాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జగన్ మోహన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజ్ లను బీసీ డి నుండి బీసీ ఎకు మార్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వచ్చే నెల 03 న బీసీ ముదిరాజ్ ల భారీ బహిరంగ సభకు నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాటూర్ హన్మంత్ ముదిరాజ్, మడిగే శ్రీనివాస్, ముదిరాజ్,కూర వెంకటయ్య ముదిరాజ్,జగతి అశోక్ ముదిరాజ్, అడ్వకేట్ వెంకటయ్య ముదిరాజ్, నర్సప్ప ముదిరాజ్, బాలరాజు ముదిరాజ్, సాయిరాజ్ ముదిరాజ్, వివిధ మండల ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.






## భగాయత్‌లో అభివృద్ధి పనులకు రూ.28 కోట్ల నిధులు

- సమస్యలను సీఎం, మంత్రి దృష్టికి తీసుకెళ్లిన పరమేశ్వర్‌రెడ్డి
- హెచ్‌ఎండీఏ అధికారులతో మంత్రి శ్రీధర్‌బాబు సమీక్ష

**ఉప్పల్ జూలై 20 (జనం సాక్షి):** ఉప్పల్ భగాయత్‌లోని హెచ్‌ఎండీఏ లే అవుట్‌కు మంచి రోజులు రానున్నాయి. త్వరలోనే లే అవుట్‌లో సమస్యల పరిష్కారానికి అభివృద్ధి పనులను చేపట్టనున్నారు. హెచ్‌ఎండీఏ లే అవుట్‌లో నెలకొన్న సమస్యలపై ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి, ఉప్పల్ కార్పొరేటర్ రజితాపరమేశ్వర్‌రెడ్డి పలుమార్లు సీఎం రేవంత్‌రెడ్డి , జిల్లా ఇన్‌ఛార్జీ మంత్రి శ్రీధర్‌బాబు దృష్టికి తీసుకెళ్లారు. ఎట్టకేలకు రూ.28 కోట్ల నిధులు మంజూరు అయ్యేలా చేశారు. త్వరలోనే ఈ నిధులతో కావాల్సిన పనులను చేపట్టనున్నారు. ఇప్పటికే రూ.3 కోట్ల 10 లక్షల నిధులతో. ఉప్పల్ భగాయత్ హెచ్‌ఎండీఏ లేఅవుట్ లో ఖాళీ స్థలాల పరిరక్షణ కు ఇప్పటికే రూ.3.కోట్ల 10 లక్షల నిధులు మంజూరయ్యాయి. ఇదే కాకుండా మరో రూ.10 కోట్లతో మల్టీ లెవెల్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మించనున్నారు. ఈ రెండు రకాల పనులకు రూ.13.10 కోట్ల నిధులను పరమేశ్వర్ రెడ్డి, రజిత పరమేశ్వర్ రెడ్డి రాబట్టిన విషయం తెలిసిందే. సీఎం ఆదేశాలతో ఉప్పల్ భగాయత్ హెచ్‌ఎండీఏ లే అవుట్ లో అభివృద్ధి, సౌకర్యాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించారు. అందులో భాగంగా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు హెచ్‌ఎండీఏ అధికారులతో సచివాలయంలో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. లే అవుట్‌లో కల్పించాల్సిన సౌకర్యాలు, చేపట్టాల్సిన పనుల గురించి చర్చించారు. లే అవుట్‌లో రూ.28 కోట్లతో రహదారులు, డ్రైనేజీ, ఇతర అభివృద్ధి పనులను చేపట్టే విధంగా కావాల్సిన ప్రతిపాదనలు సిద్ధం చేశారు. హెచ్‌ఎండీఏ, జీహెచ్‌ఎంసీ సమన్వయంతో ఈ పనులను చేపట్టాలని మంత్రి సూచించారు.

## ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు తెలియని కేటీఆర్

### తెలంగాణ రాష్ట్ర టీపీసీసీ అధికార ప్రతినిధి గౌరీ సతీష్



**మొయినాబాద్ జనం సాక్షి జూలై 20:** తెలంగాణ రాష్ట్రంలో ఒక రాజకీయ పార్టీగా పూర్తిగా వైఫల్యం చెందిన పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని తెలంగాణ రాష్ట్ర టీపీసీసీ అధికార ప్రతినిధి గౌరీ సతీష్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని నక్కలపల్లిని సందర్శించిన గౌరీ సతీష్ ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్ల అసభ్యకరంగా మాట్లాడడం ఒక రాజకీయ పార్టీగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ మాట్లాడడం ఎంతవరకు సమంజసం అని పేర్కొన్నారు. కేటిఆర్ తన ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గత ప్రభుత్వంలో ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతేనే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు పట్టంకట్టారన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అనేది ఎంతో విలువైనదని దానిని గుర్తు ఎరుగని వ్యక్తి కేటిఆర్ అని గుర్తు చేశారు. యావత్ తెలంగాణ ప్రజలను కించపరిచే విధంగా బిర్యానికి ప్రజలు అమ్ముడుపోయేవారని ప్రజానికాన్ని అవమానకరంగా మాట్లాడినందుకు కేటిఆర్ క్షమాపణ చెప్పాలన్నారు. రాష్ట్రంలో 18 నెలల ప్రజాపాలన ప్రభుత్వంలో ఇచ్చిన హామీలు, సంక్షేమ పథకాలు రుణమాఫీ, రైతులకు రుణమాఫీ, సన్నబియ్యం, 200 యూనిట్ల ఉచిత కరెంటు, 500కు గ్యాస్ సిలిండర్, ఇలా ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలు చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ఎలాంటి మాటలు అన్నా, విమర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇక నుంచి ఊరుకోరని హెచ్చరించారు. అసెంబ్లీ ఎన్నికల్లో మీకు ప్రజలు ఇచ్చినటువంటి తీర్పు అంగీకరించి స్వీకరించాలన్నారు. పదేళ్ల పాటు పాలన చేసి దోచుకున్నది చాలదా అని అన్నారు. ఇకనైనా కాంగ్రెస్ పార్టీపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై విమర్శలు మానుకోని ప్రభుత్వంతో కలిసి అభివృద్ధి, సంక్షేమాలను సాగించేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు. ప్రజలు అప్పుడే నాయకులను గుర్తిస్తారన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
సోమవారం
21 జూలై 2025

# 21న ఆదిలాబాద్ జిల్లా బంద్

- భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) ప్రకటన

**హైదరాబాద్ (జనంసాక్షి) :** ఈ నెల 21వ తేదీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బంద్ ను విజయవంతం చేయాలని అన్ని పార్టీలకు, సంఘాలకు, ప్రజలకు తెలంగాణ రాష్ట్రకమిటీ (మావోయిస్టు) అధికార ప్రతినిధి జగన్ పిలుపునిచ్చారు. భారతదేశంలో పులుల సంరక్షణ కోసం 1972 సంవత్సరంలో వన్యప్రాణుల సంరక్షణ కోసం ఒక ప్రత్యేకమైన చట్టాన్ని తయారుచేసి 1973–74 వార్షిక సంవత్సరంలో నేషనల్ టైగర్ కనసర్వేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎన్టీసీఏ)ను ఏర్పాటు చేసి దాని ఆధ్వర్యంలో ఇప్పటివరకు 58 పులుల సంరక్షణ కేంద్రాలను ఏర్పాటు చేశారని, ప్రస్తుతం ఈ 58 పులుల సంరక్షణ కేంద్రాలలో 2025 సంవత్సరం లెక్కల ప్రకారం 3682 పులులు ఉన్నట్టుగా భారత ప్రభుత్వం ప్రకటించిందని పేర్కొన్నారు. తెలంగాణలో మొట్టమొదట 2012–13 లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 2015.44 చ.కి.మీ. విస్తీర్ణంలో కవ్వాల్ టైగర్ రిసెర్వ్‌ను ఏర్పాటు చేసిందని, రెండో టైగర్ రిజర్వ్ ను ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో 2,611.39 చ.కి.మీ.ల విస్తీర్ణంలో ఏర్పాటు చేశారని, ఈ రెండు కేంద్రాలలో కలిపి భారత ప్రభుత్వం ఇచ్చిన పులుల జనాభా లెక్కలు 2025 ప్రకారం 21 మాత్రమే ఉన్నాయి. ఈ 21 పులుల సంరక్షణ కోసం ఇప్పటివరకు ప్రకటించిన ఆ భూభాగంలో ఇంకా కొన్ని వందల పులులు జీవనాన్ని కొనసాగించే అవకాశం ఉందని, కేంద్ర ప్రభుత్వం ద్వారా రాష్ట్ర ప్రభుత్వాల మీద ఒత్తిడి తీసుకువచ్చి పులుల సంరక్షణ సాకుతో అటవీ ప్రాంతాలలో జీవిస్తున్న మూలవాసులైన ఆదివాసులను ఖాళీ చేయించి అట్టి భూములను కార్పోరేట్, పెట్టుబడిదారులకు దారాదత్తం చేయడానికి తీవ్రమైన ప్రయత్నాలలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం చేత జీవో 49, తేదీ : 30.05.2025 విడుదల చేయించి 339 గ్రామ పంచాయతీలను అనగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఉన్నటువంటి లక్షలాది మంది ప్రజల జీవనాన్ని విచ్ఛిన్నం చేయడానికి పెద్దఎత్తున కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తోందని, దీనికి రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా ఉంటుందని, ఆదివాసుల హక్కుల కోసం జల్–జంగల్–జమీన్ ఉద్యమాన్ని నడిపిన పోరాట యోధుడు కొమరంభీం పేరును వాడుకుంటూ 1492.88 చ.కి.మీ. పరిధిలోని ఆసిఫాబాద్, కాగజ్ నగర్ రెండు నియోజకవర్గాలలోని మండలాలను, వాటి పరిధిలోని గ్రామాలను పూర్తిగా నామరూపం లేకుండా చేయడానికి ప్రయత్నాలు ప్రారంభించారు. ఆసిఫాబాద్ డివిజన్ లో 1,42,243.96 ఎకరాలు (57564.11 హెక్టార్), కాగజ్ నగర్ డివిజన్ లో 2,26,655.77 ఎకరాలు 91,724.37 హెక్టార్). మొత్తం రెండు డివిజన్ లు కలిపుకొని 3,68,900 ఎకరాలు. ప్రజలారా, ప్రజాస్వామికవాదులారా ఇది ఆదివాసుల జీవన్మరణ సమస్య మాత్రమే కాదు, ఇది 3,68,900 ఎకరాల పరిధిలో జీవిస్తున్న ఆదివాసులు, గిరిజనులు, దళితులు, బహుజనులు, అగ్రకులాలకు చెందిన ప్రతి ఒక్కరి జీవన్మరణ సమస్య. ఈ సమస్యను ప్రతిఒక్కరు నా సమస్య అని భావించి పార్టీలకు, జెండాలకు అతీతంగా, కులమతాలకు అతీతంగా ఐక్య ఉద్యమ పోరాటాల ద్వారా మాత్రమే జీవో 49 ను రద్దు చేయించుకునే అవకాశం ఉంది. ఈ జీవో నెం. 49 రద్దు కోసం అన్ని పార్టీలకు చెందిన అనగా ఆ ప్రాంతంలో ఉన్న కాంగ్రేస్, భారాస, భాజపా, కమ్యూనిస్ట్ పార్టీలు, నక్సలైట్ పార్టీలు మరియు అన్ని సంఘాల వాళ్ళ ఐక్య ఉద్యమ కార్యాచరణ ద్వారా ముందుకు సాగాలని కోరారు. ముఖ్యంగా ప్రజాప్రతినిధులుగా ఉన్న సర్పంచులు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, ఎమ్మెల్యేలు అగ్రశ్రేణి పాత్ర నిర్వహిస్తూ జీవో నెం. 49 కోసం తీవ్రంగా ప్రయత్నించాలని డిమాండ్ చేస్తున్నాం. తెలంగాణలోని ఆదివాసి ఎమ్మెల్యేలు, మంత్రివర్యులు దనసరి అనసూయ (సీతక్క) ప్రత్యేక శ్రద్ధతో జీవో నెం.49 రద్దు అయ్యేంతవరకు సంప్రదింపులు, చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే ఆదివాసి బిడ్డలుగా ఎమ్మెల్యేలు, మంత్రి, ఇతర ప్రజాప్రతినిధులు కొంతమేరకు ప్రయత్నాలు జరుపుతున్నారు. కానీ జీవో నెం.49 రద్దు ప్రకటన రాష్ట్ర క్యాబినెట్ ద్వారా జరిగేంతవరకు మీ ప్రయత్నాలను తీవ్రంగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. జీవో 49 రద్దు కోసం చేసే అన్ని కార్యక్రమాలకు తమ మద్దతు ఉంటుందని తెలిపారు.

# అస్మిత వుమెన్స్ సైక్లింగ్ సిటీ, జిల్లా లీగ్ ప్రారంభం






**హైదరాబాద్ (జనంసాక్షి) :** బండ్లగూడ నాగోల్ లోని రీజనల్ ఆఫీస్ సెంట్రల్ వాటర్ బోర్డ్ లో తారావిస్ మాక్స్ వెల్ ఆధ్వర్యంలో జరిగిన అస్మిత వుమెన్స్ సైక్లింగ్ సిటీ, జిల్లా లీగ్ నీ ముఖ్య అతిథిగా హాజరై టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి టోర్నమెంట్లు మరెన్నో నిర్వహించాలని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడలకు అన్ని విధాలా అండగా వుంటుందని ఆయన అన్నారు. క్రీడాకారులకు తన వంతుగా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. నాగోల్ సీఐ సురేష్ నాయక్ మాట్లాడుతూ ట్రాఫిక్ సమస్య లేకుండా చూస్తా అని అన్నారు. ఈ టోర్నమెంట్ లో 200 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేనల్ బ్యాడ్మింటన్ ప్లేయర్ మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కోశాధికారి హర్ష, శ్రీకాంత్ మన్నేర్, లారినే, శ్రీనివాస్, సంజీవ్ రెడ్డి, శ్రీనివాస్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# బయ్యారం పెద్ద చెరువులోకి వరద నీరు

- ఆశగా రైతుల ఎదురుచూపులు



బయ్యారం జూలై 20 : కాకతీయ రాజులతో నిర్మించబడి ఎంతో ప్రాచుర్యం కలిగిన బయ్యారం పెద్ద చెరువులోకి వరద నీరు చేరుకుంటుంది. గత రెండు రోజులుగా వరంగల్ – ఖమ్మం సరిహద్దు గ్రామాల్లో కురుస్తున్న వర్షాల కారణంగా.. పంది పంపుల వాగు, మసి వాగులు ప్రవహించి పెద్ద చెరువులోకి వరద నీరు చేరుకుంటుంది. పెద్ద చెరువు గరిష్ట నీటి మట్టం 16.2 అడుగులు కాగా.. ప్రస్తుతం 11 అడుగులకు చేరుకుంది. వర్షాలు కురిస్తే మరో ఐదు రోజుల్లో చెరువు అలుగు పారే అవకాశం ఉందని రైతులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. అయితే పెద్ద చెరువు అలుగు నీటి ద్వారానే గార్ల మండలం సీతంపేటలోని పెద్ద చెరువు నిండుతుంది. అయితే అక్కడ వ్యవసాయ పనులు నిర్వహించేందుకు చెరువు నీటిని వదిలాల్సి ఉంటుంది. అయితే అలుగు పారే అవకాశం ఉండడంతో అక్కడి రైతులు బయ్యారం పెద్ద చెరువుకు అలుగు కోసం ఆశగా ఎదురుచూస్తున్నారు. ప్రతి ఏటా జూన్ మొదటి లేదా రెండో వారంలోనే పెద్ద చెరువు అలుగు పారుతుండగా.. ఈ ఏడాది ఆలస్యం అవడంతో రైతులు ఆవేదన చెందుతున్నారు. పెద్ద చెరువులోకి నీరు చేరుతుండడంతో సందర్శకుల తాకిడి కూడా ప్రారంభమైంది.

# వికలాంగురాలిపై లైంగిక దాడి

## హైదరాబాద్‌లో దారుణం..

**హైదరాబాద్, జులై 20 (జనంసాక్షి) :** రాచకొండ కమిషనరేట్ పరిధిలోని మీర్ పేట్ పోలీస్ స్టేషన్ సమీపంలో దారుణం చోటు చేసుకుంది. దివ్యాంగురాలైన చెవిటి, మూగ యువతిపై యువకుడు అత్యాచారం చేశాడు. అనంతరం ఆమెను తరచూ వేధింపులకు గురి చేశాడు. వాటిని తాళ లేక ఆమె ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ ప్రకాశం జిల్లాకు చెందిన ఒక కుటుంబం బతుకుతెరువు నిమిత్తం హైదరాబాద్ ఆల్మాస్ గూడలో ఉంటుంది. సదరు కుటుంబ యజమానికి ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. ఆ ఇద్దరు కుమార్తెలు దివ్యాంగురాళ్లు. వీరి నివాసానికి ఎదురుగా శ్రీకాంత్ అనే వ్యక్తి నివసిస్తున్నాడు. సదరు అక్కచెల్లెళ్లలో పెద్ద అమ్మాయి(21)తో శ్రీకాంత్ పరిచయం పెంచుకున్నాడు. ఆ క్రమంలో ఇంట్లో ఎవరు లేని సమయంలో ఆమెపై అత్యాచారం చేశాడు. ఈ విషయాన్ని ఎవరికైనా చెబితే తల్లిదండ్రులను చంపేస్తానని బెదిరించారు. అంతేకాదు.. ఆమెపై తరచూ వేధింపులకు గురి చేసే వారు. ఈ విషయాన్ని బాధితురాలి సోదరి గమనించింది. జరిగిన విషయాన్ని తల్లిదండ్రులకు చెప్పమని అక్కకు ఆమె సూచించింది. అయితే అతడు తనపై ఏ విధంగా లైంగిక దాడి జరిపింది. తనపై తరచూ వేధింపులకు పాల్పడుతున్న తీరును తన సోదరికి బాధితురాలు వివరించింది. అనంతరం బాత్ రూమ్‌లో ఆమె ఆత్మహత్య చేసుకుంది. దీంతో ఈ ఘటనపై ఆమె కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అందులోభాగంగా మృతదేహాన్ని పోలీసులు స్వాధీనం చేసుకుని.. ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. నిందితుడు శ్రీకాంత్ కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. మరోవైపు బాధితురాలి సోదరి చెప్పిన ఘటనల ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేశారు.

## బోనమెత్తిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్..



**సిర్పూర్ (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర పండుగ బోనాలు వేడుకల్లో భాగంగా ఈ రోజు సిర్పూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ సీనియర్ లీడర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పర్యటించారు. ఈ సందర్భంగా కోసిని గ్రామంలో మా స్వగృహం 'ప్రాణహిత' నుండి పోచమ్మ తల్లికి బోనం సమర్పించి, కోసిని గ్రామస్థుల సమక్షంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. సిర్పూర్ నియోజకవర్గ, తెలంగాణ ప్రజలు, రైతులు సుభిక్షంగా, సుఖసంతోషాలతో ఉండేలా ఆశీర్వదించాలని అమ్మవారిని ప్రార్థించడం జరిగిందని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు.

# ఖమ్మంలో ఉచిత డ్రోన్ పైలట్ శిక్షణ

- డ్రోన్ల ద్వారా అతివలకు ఉపాధి అవకాశాలు



**ఖమ్మం (జనంసాక్షి) :** డ్రోన్ల వినియోగం రోజురోజుకూ పెరుగుతోంది. ఎకరం పొలాన్ని ఒక డ్రోన్?తో 15 నిమిషాల్లో పురుగుల మందులను పిచికారి చేయవచ్చు. ఇందుకు రూ.500 ఖర్చవుతుంది. మనుషులకు ఎక్కువ సమయం పడుతుంది. పైగా రూ.1,200 వరకు వెచ్చించాల్సి వస్తుంది. గ్రామాల్లోని స్వయం సహాయక సంఘాల సభ్యులు, యువతులకు శిక్షణ అందిస్తే వారు తమ వ్యవసాయ పనులకు డ్రోన్లు ఉపయోగించుకోవచ్చు లేదా డ్రోన్లను అద్దెకు ఇవ్వటం ద్వారా ఆదాయం పొందవచ్చు. యాంత్రీకరణ ద్వారా మహిళా సాధికారత కోసం ఖమ్మంలోని దుర్గాబాయి మహిళాశిశు వికాస కేంద్రం కృషి చేస్తోంది. మహిళా ప్రాంగణంలోని ఈ కేంద్రం వద్ద ఈ నెల 7 నుంచి భద్రాద్రి, ఖమ్మం జిల్లాల్లోని స్త్రీలకు ఉచితంగా డ్రోన్ పైలెట్ శిక్షణ ఇప్పిస్తోంది. ప్రస్తుతం మొదటి బ్యాచ్‌కు తర్ఫీదు కొనసాగుతోంది. కాగా బయట ఐదు రోజుల పైలెట్ కోర్సుకు సుమారు రూ.40 వేలు ఖర్చవుతుంది.

**మహిళలకు డ్రోన్ పైలెట్ శిక్షణ :** ఖమ్మం ప్రభుత్వ ఐటీఐలో అసిస్టెంట్ ట్రైనింగ్ ఆఫీసర్(ఏటీఓ)గా పనిచేస్తున్న కుదురుపాక సాయినరేష్‌బాబు హైదరాబాద్ షేక్‌పేట్‌లోని ఇండియా డ్రోన్ అకాడమీలో పైలెట్‌గా శిక్షణ తీసుకున్నారు. పదేళ్ల లైసెన్స్ పొందిన ఈయన మహిళలకు డ్రోన్ పైలెట్ శిక్షణ ఇస్తున్నారు. వ్యవసాయానికి వాడే ఎక్సాకాంప్టర్ డ్రోన్‌తో పాటు ఇతర రకాలు, బ్యాటరీలు, సెన్సార్ల గురించి చెబుతున్నారు. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) నిబంధనలు, లైసెన్స్ తీసుకోవటం వల్ల కలిగే ప్రయోజనాలను వివరిస్తున్నారు. రెడ్, ఎల్లో, గ్రీన్ జోన్ల గురించి చెబుతూనే ఎలా, ఎక్కడ ఎగురవేయాలో మహిళలతో ప్రాక్టీసు చేయిస్తున్నారు.

**డ్రోన్ వినియోగంపై మెలకువలు :** పురుగుమందుల పిచికారి, మొక్కల ఎదుగుదల, భవన నిర్మాణ పనుల పరిశీలన, వస్తువుల రవాణా(కార్గో), భూసర్వే, అడవిలో తప్పిపోయిన వారిని వెతకటం, వాతావరణ పరిరక్షణ, మిలిటరీ, ప్రజల సంరక్షణ, అత్యవసర సమయాల్లో స్పందన, డ్రోన్ ఫొటోగ్రఫీ, స్థిరాస్తి వ్యాపారం, వాణిజ్య అవసరాలు, త్రీడీ మ్యాపింగ్, ఏరియల్ ఫొటోగ్రఫీలో డ్రోన్ వినియోగంపై మెలకువలు నేర్పుతున్నారు.

**అదనంగా ఆదాయం :** 'మాకు మూడెకరాల భూమి ఉంది. మా తమ్ముడికి చెందిన 15 ఎకరాలను కౌలుకు తీసుకున్నాం. దానిలో వరి, మొక్కజొన్న, కూరగాయలు సాగుచేస్తున్నాము. కూలీలు దొరక్క, కూలీ రేట్లు పెరగటంతో భార్యాభర్తలం ఇద్దరం పొలంలోనే పనిచేస్తూ ఇబ్బందులు పడేవాళ్లం. కాగా ఈ మధ్యనే డ్రోన్‌తో వేగంగా పనులు చేయవచ్చని తెలుసుకున్నాం. ఆపై వాటిని అద్దెకు ఇవ్వడం ద్వారా అదనంగా ఆదాయాన్నికూడా పొందవచ్చు' అని కందుకూరుకు చెందిన నందికోల సునీత అన్నారు.

**మహిళలకు రాయితీపై డ్రోన్లు :** పంటలపై రసాయనాల పిచికారి సమయంలో రైతులు అనారోగ్యానికి గురవుతున్నారని మహిళా ప్రాంగణం మేనేజర్ వేల్పుల విజేత తెలిపారు. ఈ ముప్పును తప్పించేందుకు డ్రోన్లను వినియోగించవచ్చు అని అన్నారు. అందుకే డ్రోన్ల పనితీరుపై మహిళలకు శిక్షణ ఇప్పిస్తున్నామని చెప్పారు. కలెక్టర్ సహకారంతో మహిళలకు రాయితీపై డ్రోన్లు ఇప్పించాలని యోచిస్తున్నామని వివరించారు. డ్రోన్ల ద్వారా అతివలకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని అన్నారు.

## మెయిల్స్ పంపుతూ

# ఖాతాలు లూటీ

### నకిలీ కాల్ సెంటర్ గుట్టురట్టు..



**హైదరాబాద్ (జనంసాక్షి) :** ఈజీమనికి అలవాటుపడి.. తక్కువ సమయంలోనే ఎక్కువ డబ్బు సంపాదించాలన్న ఆశతో అడ్డదార్లు తొక్కుతున్నారు కొందరు వ్యక్తులు. అమాయకులను బురిడీ కొట్టిస్తూ అందినకాడికి దోచుకుంటున్నారు. ఇదేరీతిలో ఓ ముఠా నకిలీ కాల్ సెంటర్ ఏర్పర్చుకుని విదేశీయులే లక్ష్యంగా చేసుకుని మోసాలకు పాల్పడుతున్నారు. పోలీసులకు సమాచారం అందడంతో నకిలీ కాల్ సెంటర్ గుట్టురట్టు చేశారు. పక్కా సమాచారంతో కాల్ సెంటర్ పై దాడి చేశారు మేడ్చల్ ఎస్ఓటీ పోలీసులు. బాచుపల్లి ఎస్ఆర్ఆర్ ప్రైడ్ లోని విల్లా 29 లో కాల్ సెంటర్ నడుపుతున్నట్లు గుర్తించారు. ముఠా సభ్యులంతా కోల్ కతా కి చెందిన వాళ్లుగా గుర్తించారు. జైపర్, ఎక్స్ లైట్, మైక్రోసాఫ్ట్ ద్వారా కస్టమర్ కేర్ పేరుతో భారత్ తోపాటు అమెరికా, ఆస్ట్రేలియా దేశాలకు చెందిన వారికి మెయిల్స్ పంపుతున్నట్లు తెలిపారు. మెయిల్స్ కి స్పందినవారిని ట్రాప్ చేసి.. బ్యాంక్ అకౌంట్లలో ఉన్న డబ్బులు కొల్లగొడుతున్నట్లు పోలీసులు తెలిపారు. 8 మంది అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ప్రధాన సూత్రధారి పరారీలో ఉన్నట్లు తెలిపారు. 10 ల్యాప్ టాప్స్, 9 మొబైల్స్ స్వాధీనం చేసుకుని, బ్యాంక్ అకౌంట్లలో ఉన్న 3.15 లక్షలు ఫ్రీజ్ చేసినట్లు వెల్లడించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

## సయ్యద్ నసీద్ అహ్మద్‌కు దాశరథి రంగాచార్య జీవన సాఫల్య పురస్కారం-2025 అందజేత



**అనంతపురం (జనంసాక్షి) :** అనంతపురం జిల్లా హిందూ పురంలో సయ్యద్ నసీద్ అహ్మద్‌కు డాక్టర్ దాశరథి రంగా చార్య జీవన సాఫల్య పురస్కారం 2025 అందు కున్నారు. భారతీయ సాహిత్య అకాడమీ, సత్యసాయి జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో అఖిల భారత ఫ్రీడం ఫైటర్ టిప్పుసుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్' సారధ్యంలో కల్లూరి ఉమర్ ఫరూఖ్ ఖాన్ విరచిత ఉద్గ్రంధం, భారతీయ ముస్లిం లెజెండ్స్ ఆవిష్కరణ మహోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ఫ్రంట్ కార్యనిర్వాహకులు ఉమర్ ఫరూక్‌ఖాన్ పలువురు ప్రముఖుల సమక్షంలో పురస్కారం అందజేశారు.

# నిరంకుశ పాలనపై విరుచుకుపడ్డ కవితాగ్ని దాశరథి

### మాజీ మంత్రి ఎమ్మెల్యే గంగుల కమలాకర్



**కరీంనగర్ జూలై 20 (జనంసాక్షి) :** తెలంగాణ రచయితల సంఘం కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆదివారం ఫిలిం భవన్ లో జరిగిన దాశరథి శతజయంతి సదస్సుకు కరీంనగర్ ఎమ్మెల్యే మాజీ మంత్రి గంగుల కమలాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ అంతా ఎత్తుకు ఎదిగిన కవి దాశరథి అని ఆయన ఏ ఒక్కరి సొత్తు కాదని తెలంగాణ రాష్ట్రానికి అసలు సిసలైన సాహిత్య ఆస్తి దాశరథి అని అన్నారు. నిరంకుశ నిజాం పాలనపై విరుచుకు పడిన కవితా శతఘ్ని దాశరథి.తెలంగాణ ఆత్మగౌరవ కేతనాన్ని ఎగురవేయాల్సిన ప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి కార్యక్రమాలు చేయకుండా దాశరథిని విస్మరించిందని దాశరథి శతజయంతిని ప్రభుత్వపరంగా సంవత్సరం అంతా నిర్వహిస్తూ ఉత్సవాలు చేయాలని దాశరథి పురస్కారాన్ని వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. దాశరథి శతజయంతి సదస్సును ఘనంగా నిర్వహిస్తున్న సంస్థ అధ్యక్షుడు కొత్త అనిల్ కుమార్ అతని కార్యవర్గాన్ని అభినందించారు. అనిల్ స్ఫూర్తితో సాహిత్య సంస్థలు సాహితీవేత్తలు కవులు రచయితలు మరుగున పడ్డ మన తెలంగాణ కవులను మరొక్కసారి స్మృతిలోకి తెచ్చుకొని వారి కవిత్వ వారసత్వాన్ని సమసమాజ దృక్పథాన్ని భావితరాలకు అందించాలని సూచించారు. అనంతరం దాశరథి జీవితం సాహిత్యం పై డాక్టర్ గన్నమరాజు గిరిజా మనోహర్ బాబు, దాశరథి సినిమా సాహిత్యం పై నిజాం కాలేజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ తిరునగరి శరత్ చంద్ర విస్తృత ఉపన్యాసాలు చేశారు. అతిథులుగా హాజరైన ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ గండ్ర లక్ష్మణరావు, విశ్రాంత ప్రాచార్యులు అన్నాడు గజేందర్ రెడ్డి, సంస్కృత తెలుగు పండితుడు దాశరథితో బంధుత్వం ఉన్న డి రాజా రామ్మోహన్, జాతీయ సాహిత్య పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాజుల రవీందర్ మాట్లాడారు. అంతకుముందు దాశరథి సాహిత్యం పై కవితలు పద్యాలు రాసిన కవులు రచయితలను ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు శాలువాలతో ఎమ్మెల్యే గంగుల కమలాకర్ సన్మానించారు. సంస్థ అధ్యక్షుడు కొత్త అనిల్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కార్యదర్శి దొమ్మాటి శంకర్ ప్రసాద్, సంస్థ బాధ్యులు కాందూరి వెంకటేశ్వర్లు నీలగిరి అనిత చిందం సునీత బొమ్మకంటి కిషన్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370